SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

గోపాలకృష్ణయ్యసిద్ధాంతి, రాళ్లభండి

గణకరంజని

మదరాసు, 1912

Record no. 536

Gōpālakṛṣṇayyasidthānti,

Rāḷlabhaṇḍi

Gaṇakarañjani

Madarāsu, 1912

Record no. 536

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

గోపాలకృష్ణయ్యసిద్ధాంతి, రాళ్లభండి.

గణకరంజని / రాళ్లభండి గోపాలకృష్ణయ్యసిద్ధాంతిగారిచే రచింపబడినది.- 1. కూర్పు.- మదరాసు : శ్యామరాజముద్రాక్షరశాల, 1912.

140 p. ;22 cm.

Record no. 536

Gōpālakṛṣṇayyasidthānti, Rāḷlabhaṇḍi.

Gaṇakarañjani / Rāḷlabhaṇḍi Gōpālakṛṣṇayyasidthāntigāricē racimpabaḍinadi.- 1. kūrpu.- Madarāsu : Śyāmarājamudrākṣaraśāla, 1912.

140 p. ;22 cm.

Record no. 536

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

18969

18969

శ్రీ

శ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః

జ్యోతిశ్శాస్త్రవేత్తలకును, నూతనాభ్యాసకులకును,

అత్యంతోపయుక్తంబగునటుల

సిద్ధాంతశాస్త్రానుసారసంగ్రహంబుగా

నావల్లరచియింపఁబడిన

గణకరంజని

ఈగ్రంథము,

బ్రహ్మశ్రీ మక్కపాటి- వెంకటరమణయ్యసిద్ధాంతి,

సుబ్బరాయ సిద్ధాంతిగార్ల ప్రియశిష్యులగు,

వంగవోలు తా॥ తమ్మవరం కాపరస్తులు

బ్రహ్మశ్రీ రాళ్లభండి-గోపాలకృష్ణయ్యసిద్ధాంతి గారిచే[illegible]ంపబడి

యం. వెంకటాచల మొదలియారిచే.

శ్యామరాజముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు ప్రతులు ౧౫౦౦

మదరాసు ౧౯౧౦.

రిజిష్టరు కాపీరైట్

వెల ౧-౦-౦.

శ్రీరస్తు.

శ్రీరామజయం.

గణకరంజని.

శ్లో॥ శుక్లాంబరధరంవిష్ణుం శశివర్ణంచతుర్భుజం।
ప్రసన్నవదనంధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥
జయతిజగతఃప్రసూతిర్విశ్వాత్మా సహజభూషణంనభసః।
ధృతకనకసదృశదశశత మయూఖమాలార్చితస్సవితా॥ ౧॥
ప్రథమమునికథితమవితథ మవలోక్య గ్రంథవిస్తరస్యార్థం।
నాతిలఘువిపులరచనా హ్యతిరుచిరా స్పష్టమభిధాతుం॥ ౨॥

గురువందనం.

శ్లో॥ వందేనిరంతరమహం మక్కపాటి కులాగ్రణేః।
వేంకట్రమణసిద్ధాంతేః దైవజ్ఞస్యపదద్వయం॥

గ్రంథకర్తృవంశావళిః.

శ్లో॥ శ్రీమత్తమ్మవరాఖ్యాన నగరేనివసన్సదా।
శ్రీరామచంద్రపాదార విందభ్రమరతుల్యకః॥
శిలాశకటవంశాఢ్యో జ్యోతిశ్శాస్త్రనిధిర్విధుః।
రామాంబాకుప్పయ్యనామ్నోఽపి శ్రోత్సేవాపగాయణః॥

శ్లో॥ శ్రీరాజలక్ష్మీవిద్యాత్త స్వాభావ్యైకవిచారణః।
గోపాలకృష్ణనామాసౌ జాతో విద్వన్మనోహరః॥
సూర్యసిద్ధాంతపదకాన్యాలోక్యైవ ముహుర్ముహుః।
బాలానాంసుఖబోధాయ కరోద్గణకరంజనీం॥

శకసాధనం.

శ్లో॥ షష్టి౬౦త్రియమైః౨౩గుణితం వ్యపగతసంవత్సరేణసమ్మిశ్రం।
నవగగనాబ్ధి౪౦౯సమేతం శకనృపకాలం విజానియాత్॥

తా॥ ౬౦ పెట్టుకొని ౨౩ టగుణించి ప్రభవాదిగత సంవత్సరములసంఖ్యను ౪౦౯టిని కలియకూడితే శకకాలమవును.

కలిగతాబ్దధ్రువానయనము.

శ్లో॥ అశీతి౮౦ష్షష్టి౬౦గుణితాః గజోర్వీప౧౬౮సమన్వితాః।
ప్రభవాద్యబ్దసంయుక్తాః భవేయుఃకలివత్సరాః॥

తా॥ అశీతి ౮౦ పెట్టుకొని ౬౦టగుణించి ౧౬౮ని కూడి ప్రభవాదిగతసంవత్సరాలనుకూడితేను కల్యాది గతాబ్దములగును॥

కరణాబ్దసాధనం॥

శ్లో॥ అంకాద్రీందుగుణైః౩౧౭౯హీనం శకాబ్దమితికథ్యతే।
గజవేదశరాంభోధి౪౫౪౮హీనం తత్కరణాబ్దకం॥

తా॥ కల్యాదిగతాబ్దములలో ౩౧౭౯ తీసినశాలివాహనశకమగును. ఆకల్యాదిగతాబ్దములలో ౪౫౪౮ తీయబడినశేషముకరణాబ్దములగును. వీటినేధ్రువాబ్దములని యెరుంగవలయును.

సావనద్యుగుణానయనము.

శ్లో॥ ధ్రువాబ్దోర్క౧౨గుణో మాసయుక్తస్త్రిస్థో రసాష్ట౮౬ధిరయుక్
శూన్యాద్రి ౭౦ లబ్ధమనుయుక్సుర ౩౩లబ్ధోధిమాసయుక్॥

ఖత్రి౩౦ఘ్నస్తిథియుక్తోథరుద్ర ౧౧ఘ్నం వహ్నిఖాద్రిభిః
౭౦౩। లబ్ధక్షయవిశోధ్యశ్చేత్ శుక్రవారాదికందినం। వర్జయేద్వర్ధయేదేకం వారోనాయాతిచేత్తదా॥

తా॥ ధ్రువాబ్దములను ౧౨టగుణించి ఇష్టమాసపర్యంతం గతమాసములుకూడి మూడుప్రతులుగా పెట్టుకొని కిందిప్రతిలో ౮౬కూడి ౭౦ట భాగించగా వచ్చినలబ్ధముంన్ను ౧౪న్ను రెండోపైప్రతిలోకూడి ౩౩టపాలుగొనగా వచ్చినలబ్ధము అధిమాసములు. ఆఅధిమాసములను మొదటిప్రతిలోకూడి ౩౦టగుణించి గతతిథులు కూడి దానిని రెండుప్రతులుగావుంచి కిందిప్రతిని ౧౧టగుణించి ౭౦౩టభాగించగా వచ్చినలబ్ధము క్షయతిథులు. ఆక్షయతిథులు పై ప్రతిలోతీశివేశిన శుక్రవారాదిసావన ద్యుగణమగును. ఈఅహర్గణమును ౭టభాగించగా మిగిలినశేషము శుక్రవారాదిగా వారమగును. వారము సరిపోనియెడల ద్యుగణములో వకటి కూర్చినను లేక ఒకటినిశోధించియైనను వారమును సరిచేసికొనవలయును.

ఒకానొకసమయమందు ద్యుగణమందు రెండు కూర్చటముకాని రెండు తోసివెయ్యటముకాని సంభవించును. గనుక తెలియును.

శ్లో॥ అధిమాసాత్పూర్వమాసే అధిమాసేతథైవచ।
లబ్ధాధిమాసేచైకోనం సంయుక్తం పరరాశిగే॥

తా॥ అధిమాసముకంటే పూర్వమాసమందుకాని అధిమాసమందుకాని వర్తమాన అధిమాససంఖ్య యెక్కువైనయెడల అధిమాససంఖ్యయందు ఒకటితీశివేశి పూర్వోక్తప్రకారము అహర్గణను సాధించేది.

మధ్యగ్రహసాధనం.

సూర్యస్య.

శ్లో॥ ద్యుగణేద్విఘ్నేవిశ్వ౧౩ఘ్నో గుణాభ్రనవ(౯౦౩)భాజితః।
భాగాదిద్యుగణేశోధ్యః శుక్రక్షే మధ్యమోరవిః॥
శర్వభూపాద్వ్యుత్గుణాః౧౧-౧౬-౪౨-౩౪వేఃపూర్వధ్రువో
భవేత్। త్రిగుణాబ్ధాబ్ధితిథ్యాప్తా లిప్తాశోధ్యారవిభవేత్।
గత్యధ్వయోజనాహన్యే ద్విలిప్తాఖాష్ట౮౦హృత్యజేత్॥

తా॥ ద్యుగణము రెండుప్రతులుగావుంచి, క్రిందిప్రతిని ౧౩టగుణించి ౯౦౩ టభాగించగా వచ్చినభాగాదిని పైద్యుగణములో శోధిస్తేను భాగాదిసూర్యుడున్ను బుధశుక్రులౌదురు, పూర్వధ్రువాలు ౧౧-౧౬-౫౨-౩ కూడేది కరణాబ్దాలు ౩టగుణించి ౧౫౪టభాగించగా వచ్చినలిప్తాది తీసివేసేది. గతిని ౪ంటుగుణించి ౯౦టభాగించగా వచ్చినవిలిప్తలుశోధిస్తేను మధ్యసూర్యుడగును.

చంద్రస్య.

శ్లో॥ విశ్వ౧౩ఘ్నో ద్యుగణోద్విస్థః వేదాచల౭౪హృతాంశఫలం।
భాగాదియుక్తద్యుగణోశైలాద్రియుగరూప౧౪౭౭హృత్।
అంశాదియుక్సదామధ్య చంద్రోభవతిసర్వదా। రుద్రాష్టాం
గార్ణవసురాః ౧౧-౮-౪౬-౩౩ పూర్వధ్రువయుతస్సదా।
త్రిగుణాబ్దా వేద౪భక్తా విలిప్తాశ్శోధితేశశీ।
గత్యధ్వయోజనాహన్యే ఖాష్ట౮౦హృద్వికలోనితాః॥

తా॥ ద్యుగణమును ౧౩టగుణించి రెండుప్రతులుగావుంచి క్రిందిప్రతి ౭౪ట భాగించగా రాబడిన భాగాదిన్ని ద్యుగణమును ౧౪౭౭ట భాగించగా రాబడిన భాగాదినిన్ని ౧౩టగుణించిన ద్యుగణములో కూడితేను అంశాదిగా చంద్రుడగును. పూర్వధ్రువము ౧౧-౮-౪౬-౩౩ కూడేది కరణాబ్దాలు ౩టగుణించి ౪టభాగించగా రాబడినవి లిప్తలుశోధించేది చంద్రునిమధ్యగతి యీదేశమును అధ్వయోజనాలు ౫౧గనుక ౪ంటుగుణించి ౮౦టభాగించగా రాబడినలిప్తలు తీసివేసితే మధ్యచంద్రుడగును.

చంద్రోచ్చకు.

శ్లో॥ నందైకశరైక౯౧౫౧ద్యుగుణాదవాప్తంభాగాదిలిప్తాదిఫలైక్యముచ్చం। పూర్వధ్రువాద్విసప్తేందు తారార్కా ౨-౧౭
౨౭-౧౨ యుక్సదాబుధైః। త్రిగుణాబ్దారసాంకా ౯౬ ప్తా
లిప్తాశోధ్యాచ్చలోచ్చకం। గత్యధ్వయోజనాహన్యే విలిప్తా
ఖాష్టహృత్యజేత్॥

తా॥ ద్యుగుణమును రెండుప్రతులుగా ఉంచుకొని మొదటిప్రతి ౯టభాగించినభాగాదినిన్ని క్రిందిప్రతి ౬౧భాగించిన లిప్తాదినిన్ని కూడితేను భాగాది చంద్రోచ్చయగును పూర్వధ్రువము ౨-౧౭-౨౭-౧౨ కూడేది. త్రిగుణాబ్దాలు ౯౬టిచేత భాగించగా వచ్చినలిప్తవిలిప్తలు శోధించేది.

రాహువునకు.

శ్లో॥ త్రినిఘ్నా౩ద్యుపిండా ద్విధాలిప్తికాద్యాః।
యుతాబ్ధిశతా ౧౦౦౪ ప్తాస్తమస్యాంశకాద్యాః॥

శ్లో॥ గగనాక్షిఖరామాశ్చ విలిప్తాఃపుష్కరాంకితాః ౦-౨-౩౦-౦
స్వధ్రువేణవియుక్తోసౌ మధ్యరాహుస్ఫుటోభవేత్।
త్రిగుణాబ్దాఃఖాబ్ధితత్త్వా౨౫౪౦హృతాభాగాదియోజయేత్।
గత్యధ్వయోజనాహన్యే విలిప్తాఖాష్ట౮౦హృత్త్యజేత్॥
కల్యబ్దాషష్టికృత్యూనా శ్శేషాంనక్షత్ర సంగుణాత్।
ఖపంచదస్త్రై౨౫౦రాప్తోనా లిప్తాద్యంతుతమోభవేత్॥

తా॥ ద్యుగుణమును ౩టగుణించి రెండుప్రతులుగావుంచి మొదటిప్రతిలిప్తాదినిన్ని రెండోప్రతి ౧౦౦౪ట భాగించగా రాబడిన భాగాదినిన్ని కూడితేను రాహువగును. పూర్వధ్రువము ౦-౨-౩౦-౦లోశోధించేది త్రిగుణాబ్దాలు ౨౫౪౦టిచాత భాగించగా వచ్చిన భాగాదికూడేది దేశాంతరసంస్కారసంస్కారంచేసేది. కల్యాద్యబ్దాలు ౩౬౦౦ట్లోశోధించి శేషము ౨౭ట గుణించి ౨౫౦టిచాత భాగించగా వచ్చినవి విలిప్తలను శోధిస్తేను రాహువగును.

కుజసాధనం.

శ్లో॥ ద్యుపిండో౬క్షి౨భక్తోద్విధా చంద్రనేత్రా ౨౧ భ్రవేదా౪ంప్త
భాగాదిలిప్తాదియుక్తఃద్యుపిండార్ధపవాంశకాద్యఃకుజస్స్యాత్
వ్యోమార్కనఖషడ్వేదాః కుజస్యాయంధ్రువస్సదా ౦-౧౨-
౨౦-౪౬। త్రిగుణాబ్దాఃఖ బాణాగ్నిశరై౫౩౫౦ భాగాది

హ్యృద్యుతే। గత్యధ్వయోజనాహన్యై విలిప్తాః ఖాష్టరాంహృ
త్యజేత్ । కల్యబ్దోనాష్షష్టిక్రృత్యా ౩౬౦౦ శేషామనుహ
తా౧౪ హృతాః । తత్స్వేందవో క్నృతాలిప్తా ప్రయోజ్యం
మధ్యమోకుజః॥

తా॥ ద్యుగుణను ౨టభాగించి రెండు ప్రతులుగావుంచి రెండోప్రతి ౪౦టభాగించిన లిప్తాదినిన్ని పైప్రతి ౨౧టభాగించిన భాగాదినిన్ని ౨ట భాగించిన ద్యుగుణములోకూడితేను కుజుడగును. పూర్వధ్రువము ౦-౧౨-౨౦-౪౬ కూడేది. కరణాబ్దాలు ౩టగుణించి ౫౩౫ంట భాగించిన భాగాదికూడేది. మధ్యగతి ౪ంట గుణించి ౮ంటభాగించగా రాబడినవిలిప్తలు శోధించేది.

కల్యాదిగతాబ్దాలలో ౩౬౦౦తీసి ౧౪టగుణించి ౧౨౫టభాగించిన లిప్తాది కూడితే దృక్సంస్కారమధ్య కుజుడగును.

బుధసాధనం.

శ్లో॥ ద్యుపిండశ్చతురఘ్నో లవాదిః ద్యుపిండాద్రసఘ్నాచ్ఛరర్త్వ
౬౫ హృతాశ్చైశ్చంసౌమ్యః॥ బుధస్యతు గిరీంద్వర్క నిగ
మాబ్ధియపవచ ౭-౧-౧౭-౪౪ త్రిగుణాబ్దాష్టనాగాద్రి ౭౮౮
భక్తాభాగాది యుగ్బుధైః॥ గత్యద్వయోజనాహన్యై విలిప్తా
ఖాష్ట హృత్యజేత్॥

తా॥ ద్యుగుణము నాలుగింట గుణించిన భాగాదినిన్ని ద్యుగుణమును ౬చే గుణించి ౬౫టభాగించిన భాగాదినిన్ని కూడితేను బుధుడగును. పూర్వధ్రువము ౭-౧-౧౭-౪౪కూడేది త్రిగుణాబ్దాలు ౭౮౮ట భాగించిన భాగాదికూడేదిగతి సంస్కారంచేసేది.

గురుసాధనం.

శ్లో॥ ద్యుపిండోశరశీఘ్నో క్కలాద్యం గురుస్యాద్ద్యు పిండాత్ఖ
శైలా ౭౦ ప్తలిప్తైవిహీనః। గురోఃపంచాష్టతర్కేందునఖాః

౫-౮-౧౬-౨౦ పూర్వధ్రువోభవేత్ । త్రిగుణాబ్దాబ్ధ్యర్క
౧౨౪ భక్తాలిప్తాయోజ్యం గురోస్సదా । గత్యధ్వయోజ
నాహన్యే విలిప్తాః ఖాష్టరం హృత్యజేత్ । కల్యాద్యబ్దానా
షష్టికృత్యా ౩౬౦౦ శేషాద్రైకైః౧౭నిఘ్న భాజితాః। పం
చాద్రైకైః ౧౨౫ లిప్తదృక్కర్మ శోధ్యావాచస్పతిర్భవేత్॥

తా॥ ద్యుగణము ౫టగుణించిన లిప్తాదినిన్ని ద్యుగుణమును ౭౦ట భాగించగా వచ్చినలిప్తాదినితీసివేస్తేను లిప్తాది బృహస్పతియగును. పూర్వధ్రువము ౫-౮-౧౬-౨౦కూడేది. త్రిగుణాబ్దాలు ౧౨౪టభాగించిన లిప్తవిలిప్తలుకూడేది. దేశాంతరసంస్కారంచేశేది. కలిగతాబ్దాలలో ౩౬౦౦తీసిన శేషమును ౧౭టగుణించి ౧౨౫ట భాగించగా వచ్చినలిప్తాదితీస్తేను బృహస్పతియగును.

శుక్రసాధనం.

శ్లో॥ ద్యుపిండోష్టర గుణోద్విధా చేంద్రిద్యయంచ ద్విషష్ఠా ౬౨
ప్తభాగాదిలిప్తాదియుక్సః । కవేఃపూర్వధ్రువయుతారుద్రాం
కానవమూర్ఛనాః ౧౧-౯-౯-౨౧ త్రిగుణాబ్దాగ్నివస్వాం
కశశాంకై ర్భాజితంఫలం । అంశాదికంవిహీనంతుకుర్యాద్దే
శాంతరంహితత్ । కల్యాద్యబ్దానా షష్టికృత్యో ౩౬౦౦ చ్ఛే
షాన్నేత్రాబ్ధిర౨ నిఘ్నకృత్ । పంచార్కా౧౨౫ప్తాశు లిప్తా
ది శోధ్యాభృగ్వాశు శీఘ్రకం॥

తా॥ ద్యుగుణమును ౮టగుణించి రెండు ప్రతులుగావుంచి మొదటిప్రతిని ౫టభాగించినభాగాదినిన్ని క్రిందిప్రతి౬౨భాగించిన లిప్తాదినిన్ని కూడినశుక్రుడగును పూర్వధ్రువము ౧౧-౯-౯-౨౧కూడేది త్రిగుణాబ్దములను ౧౯౮౩ట భాగించిన భాగాదితీశేది. దేశాంతరసంస్కారంచేశేది కల్యాద్యబ్దాలలో ౩౬౦౦తీసి ౪౨టగుణించి ౧౨౫ట భాగించిన లిప్తాదితీసివేస్తేను శుక్రశీఘ్రమగును.

శనిసాధనం.

శ్లో॥ ద్వి౨నిఘ్నా ద్యుపిండా త్కలాద్యంశనిస్స్యాత్ ।
ద్యుపిండాష్టతిథ్యా ౧౫౮ప్త యుక్తాత్కలాద్యం॥

శ్లో॥ గుణాష్టీందు నవాంబోధిర్రసరామా ౩-౧౮-౪౯-౩౬ స్తత
శ్చనః। త్రిగుణాబ్దాఃఖనాగాక్షి ౨౮౦హృతా లిప్తాదియుక్
శనిః। గత్యధ్వయోజనాహన్యే విలిప్తాఖాష్ట ౮౦ హృత్య
జేత్ । కల్యాబ్దాషష్టికృత్యోనా ౩౬౦౦చ్ఛేషంరసకరై ౨౬
హృతః। పంచాకాఽప్తా ౧౨౫కలాద్యుక్తా రాశ్యాదిశ్చని
శీరితః॥

తా॥ ద్యుగుణమును ౨ట గుణించిన లిప్తాదినిన్ని ద్యుగుణము ౧౫౮ట భా
గించినలిప్తాదినిన్ని కూడితేను లిప్తాదిశనియగును. పూర్వధ్రువము ౩-౧౮-౪౯-
౩౬ కూడేది త్రిగుణాబ్దాలు ౨౮౦ట భాగించగా రాబడిన లిప్తవిలిప్తలు కూడేది.
దేశాంతర సంస్కారంచేశేది. కల్యాద్యబ్దాలలో ౩౬౦౦తీశివేశే శేషము ౨౬ట
గుణించి౧౨౫ట భాగాహరించగా వచ్చినలిప్తవిలిప్తలు కూడితేను మధ్యశనియగును.

సంస్కారనిర్ణయః.

శ్లో॥ కర్తవ్యాఃపంచసంస్కారాః మధ్యఖేటేషుసర్వదా ।
పూర్వధ్రువఃప్రథమతః త్రిగుణాబ్దమతఃపరం ।
దేశాంతరం బీజఫలంబాహాఃఫలమితిక్రమాత్ ॥

తా॥ మధ్యగ్రహమందు ౫సంస్కారములు చాయతగినది.

(౧) పూర్వధ్రువం (౨) త్రిగుణాబ్దం (౩) దేశాంతరం (౪) దృక్సంస్కా
రం (౫) భుజాఫలసంస్కారంబు.

శ్లో॥ చంద్రోచ్చస్యతదారాహోః చంద్రార్కగ్రహణాదిషు ।
ఆవస్యకత్వాత్కర్తవ్యం నతిధ్యానయనాదిషు॥ అనేన్యాయం॥

౫. భుజాఫలసంస్కారః.

శ్లో॥ పంచతర్కరామైః౩౬౫ ర్మునిదేత్రైః౨౭ యోశ్చశైలాష్టకైః
శ్చ౬౮౭ గజాష్టభిశ్చ౮౮ దంతాగ్ని వేదైః౪౩౩ ౨కృతనేత్రబా
హుభిః ౨౨౪ రసతర్కలాఖైర్భృగుభిః ౧౦౭౬క్రమేణ॥

శ్లో॥ సూర్యబాహుఫలంసర్వం గ్రహాణాంహారకైఃపృథక్ ।
విభజ్యలబ్ధంలిప్తాది సూర్యాత్సూర్యస్ఫుటోక్తవత్ ॥

తా॥ సూర్యునకు ౩౬౫ట చంద్రునకు ౨౭ట కుజునకు ౬౮౭ట బుధునకు
౮౮ట గురునకు ౪౩౩౨ట శుక్రునకు ౨౨౪ట శనికి ౧౦౭౬ట్టను సూర్యునిభుజా
ఫలమును భాగించగా వచ్చిన లిప్తవిలిప్తలు సూర్యునిలోకూడితే అందరు గ్రహాల
కుకూడేది. సూర్యునకుతీసివేస్తే అందరు గ్రహాలకుతీసేది.

పూర్వధ్రువ చక్రం.

గ్ర	రాశి	భా	లిప్త	విలిప్త	—
ర	౧౧	౧౬	౫౭	౩	కూడేది
చ	౧౧	౮	౪౬	౩౩	ధనం
కు	౦	౧౨	౨౯	౪౬	ధనం
బు	౬	౧	౧౨	౪౪	ధనం
గు	౫	౯	౧౬	౨౦	ధనం
శు	౧౧	౭	౭	౨౧	ధనం
శ	౩	౧౮	౪౭	౩౬	ధనం
రా	౦	౨	౩౦	౦	తీసేది
కే	౨	౧౬	౨౬	౧౨	ధనం

త్రిగుణాబ్ద సంస్కార చక్రం.

గ్ర	హారం	భా	లిప్త	విలిప్తలు	—
ర	౧౫౪	౦	౦	...	శోధ్యం
చ	౪	౦	లిప్త	...	...
కు	౫౩౫౦	భా	...	...	కూడేది
బు	౬౮౮	౦	...	...	శోధ్యం
గు	౧౨౪	౦	...	...	కూడేది
శు	౧౭౮౩	భా	...	...	...
శ	౨౮౯	౦	...	...	...
రా	౨౫౪౦	భా	...	...	...
కే	౭౬	౦	...	...	శోధ్యం

దేశాంతర సంస్కార చక్రం.					
గ్ర	గతులు	అ	హ	విలిప్త	—
ర	౫౯- ౮	౪౦	౮౦	౨౯	తీసేది
చ	౭౯౦-౩౫	౪౦	౮౦	౩౯౫	...
కు	౩౧-౨౬	౪౦	౮౦	౧౫	శోధ్యం
బు	౨౪౫-౩౬	౪౦	౮౦	౧౨౬	...
గు	౫- ౦	౪౦	౮౦	౬	...
శు	౯౭- ౮	౪౦	౮౦	౪౫	...
శ	౨- ౦	౪౦	౮౦	౧	...
రా	౩-౧౧	౪౦	౮౦	౧	కూడేది
ఉ	౬-౪౧	౪౦	౮౦	౩	శోధ్యం

దృక్సంస్కార చక్రం.

గ్రహ	గు	భాగ	లిప్తాది	గ్ర	గు	హారం	లిప్తాది	గ్ర	గు	హారం	లిప్తాది
ర	౦	౦	౦	బు	౦	౧	౦	శ	౨౮	౧౨౫	ధనం
చ	౧౧	౫౧౦	ఋణం	గు	౧౨	౧౨౫	ఋణం	రా	౨౭	౨౫౦	ఋణం
కు	౧౪	౧౨౫	ధనం	శు	౪౨	౧౨౫	...	ఉ	౧౧	౧౨౫	...

*

భుజాఫల చక్రం.				మందోచ్చలు.					మందోచ్చాబ్ద సంస్కార చక్రం.			
గ్రహం	హారం	ధన	రు	గ్ర	రా	భా	లి	విలి	గ్ర	మందోచ్చాబ్ద	లి	కా
ర	౩౬౫	ధన	...	ర	౨	౧౭	౧౬	౩౬	ర	౫౧౭	...	...
చ	౨౭	...	...	చ	౦	౦	౦	౦	చ	౦	...	—
కు	౬౮౭	కూ	శో	కు	౪	౧౦	౨	౨౦	కు	౯౮౦	...	...
బు	౮౮	...	...	బు	౭	౧౦	౨౭	౩౩	బు	౫౪౪	...	...
గు	౪౩౩౨	...	...	గు	౫	౨౯	౨౦	౨౪	గు	౨౨	...	...
శు	౨౨౪	...	...	శు	౨	౧౯	౫౧	౧౨	శు	౩౭౪	...	...
శ	౧౦౭౬౬	...	...	శ	౭	౨౬	౩౭	౩౨	శ	౫౧౨౮	...	...
రా	౦	౦	౦	రా	౦	౦	౦	౦	రా	౦	...	—
ఉ	౧	౦	౦	ఉ	౦	౦	౦	౦	ఉ	౦	...	—

రవ్యాదిగ్రహములకు మధ్యగతులు.

శ్లో॥ లిప్తావిలిప్తా స్సూర్యస్య గతిర్నవశరా ౫౯ గజాః ౮। చంద్రస్య శూన్యనందాశ్వి ౭౯౦ విషయాగ్నయ ౩౫ పవచ। అంగారకస్యచక్షోణీ వహ్న యోం ౩౧ గాశ్వినో ౨౬ గతిః। జ్ఞస్యబాణజినా ౨౪౫ దంతా ౩౨ గురోః పంచనభః ౫ - ౦ స్తథా శుక్రస్యాంగనవా ౯౬ ష్టౌచ ౮ సూర్యజస్యాష్టోవియత్। షడ్భ్యావేద ౬-౪౧ విధోచ్చస్య రాహోర్వహ్నయ ౩ ఈశ్వరాః ౧౧॥ కేతురేవంగతిః ప్రోక్తాః పూర్వాచార్యైర్మహర్షిభిః॥

రవ్యాదిగ్రహములకు ఇవి మధ్యగతులు. స్ఫుటగ్రహములకు అష్టవిధగతులు గలవు. వాటి వివరము చెప్పుచున్నాను.

అష్టవిధగతులు.

శ్లో॥ వక్రానువక్రా వికలామందామంద తరాసమా ।
తథాశీఘ్రాతిశీఘ్రాఖ్యా గ్రహాణామష్టధాగతిః॥

అ॥ వక్రా-వక్రమనిన్ని, అనువక్రా-వక్రారంభమనిన్ని, వికలా-వక్రత్యాగమనిన్ని, మందా-మందమనిన్ని, మందతరా-అతిమందమనిన్ని, సమా-సమమనిన్ని. తథా-అప్రకారముగానే, శీఘ్రా-శీఘ్రమనిన్ని, అతిశీఘ్రా-అతిశీఘ్రమనిన్ని, అష్టవిధా-ఎనిమిదివిధములయిన, గతి-గతులని, జ్ఞేయా-తెలియదగినది.

ఋజ్వియందు.

శ్లో॥ తత్రాతిశీఘ్రశీఘ్రాఖ్యా మందామందతరాసమా ।
ఋజ్వీతిపంచధాజ్ఞేయా యావక్రాసానువక్రితా ।
తత్తద్గతివశాన్నిత్యం యథాదృక్తుల్యతాం గ్రహాః ।
ప్రయాంతితత్ప్రవక్ష్యామి స్ఫుటీకరణమాదరాత్ ॥

అ॥ ఋజ్వీతి-ఋజ్వియందు, తత్ర-అప్రకారముగానే, అతిశీఘ్రా-అతిశీఘ్రమనిన్ని, శీఘ్రాఖ్యా-శీఘ్రమనిన్ని, మందా-అతిమందమనిన్ని, మందతరా-మందతరమనిన్ని, సమా-సమమనిన్ని, పంచధా-అయిదు విధములయినగతి జ్ఞానము, జ్ఞేయా-తెలియతగినది, యావక్రా-వక్రమందున్ను, ఆసానువక్రితా-ఋజ్వియందున్ను, తత్తత్-ఆయాయాగతివశాత్, గతివశం-వల్లనుంచిన్ని, నిత్యం-యెల్లప్పుడును, గ్రహాః-గ్రహములు, దృక్తుల్యతాం-దృక్తుల్యత్వము, యథా-యేప్రకారము, ప్రయాంతి-పొందుచున్నారో, తత్-అప్రకారముగాను, స్ఫుటీకణం-స్ఫుటీకణమును, ఆదరాత్-పొందుచున్నారని, ప్రవక్ష్యామి-చెప్పుచున్నాను.

అష్టవిధగతుల సులభోపాయము.

శ్లో॥ సూర్యముక్తాఉదీర్యంతే శీఘ్రగాశ్చద్వితీయకే ।
సమంతృతీయకేయాంతి మందగత్యాశ్చతుర్థకే ।
వక్రపంచమషష్ఠేర్కే అతివక్రోష్టసప్తమే ।
నవమేదశమేవాపి ఏతేపాంకుటిలాగతిః ।
ఏకాదశేద్వాదశేవా శీఘ్రాశీఘ్రతరాక్రమాత్ ॥

అ॥ సూర్యునితోకూడిన గ్రహం, అస్తమయం, సూర్యునివిడిస్తే ఉదయం, ౨ తావునశీఘ్రగతి 3 తావునసమగతి, ౪ తావునమందగతి, ౫ స్తబ్ధగతి, ౬ వక్రం, ౭ వక్రం, ౮ అతివక్రం, ౯ ఋజుగతి, ౧౦ కుటిగలది, ౧౧ శీఘ్రగతి, ౧౨ అతిశీఘ్రగతిఅని తెలిసేది.

శ్లో॥ వక్రగామీసదారాహు శ్శీఘ్రగౌచంద్రభాస్కరౌ ।
క్రూరవక్రామహాక్రూరా సౌమ్యవక్రాస్తుశోధనాః॥

రాహుకేతువులకు యెప్పటికిన్ని వక్రగ్రహాలు, చంద్రసూర్యులకు వక్రగతి లేదు. ఋజుగతిగలవారు.

శ్లో॥ మధ్యాహ్నాత్పూర్వజన్మాని ఘటీత్యహారర్ధశోధితే ।
మధ్యాహ్నాత్పరతోజన్మ ఘటికావిఘటీషుచ ।
దినార్ధశోధితంశేష మేష్యకాలయుతాయుతం॥

అ॥ మధ్యాహ్నంలోపల జననమైనవారికి జన్మకాలఘడియలు అహరర్ధశోధిస్తేను గతకాలఘడియలగును.

శ్లో॥ గతగమ్యేష్టనాడిఘ్నా గతిషష్టివిభాజితా ।
ఫలేనహీనయుక్తాచే ద్గ్రహస్తాత్కాలికోభవేత్ ।
రాహోర్వ్యత్యయమేవంచ ఇతిశాస్త్రేషుసమ్మతం॥

అ॥ గతఏష్య సంబంధముయిన ఇష్టకాలఘడియలను మధ్యగ్రహవిషయమై మధ్యగతులచేతనున్ను, స్ఫుటగ్రహవిషయమై, స్ఫుటగతులచేతనున్ను గుణించి ౬౦టభాగించగా లబ్ధలిప్తాదిని గతమైతే తీసేసి. ఏష్యమైతేకూడితేను తాత్కాలిక గ్రహములగును. వక్రగతిఅయినప్పుడు గతమైతేకూడి యేష్యమైతే శోధించేది.

అథమందోచ్చాని.

శ్లో॥ ద్వ్యగేందు నృపభద్రావా ౨-౧౭-౧౬-3౬ స్సూర్యమందధ్రువస్తథా । కుజస్యవేదదిక్షేత్ర నఖాః౪-౧౦-౨-౨౦ సోమసుతస్యతు । శైలాశాతారకాదేవా ౭-౧౦-౨౭-33 స్స్యాన్మందోచ్చధ్రువస్తథా । పంచేందు దృజ్జిజినాః ౫౧-౨౧-౨౦-౨౪ గురోర్మందోచ్చకధ్రువః । దృల్లంకేందుఖ్యార్థరవయః ౨-౯-౫౧-౧౨ శుక్రమాందధృవోభవేత్ । సప్తాంగాశ్వితురంగాగ్ని దంతా౭-౬-3౭-3౨ సూర్యసుతస్యతు॥ అర్థంస్పష్టం.

అథ మందోచ్చాబ్ద సంస్కారః.

శ్లో॥ శైలేందుబాణైః ౫౧౭ గగనాష్టనంద్రైర్౯౮౦కృతాబ్ధిబాణైః
౫౪౪ నగయనాశ్వినేత్రైః ౨౨౨ యుగాద్రిరామైః ౩౭౪ గజ
భానుబాణైః ౫౧౨ రబ్దాత్ఫలంస్వోచ్చ కలాసుయుంజాత్ ॥

అ॥ ధృవాబ్దాలుపెట్టుకొని రవికి ౫౧౭ కు౯౮౦ బు౫౪౪ గు౨౨౨ శు౩౭౪ శనికి౫౧౨టు అబ్దాలనుభాగించగా వచ్చినలిప్తవిలిప్తలు వారివారికికూడితేను రవి-కు-బు-గు-శు-శనికి స్ఫుటమందోచ్చలగును. యీమందోచ్చలవలన మాందస్ఫుటం చేసేది.

శ్లో॥ కార్త్తాంతికేంద్రచంద్రస్స్యాం భారద్వాజసగోత్రిణాం ।
గోపాలకృష్ణసిద్ధాంతీ మధ్యాధ్యాయో మయాకృతః ॥

ఇతి బ్రహ్మశ్రీ మక్కపాటి వెంకటరమణయ్య సిద్ధాంతి సుబ్బరాయ
సిద్ధాంతిగారి ప్రియశిష్య, రాళ్ళబండి. గోపాలకృష్ణ
సిద్ధాంతివిరచితే మధ్యాధ్యాయః ప్రథమః॥

స్ఫుటాధ్యాయః.

ప్రారంభః.

శ్లో॥ అగజాననపద్మార్కం గజాననమహర్నిశం ।
అనేకదంతంభక్తానా మేకదంతముపాస్మహే॥

శ్లో॥ స్వోచ్చంగ్రహోనంకేంద్రంస్యా త్తత్వదేవిషమేగతః ।
యుగ్మేగమ్యేభుజోవాందె భుజత్రిభోనకోటిజం ॥

అ॥ స్వకీయ్యమైన మాందములోను గ్రహమునుశోధించిన మందకేంద్రమగును. ఆకేంద్రము ఓజపదమగుచుండగా గతభుజయనిన్ని, యుగ్మపదమగుచుండగా ఏష్యభుజయని తెలిసేది. భుజను ముందు చెప్పబోయ్యేప్రకారము సాధించి భుజను ౩ రాసులయందు శోధించిన కోటియగును.

భుజసాధనక్రమం.

శ్లో॥ కేంద్రేత్రిభాల్పేతుతదేవబాహు స్త్రిభోర్ధ్వకే చక్రదళాద్విశోధ్యం
షడ్భాదికేషడ్రహితంభుజస్స్యాన్నవాధికంచేద్భగణాద్విశోధ్యం॥

అ॥ గ్రహమును తమతమ మందోచ్చలోతియ్యగా మిగిలినశేషము కేంద్రమగును. ఆకేంద్రము ౩ రాసులవరకు ఓజపదం, ౩ రాసులకుపైన ౬ రాసులవరకు యుగ్మపదం, ౬ రాసులకుపైన ౯ రాసులవరకు ఓజపదమనియు, ౯ రాసులకుపైన ౧౨ రాసులవరకు యుగ్మపదమనియు, ఎరుగనగును. అందు ఓజపదమందు గతభుజయగును. యుగ్మపదమందు ఏష్యభుజయగును. యీప్రకారము మందభుజసాధించి భుజను ౩ రాసులలోతీసిన కోటియగును. మందభుజయనగా కేంద్రము ౩ రాసులకంటె తక్కువైనయడల ఆదేభుజియగును. ౩ రాసులకు అధికమైన ౬ రాసులలో రాస్యాదిగా శోధించగా శేషంభుజియగును. మటియు ఆకేంద్రము ౬ రాసులకు అధికమైన ౬ రాసులలో రాస్యాదిగా శోధించగా శేషంభుజియగును. మరియు ఆకేంద్రము ౬ రాసులకు అధికమై ౯ రాసులలోగా వున్నయడల దానిలో ౬ రాసులు శోధించగా మిగిలినది భుజియగును. కేంద్రము ౯ రాసులకు అధికమైతే ౧౨ రాసులలో శోధించినది భుజియగును. యీభుజను ౩ రాసులలో శోధించిన కోటియగును, యిటుల భుజకోట్లుసాధించుక్రమము.

ప్రత్యక్షం.

రవి ౧-౨-౩-౪౧ మాందం౨-౧౭-౧౭-౨౩ కేంద్రము ౦-౨౪ ౧౩-౪౨ ఇది ౩ రాసులలోగా వున్నందున ఇదేభుజియగును. ఓజపదమగుటచేత గతభుజ ౦-౨౪-౧౩-౪౨ యీభుజను ౩ రాసులలోశోధించిన కోటియగును ౨-౫-౪౬-౧౮ ఇటులసాధించేది.

మాందస్ఫుటసాధనం.

శ్లో॥ భాగాదిఖాధృతి౧౮౦వి శోధ్యఫలేనహత్వా ।
భాగాదిశూన్యరిపు౬౦ భాజితలబ్ధలిప్తా ।
పూర్వేఫలేయుత భుజజ్యావిభాగమేతి ।
భేదస్యహారరవిజాంత భుజాఫలంస్యాత్ ॥

అ॥ భుజరాశిభాగలుచేశి ౧౮౦ట్లో భాగాదినితీసిన శేషమును ఫలముని గుణించి, ఆఫలభాగలిప్తాదిని భుజరాశిభాగలుచేసిన భాగలిప్త విలిప్తలుచేత చతుర్వృత్తిన్యాయానగాని నవప్రతిన్యాయానగానిగుణించి కిందిప్రతిలిప్తాదిని ౬౦టు భాగించిపైనకూడి పైప్రతి ౬౦టుభాగించి భాగలయందుండు ప్రతిలోకు-డితేను భుజజ్యయగును. ఆభుజజ్యను వారివారి భేదములుచాత భాగిస్తేను భుజాఫలంవచ్చును

మధ్యభేదాలు.

శ్లో॥ సూర్యోయుగాగ్ని ప్రతిభాగ్యృహ ౪౫౩౪ చంద్రనేత్ర అంకా
క్ష్మాంకసోమ౯౯౧కుజదంతిషుదంతె౮౫౮సౌమ్యాః। సప్తా
గ్నిసోమకర౩౧౩౭గీష్పతినాఖఖాంకరూపస్య ౧౯౦౦ దైత్య
గురు విక్రమఖాగ్ని పుత్ర ౫౩౦౩ మందస్యబంధుశుభచక్షుశ
శాంక౧౨౯౪లబ్ధాభేదస్య మధ్యమసుధీమునయోవదంతి॥

అ॥ సూర్యునకు ౪౫౩౪ చ౯౯౧ కు౮౫౮ బు౨౧౩౭ గు౧౯౦౦ శు౫౩౦౩ శనికి౧౨౯౪ ఇవి మధ్యభేదాలు.

భేదస్యభుజాఫల వశాత్ స్ఫుటభేదమాహ.

శ్లో॥ భాస్కరాదశ ౧౦ చంద్రస్య ఏకనేత్ర ౨౧ కుజస్యచ। వాఙ్మంత్రి
౫౨ బుధపుత్రాక్షి ౨౫ గురుశత్రుధనం ౨౬ భృగుః। వ్యోమ
౧౦ మంద స్తుబంధ్వగ్ని ౩౪ భుజిజ్యావిహృతంఫలం। మధ్య
భేదవిధానంతు స్ఫుటభేదమిహోచ్యతే॥

అ॥ రవికి౧౦ చ౨౧ కు౫౨ బు౨౫ గు౨౬ శు౧౦ శనికి ౩౪ట భుజజ్యనుభాగహారించగా వచ్చినలబ్ధమును తమతమమధ్యభేదములలో శోధించిన శేషము స్ఫుటభేదములగును.

మాందస్ఫుట పదకముల సాధనంబు.

భాగాదిఖాధృతి విశోధ్య అనిన్ని స్ఫుటబేధసాధనంబు.

భేదము॥ సూర్యాయుగాగ్నిప్రతిబింబగృహ సూర్యునికి౪౫౩౪ మధ్యబేధము.

శ్లో॥ భాస్కరాద్దశ చంద్రస్య ఏకనేత్ర అనిన్యాయం॥

అ॥ భుజజ్యను ౧౦టభాగించగా వచ్చినలబ్ధంసూర్యునికిన్ని భుజజ్య ౨౧ట భాగించగావచ్చినలబ్ధంచంద్రునికిన్ని దీనిని భేదములలోశోధిస్తెస్ఫుటభేదములగును.

తిరుగా యీభేదమునకు కోటిజ్యా సంస్కారంచేస్తె, కాని స్ఫుటభేదము లేదు. గనుకః భుజజ్యను స్ఫుటభేదములో నెకొన్నిచ్చి సంస్కారముచేయవలయును.

అందుకు శాస్త్రం సూర్యునికి.

శ్లో॥ ఖాదిశూన్యేందుపర్యంతం సర్వంస్వంభేదసంస్కృతం।
తదాదిఖాక్షిపర్యంతం భేదార్ధంతుయుతస్యచ।
తదాగ్నిఖాగ్నిపర్యంతం త్రిబాజితఫలంయుతం।
తదాదిఖాబ్ధిరంఖాబ్ధాది ౫౦పర్యంతందాస్తిమేవచ।
తదాదికోటిషష్ఠాంశం ఋణంకుర్యాచ్ఛభేదకం॥

బుధునకు.

శ్లో॥ కోటిజ్యా చంద్రసంస్కారాం ద్వాదశాంతంచ సంస్కరేత్।
ఖాదిశూన్యాగ్ని ౩౦వర్న స్తుభాగాస్తు ధనసంజ్ఞికాః।
తథాధికెరుణంకుర్యాత్ భేధమృజ్యా ఫలంస్మృతం॥

అ॥ కేంద్రము సున్న మొదలుకొని ౯ భాగలవరకు భేదములో కోటిజ్యను అంతకూడేది ౧౦ భాగము మొదలుకొని ౧౯ భాగమువరకు సగమున్ను ౨౦ భాగము మొదలుకొని ౨౯ భాగమువరకు కొటిజ్యలో ౩వంతున్ను భేదములోకూడేది.

౩౦ భాగము మొదలుకొని ౪౯ భాగమువరకు భుజిజ్యసంస్కరించిన భేదమే స్ఫుటభేదము. ౫౦ మొదలుకొని ౯౦ భాగములవరకు కోటిజ్యలో ౬ అంగులభేదములో తీసివేసిన భేదలంతభాగిస్తె స్ఫుటభేదమగును. కోటిజ్యను చంద్రునకు ౧౨ట భాగించగా వచ్చినలబ్ధము ౩ భాగములవరకు భేధములోధనమున్ను ఆపైని రుణమున్ను చాయావలసినది.

ప్రత్యక్షం.

౧	భు	౧౭౯	కోటిజ్య	౬౯-౩.౧	భేదం	౪౫౮౫-౩౧	సర్వం.
౧౦	భు	౧౭౦౦	కోటి	౬౬-౪౩	భేదం	౪౩౯౭-౪౩	సగం.
౨౦	భు	౩౨౦౦	కోటి	౬౨-౧౬	భేదం	౪౨౩౪-౫౮	మూ.
౩౦	భు	౪౫౦౦	కోటి	౫౭-౧౨	భేదం	౪౦౮౪-౦	లేదు.
౪౦	భు	౫౬౦౧	కోటి	౫౦-౩౭	భేదం	౩౯౩౭-౦	లేదు.
౫౦	భు	౬౪౦౦	కోటి	౪౨-౪౩	భేదం	౩౮౭౭-౦	కిఽము.
౬౦	భు	౭౨౦౦	కోటి	౩౩-౩౬	భేదం	౩౮౦౯-౦	కిఽము.
౭౦	భు	౭౭౦౦	కోటి	౨౩-౪౫	భేదం	౩౭౬౬-౦	కిఽము.
౮౦	భు	౮౦౦౦	కోటి	౧౨-౬	భేదం	౩౭-౩౨	కిఽము.
౯౦	భు	౮౧౦౦౦	కోటి	౦-౧	భేదం	౫౭౨౪-౦	కిఽము.

చంద్రునికి యీప్రకారమును.

అ॥ ఆస్ఫుటభేదంచాతను భుజజ్యనుభాగహరించగా వచ్చినభాగాది భుజాఫలమగును. ఆభుజాఫలము కేంద్రము మేషాదిఆయనా ధనమున్ను తులాదిఆయనా రుణమున్ను చేసేది.

భుజాఫలసంస్కారం కోటిఫలసంస్కారం చేయుక్రమము.

శ్లో॥ భుజాఫలంధనర్ణంస్యాత్ మేషజూకాదికేంద్రగే।
కోటిజ్యాదిఫలంకేంద్రే స్వర్ణంకకిమృగాదిగే॥

అ॥ కేంద్రము ౬ రాసులలోగావుండెనా మేషాది అనితెలిసేది. ౬ రాసులకుపైన ౧౨ రాసులకులోగవుండెనా తులాదిఅనితెలిసేది. మేషాది కేంద్రమైన

భుజాఫలంధనము గనుక కూడేది. తులాదికేంద్రమైన భుజాఫలము రుణము గనుక గ్రహములలో తీసేది.

కోటికి కేంద్రము ౩ రాసులు మొదలుకొని ౯ రాసులవరకు కర్కాటకాది కేంద్రము ౯ రాసులు మొదలుకొని ౩ రాసులవరకు మకరాది కర్కాటకాది అయినగతిఫలం ధనం. మకరాదిఅయినగతి ఫలంరుణముఅని తెలియవలయును.

ప్రత్యక్షం.

కేంద్రము ౦-౨౪-౧౩-౪౨ అదే భుజ ౦-౨౪-౧౩-౪౨ కోటి ౨-౫-౪౬-౧౮ భుజభాగాది ౨౪|౧౩ని ౧౮౦ ట్లో శోధించిన శేషము ౧౫౫-౪౬ యున్న భుజభాగాది ౨౪-౧౩ టను ఫలము గు ౧౫౫-౪౬ టను చతుష్పృతిన్యాయాన గుణించగా ప్రతి ౩౭ ౨౦౭ ౨ ప్రతి ౧౧౦౪ న్న ౩ ప్రతి ౨౦౧౫ న్న ౪ ప్రతి ౫౯౮ న్ని ౬౦ట భాగించిన లబ్ధాన్ని పై ప్రతిలో కూడి మధ్యయుతం చేసితే ౩౧౨౮ అయును. ఇది ౬౦ట భాగించగా వచ్చిన లబ్ధం ౫౨-౮ ఇది పైభాగలప్రతిలో కూడితేను ౩౬౬౨-౮ ఇది భుజజ్యయగును. యీభుజజ్యను పెట్టుకొని సూర్యునికి ౧౦ట భాగించగా వచ్చినలబ్ధము ౩-౨౨ న్న సూర్యుని భేదమగు ౪౫౩౪ లోను ౩-౨౨ శోధించిన ౪౧౫౭ స్ఫుటభేదమాయను. ముందు చెప్పబొయ్యే ప్రకారం చేయగా రాబడిన కోటిజ్య ౬౦-౩౨ వచ్చెను. సూర్యునికి యిందులో ౬ అంశం ౧౦-౫న్న కేంద్రము ౬౦ భాగములకు తక్కువగావున్నందు వల్ల ధనము గనుక స్ఫుటభేదము ౪౧౫౭ ట్లో కూడగా ౪౧౬౭ స్ఫుటభేదమాయను. దీనిచాతను భుజజ్యయగు ౩౬౬౨-౮ టిని పాల్గొన్న లబ్ధం భాగలు ౦ సున్నాను శేషం ౬౦ట గుణించినది ౨౨౬౩-౪౮ యీ స్ఫుటభేదంచాత పాలుగొన్న లబ్ధం లిప్తలు ౫౪౧ న్న శేషం ౧౩౦౪౬ న్న ౬౦ట గుణించి స్ఫుటభేదంచాత పాలుగొన్న లబ్ధం విలిప్తలు ౧౮ ఆయను. యీభాగాది ౦-౫౪-౧౮ న్న సూర్యుడు మేషాదిగా నకూడగా స్ఫుటసూర్యుడు రాశ్యాది ౧-౨౩-౫౮-౬ ఆయను.

కోటిజ్యాదిఫలసాధనం.

శ్లో॥ కోటిభాగాదిరామేందు ౧౩ భక్తాభాగాదిజంఫలం।
సప్తేందు ౧౭ హీనభాగాది స్థాప్యాకోటిత్రయోదశా।
అంశభాగాదిగుణితా షష్ట్యా ౬౦ ప్తఫలయుక్సదా।
కోటిజ్యభేదభక్తంతు లబ్ధంగతిఫలంభవేత్॥

అ॥ కోటిరాశ్యాది భాగలనుచేసి ౧౩ట భాగించగా వచ్చినభాగాదిని ౧౭ భాగలలో శోధించిన శేషభాగాదులచాతను కోటిత్రయోదశాంశభాగాదిని చతుష్పృతి న్యాయాన గుణించి ౬౦టభాగించి మధ్యయుతంచేసి ౬౦టభాగించి పైభాగములప్రతిలోను కూడితేను కోటిజ్యయగును. ఆకోటిజ్యను వారివారిభేదములచాత

భాగిస్తేను గతిఫలంవచ్చును. ఆ గతిఫలమును కేంద్రము, కర్కాటకాది, మకరాది, గుర్తెరిగి మధ్యగతులలో సంస్కరిస్తేను స్ఫుటగతులగును, ఎట్లనగా కర్కాటకాదిఅయితే మధ్యగతిలో తీసిన స్ఫుటగతియగును. యీప్రకారము అందరికిమాందస్ఫుటగతు లేర్పడును.

భేదాలు.

శ్లో॥ సూర్యస్యభూగ్ని ౩౦ చంద్రస్య కళానిధి ౧ కుజస్యచ।
లాభో ౧౧ బుధస్యపంచేందు ౧౫ గురుఃఖాబ్ధిశశీ ౧౪౦ భృగుః।
పంచాగ్ని ౩౫ శనివేశ్మాబ్ధి నయ నైరరభేదకాఃస్మృతాః।
కోటిజ్యాభేదభక్తాస్యు ర్లబ్ధాగతిఫలంభవేత్॥

ప్రత్యక్షం.

కోటి ౨-౫-౪౬-౧౮ భాగలుచేస్తే ౬౫ ఆయను ఇది ౧౩ టభాగిస్తే భాగాది ౫-౩-౩౩ వచ్చెను. యీత్రయోదశాంశభాగాది ౧౭ టిలో శోధించిన శేషము ౧౧-౫౬-౨౭ అయను. ఇది ౧౧-౫౭ టిని చతుష్పృతి న్యాయాన పెట్టుకొని త్రయోదశాంశభాగాదియగు ౫-౪టను గుణించి ౬౦టభాగించి క్రమముగా కూడితేను కోటిజ్య ౬౦-౩౨ వచ్చెను. ఇది సూర్యభేదమగు ౩౦ట పాలుగొనగా వచ్చినలబ్ధం లిప్తలు ౨న్న విలిప్తలు ౧న్ని కేంద్రము మకరాదిగనుక సూర్యునిగతియగు ౫౯-౮ టిలో ౨-౧ గతిఫలం శోధించగా స్ఫుటగతి ౫౭-౭ అయును.

పూర్వోక్తప్రకారము సులభముగా మాందఫలకములువచ్చు ఉదాహరణము వ్రాయుచున్నాను.

ప్రత్యక్షం.

భుజభాగాదిని ౧౮౦ టిలో శోధించగా మిగిలిన శేష భాగాదిచాతను భుజభాగాదిగుణించి భాగలుగాక మిగిలిన అన్నిస్థానములు ౬౦టభాగించి పైనకూడితే భుజజ్యయగును. యీభుజజ్యను స్ఫుటభేదములచాత భాగించగా వచ్చినభాగాది వారివారిమాంద భుజాఫలములగును.

భేదములు॥ రవికి ౪౫౩౪ చంద్రునికి ౧౯౯౧ కుజునికి ౮౫౮ బుధునికి ౨౧౩౭ గురునకు ౧౯౦౦ శుక్రునకు ౫౩౦౩ శనికి ౧౨౯౪ ఇవిమధ్యభేదములు:

భుజజ్యను పెట్టుకొని సూర్యునకు ౧౦ట చంద్రునకు ౨౧ట కుజునకు ౫౨ట బుధునకు ౨౫ట గురునకు ౨౬ట శుక్రునకు ౧౨ట శనికి ౪ట భుజజ్యనుభాగించగా వచ్చినలబ్ధం వారివారిమధ్యభేదములలో పుచ్చితే స్ఫుటభేదములగును. యీస్ఫుటభేదములచాత భాగించగా వచ్చినలబ్ధఫలం మాందఫలకములగును.

స్ఫుటగతిః.

కోటిభాగాదిని ౧౨టుభాగించగా వచ్చినభాగాది ౧౨టిలోతీసివేయగా మిగిలినభాగాదిచాతను కోటిత్రయోదశాంశభాగాదిని చతుష్పరితిన్యాయాన గుణించిక్రిందిప్రతులు ౬౦టుభాగించిపైనకూడితేను కోటిజ్యాయగును. యీకోటిజ్యను సూర్యునకు3౦టు చంద్రునకు ౧టు కుజునకు ౧౦టు బుధునకు ౧౫టు గురువునకు ౧౮౦టు శుక్రునకు ౩౫టు శనికి౨౪౪టుభాగించగా లిప్తాదు వారివారిమాందగతి ఫలంబులగును. యీమందగతిఫలం, కర్కాటాది, మకరాదిని తెలిసి ధనరుణాలుచేసేది. యీ ప్రకారంచేస్తే గ్రహాలుమాందస్ఫుటాలగుదురు॥

అయనాంశసాధనంబు.

శ్లో॥ కల్యాద్యబ్దాషష్టి ౬౦క్షితోన్యూనితంతత్ ।
ఆశాంశోనాషష్టి భక్తాయనాంశాః॥

అ॥ కల్యాద్యబ్దాలలోను ౩౬౦౦శోధించగా మిగిలినశేషమును రెండు ప్రతులుగావుంచి క్రిందిప్రతి ౧౦టుభాగించగా వచ్చినలిప్తాదిని పైప్రతిలోతీసివేసి ౬౦టుభాగిస్తేను భాగాదిఅయనాంశలగును.

సులభోపాయముగా అయనాంశసాధనం.

చరసాధనము.

శ్లో॥ భూలోచనాబ్ధ్యూన ౪౨౧ శకేంద్రకాల ।
స్త్రీఘ్నోవియత్ఖాశ్వి ౨౦౦హృతాయనాంశాః॥
నఖఘ్నావిషువచ్ఛాయా స్వాక్షాంశోనాహిమధ్యమా ।
త్రిభాజితఫలంచాంత్యా చరజ్యాస్యాత్ స్వదేశజా ॥

అ॥ స్వదేశవిషువఛాయా 3-3౬న్ను ౨౦టుగుణిస్తేఆదిచరమగును. ఆదిచరమును ౫టుభాగిస్తేలబ్ధం. ఆదిచరములో శోధిస్తేను మధ్యచరమగును. ఆదిచరమును ౩టుభాగిస్తే అంత్యచరమగును. ఇవిసగంచేస్తే చరార్ధములగును.

చరాలు.

శ్లో॥ కరశైలా౭౨వసుకరా ౫౮ వేదాక్షీచ ౨౪ చరాఃక్రమాత్ ॥

చరఖండాలు.

శ్లో॥ షద్రామ3౬గోశ్వినో౨౯ కార్కాచ్ఛ౧౨చరఖండానివాత్రయీ॥

అహస్సుసాధనము.

శ్లో॥ సాయనాంశార్కకేంద్రస్య భుజస్సాధ్యచరైర్హతం।
ఖంభదాదిచరేణైవ గుణయేత్తద్యథాక్రమాత్ ॥

ఏకేనాదిచరంక్షిప్త్వా అధోమధ్యేనసంగుణాత్ ।
ఆదిమధ్యచరంక్షిప్త్వా ద్వయంచాంత్యేనసంగుణాత్ ॥
షష్ట్యాషష్ట్యాఃఖరామైశ్చ భక్తలబ్ధంతతోర్ధ్వయుక్ ।
భాగాదిశేషంహిత్వాతు సర్వంషష్ట్యావిభాజయేత్ ॥
లబ్ధంరాశిస్థానయుతం రాశీచరవినాడికాః ।
ఉత్తరంచచరంయోజ్యం శోధ్యంయామ్యచరామయోః ।
తద్దినేదినమానంస్యాత్ షష్ట్యాశోధ్యంతుశర్వరి॥'

అ॥ స్ఫుటరవిలో అయనాంశలుకూడగా సాయనరవియగును. ఆసాయనరవిని పూర్వోక్తప్రకారము భుజసాధించగా ఆభుజరాశిస్థానము సున్నావున్నయడల కిందిభాగలిప్తాదులను ఆదిచరముచాత ప్రత్యేకముగా రాశ్యాదిగుణించవలెను. మఱియు రాశిస్థానముఒకటివున్నయడల రాశిస్థానమందు ఆదిచరంవుంచి మధ్యచరంచాత భాగాదినిప్రత్యేకముగా గుణించవలసినది. ఆభుజరాశిస్థానము రెండువున్నయడల ఆరాశిస్థానమందు ఆదిమధ్యచరాలురెండుకూడి రాశిస్థానమందుంచి అభుజభాగాదులుఅంత్యచరంచాతగుణించి విలిప్తలు౬౦టుభాగించి భాగలలోకూడి భాగలను 3౦టుభాగించగా వచ్చినలబ్ధం. రాశిస్థానమందు చరఖండములయందు కలపగా చరవినాడులగును. ఆచరవినాడికలు ౬౦టుభాగించగావచ్చిన లబ్ధం, ఘడియలు శేషమువిఘడియలగును. యీఘడియవిఘడియలు సాయనరవి ౬రాసుల లోగావున్నయడల మేషాదిగనుక ధనమనియరుగు. సాయనరవి ౬రాసులకుపైన ౧౨ రాసులలోగావున్నయడల తులాదిఘుట్కమందుండును గనుకఅప్పుడుయామ్యమనిచెప్పబడును. సౌమ్యాయనమైన పైఘడియవిఘడియలు 3౦లోకూడేది. యామ్యాయనమైన ఘడియవిఘడియలు 3౦ట్లోశోధిస్తే అహఃప్రమాణమగును. అహఃప్రమాణమును సఖంచేస్తే దినార్ధయగును. అహఃప్రమాణము ౬౦ట్లోశోధిస్తే రాత్రిప్రమాణము.

సూర్యాదిగ్రహములకు అందరికి అహస్సుసాధనం.

శ్లో॥ గ్రహోదయప్రాణహతా ఖఖాష్టైకో౧౮౦౦ధృతాగతిః ।
చక్రాసవో౨౧౬౦౦లబ్ధయుతాఃస్వాహోరాత్రాసవస్మృతాః॥

అ॥ గతిః-స్ఫుటగతి,(గ్రహోదయప్రాణహతా)గ్రహ-గ్రహములయొక్క, ఉదయ-లగ్నంయొక్క, ప్రాణా-ప్రాణకాలములచాతను, హతా-గుణించి, ఖఖాష్టైకః-౧౮౦౦టిచాతను, ధృతాః-భాగించగావచ్చినలబ్ధము, చక్రాసవః-చక్రాసువులగు ౨౧౬౦౦టియందు, అసవః-అసువులు, యుతాః-కూడితేను, స్వ-స్వకీయమైనటువంటి, అహోరాత్రాసవః-అహోరాత్రాసువులు, ఇవి3౬౦టభాగిస్తేను అహోరాత్రప్రమాణము సూర్యుడుమొదలుకొని శనివరకుఅగును.

ప్రత్యక్షం.

సూర్యస్ఫుటగతి౬౧-౨౬ చంద్రస్ఫుటగతి౭౪౦-౧౬ సింహలగ్నప్రమాణము ౩౩౦విలిప్తలు ఇవి౬టగుణిస్తే అసువులు౧౯౮౦ యీఅసువువచ్చినలబ్ధం సూర్యునికి ౬౪-౩౫ చంద్రునికి౪౬౦-౧౬ చంద్రాసువులకు ౨౧౬౦౦౦టియందుకూడి ౩౬౦౦ట భాగిస్తే సూర్యునికి౬౦-౧౧ చంద్రునికి౬౨-౩౭ అహోరాత్రప్రమాణములగును. కుజాదులకు యీలాగె పూర్వమువలనే గ్రహములలో అయనాంశలుకూడి చరార్ధములవల్ల ఫలమునుసాధించి సూర్యునికివలెనే అహస్సుసాధించవచ్చును.

తిథిసాధనము.

శ్లో॥ వ్యర్కేందుభాగాభక్తాస్స్యుః స్థితయఃకరచంద్రమాః౧౨।
గతగతమ్యాశ్చషష్టిఘ్నా భుక్త్యంతురఖితకర్ణహృత్।
విభాజితఫలందాడ్యా దినార్ధేవియుతాయుతః॥

అ॥ స్ఫుటసూర్యునిచంద్రునిలో శోధించగావ్యర్కేందవనజను, ఆవ్యర్కేందునుభాగలుచేసి ౧౨టభాగిస్తె లబ్ధంగతతిథులగును. ఆశేషం౩కి తక్కువాయనా గతతిథియనియు, ఎక్కువాయనా ఏష్యమనియరిగేది. గతమాయనా౬౦టగుణించి తిరుగా ౬౦టగుణించి చంద్రగతిలో సూర్యగతితీసివేసిన లిప్తలచాతభాగిస్తె ఘడియవిఘడియలొచ్చును. ఏష్యమాయనా ౧౨ట్లోశోధించి లిప్తలుచేసి వ్యర్కేందుగతి ౬౦టిచాతభాగిస్తె ఘడియ విఘడియలురాబడును. అవి అహార్ధలోగతమైతే శోధించేది. ఏష్యమైతేకూడేది. తిథిఘడియలు విఘడియలగును.

నక్షత్రసాధనము.

శ్లో॥ చంద్రభాగకలాస్త్రిఘ్నా భానిశూన్యాబ్ధిరంభాజితా।
గతగమ్యాశ్చషష్టిఘ్నా వహ్నిఘ్నా శశిభుక్తిహృత్।
ఫలానినాడికాద్యంస్యా ద్దినార్ధేసంస్కృతాభవేత్॥

అ॥ స్ఫుటచంద్రుని భాగలుచేసి ఆభాగలిప్తవిలిప్తలు ౩టగుణించి ౪౦౦ట భాగిస్తేలబ్ధం గతనక్షత్రములు శేషం౧౦౦టికిలోగాగతం. ఆపైన ఏష్యంఅనితెలుసుకొని గతమైతే అట్లాగెలిప్తలుచేసేది. ఏష్యమైతే ౪౦౦ట్లోశోధించి ౬౦ట గుణించి లిప్తలుకూడితెవిలిప్తలగును. ఇదిచంద్రస్ఫుటగతిని ౩టగుణించిభాగించగా ఘడియ విఘడియలురాబడును. అవిఅహార్ధలో గతఏష్యములెరిగి సంస్కరించేది.

యోగసాధనము.

శ్లో॥ రవిచంద్రయోగభాగా లిప్తాస్త్రిఘ్నాఖాబ్ధిరం భాజితాని
యోగాస్స్యుః। గతఏష్యషష్టిహత్వా గతియుక్తాః త్రిఘ్న
బాజితాచ్ఛనాడ్యాది। దినదళ వియుతాఅయుతాః సంస్క
ర్యాదేష్యగమ్య సంజ్ఞాది॥

అ॥ స్ఫుటసూర్యుని స్ఫుటచంద్రునికూడి భాగలుచేసి భాగలిప్తవిలిప్తలు ౩టగుణించి ౪౦౦టభాగిస్తె యోగంవచ్చును. నక్షత్రమువలెనే గతఏష్యములెరిగి సూర్యచంద్రగతులుకూడి ౩టగుణించిభాగించగా రాబడినలబ్ధఘటికాదిని గత ఏష్యములెరిగి అహార్ధలో సంస్కరించేది.

సాధారణసంవత్సర జ్యేష్ఠశు౧౨ ఆదివారం.

స్ఫురవి౨-౪-౨౬-౨౭ గ౫౭-౫౬ స్ఫుటచ ౬-౨౯-౫-౩౭ గ౭౨౦-౫౪ వ్యర్కేందు ౪-౨౦-౩-౧౧ గ౬౫౩-౫౭ వ్యర్కేందు భాగలుచాయగా,౧౪౦ దీనిని ౧౨టభాగించగా లబ్ధం౧౧ఏష్యంగా ద్వాదశివచ్చును.

శేషం౮టిని ౧౨టిలోతీసివేయగా మిగిలినది౪లిప్తాదినితీసివేయగా భాగాది ౩-౨౦-౪౯దీనినివిలిప్తలుచాయగా ౧౨౦౪౯దీనివ్యర్కేందుగతి౬౦ట భాగించగా ౧౧-౫౪దీనిని విలిప్తలుచాయ ౬౫౪దీనిచేభాగించగా ఘడియవిఘడియ ౧౭-౨౫ రాబడును. దీనిని అహస్సు౧౬-౧౭ యందుకూడగా౩౪-౪౩ తిథిఘడియలు రాబడును. యీప్రకారమే నక్షత్రముకు యోగముకుగతిని ౬౦టభాగించిన లిప్తవిలిప్తలు చాతభాగిస్తేను నక్షత్రఘడియాది యోగఘటికాది రాబడును.

కరణసాధనము.

శ్లో॥ తిథిశ్చద్విగుణీకృత్యా గతమేకోహరేద్ధ్రువం।
ఏష్యద్విమునిభాగాశ్చ శేషంబవగణానితు।
పూర్వాపరతిథిర్యుక్తం తదర్ధంఘటికాదిషు॥

అ॥ కరణముకు కావలసిన తిథినిద్విగుణించి గతతిథిఅయనా ఒకటితగ్గించేది. ఏష్యతిథిఅయనా౨తగ్గించేది. ౭టభాగించగా మిగిలినశేషముబవాదికరణమగును, ఆతిథిఘడియలు పూర్వతిథిఘడియలుకూడి సగంచేస్తెను కరణఘడియలగును. ౬౦టికిహెచ్చుగావుండెనా ౬౦తోసివేసిమిగలావున్నది సగంచేసివేసేది. తిథిఘడియలు అహస్సుకులోపుగావుండెనా అప్రకారమే కరణఘడియలువేసేది.

శ్లో॥ కరణాన్యథకృష్ణేతు చతుర్దశ్యుత్తరేదళే।
శకునీదర్శపూర్వార్ధే చతుష్పాదుత్తరేదళే।
నాగవస్యాచ్ఛుక్లపక్షే కింస్తుఘ్నంప్రతిపద్యతః॥

అ॥ చతుర్దశిఉత్తరార్ధమందు శకునికరణమున్ను, అమావాస్యయొక్క పూర్వార్ధమందు చతుష్పాత్కరణమున్ను, ఉత్తరార్ధమందు నాగవమున్ను, శుక్లప్రతిపత్తుయొక్కయు, కింస్తుఘ్నమున్ను యివిస్థిరకరణాలు వీటికిగణితములేదు.

						శుక్లపక్షం.					కృష్ణపక్షం.				
సం	పూ	ఉ	సం	పూ	ఉత్త	తిథి	రా	భా	కర	కర	తిథి	రా	భా	కర	కర
౧	కిం	బవ	౧	బా	కౌలవ	౧	౦	౧౨	కి	బ	౧	౬	౧౨	భా	కౌ
౨	బా	కౌ	౨	తై	గరజి	౨	౦	౨౪	బా	కౌ	౨	౬	౨౪	తై	గర
౩	తై	గ	౩	వగ	భద్ర	౩	౧	౬	తై	గ	౩	౭	౬	వన	భ
౪	వన	భ	౪	బవ	బాలవ	౪	౧	౧౮	వ	భ	౪	౭	౧౮	బవ	బా
౫	బవ	బా	౫	కౌ	తైతలు	౫	౨	౧	బ	బా	౫	౮	౦	కౌ	తై
౬	కౌ	తై	౬	గర	వగజి	౬	౨	౧౨	కౌ	తై	౬	౮	౧౨	గర	వన
౭	గర	వ	౭	భ	బవ	౭	౨	౨౪	గ	వ	౭	౮	౨౪	భ	బవ
౮	భ	బ	౮	బా	కౌలువ	౮	౩	౬	భ	బ	౮	౯	౬	బా	కౌ
౯	బా	కౌ	౯	తై	గరజి	౯	౩	౧౮	బా	కౌ	౯	౯	౧౮	తై	గర
౧౦	తై	గ	౧౦	వన	భద్ర	౧౦	౪	౦	తై	గ	౧౦	౧౦	౦	వన	భ
౧౧	వన	భ	౧౧	బవ	బాలువ	౧౧	౪	౧౨	వ	భ	౧౧	౧౧	౧౨	బవ	బా
౧౨	బవ	బా	౧౨	కౌ	తైతలు	౧౨	౪	౨౪	బ	బా	౧౨	౧౦	౨౪	కౌ	తై
౧౩	కౌ	తై	౧౩	గర	వనజి	౧౩	౫	౬	కౌ	తై	౧౩	౧౧	౬	గర	వన
౧౪	గర	వ	౧౪	భ	శకుని	౧౪	౫	౧౮	గ	వ	౧౪	౧౧	౧౮	భ	శకు
౧౫	భ	బ	౩౦	చ	నాగవం	౧౫	౬	౦	భ	బ	౧౫	౧౨	౦	చ	నా
	పూర్వ ౧౦	ఉత్త ౧౦		పూర్వ ౧౦	ఉత్తరార్ధ ౧౦ [illegible]										

ఈప్రకారం వ్యక్షేత్రందునుచూచి కరణములు వేసుకోవచ్చును. ఈరాశ్యాదిసంఖ్యలకు సమానముగా వుండెనా ౧ సంఖ్య కరణములు. ధృవాలను హెచ్చుగావుండెనా ౨ సంఖ్య కరణములు.

తిథినక్షత్రాదులు ఏష్యముతెచ్చుక్రమము.

శ్లో॥ ఖతర్కాస్తిథినక్షత్ర పరిమాణకలాహతాః ।
తద్యోగత్యావిభక్తాశ్చే దేష్యనాడీవినాడికాః॥

అ॥ తిథిపరిమాణము ౭౨౦న్ని నక్షత్రపరిమాణము ౮౦౦న్ను యోగపరిమాణము ౮౦౦న్ను ౬౦టగుణించి తిథికివ్యక్షేత్రంకు గతిచాతనున్ను నక్షత్రముకుచంద్రగతిచాతనున్ను యోగముకు సూర్యచంద్రగతులుకూడిన గతులుచాత భాగిస్తెను లబ్ధము ఏష్యఘుటికాదులగును.

తిథితప్పను.

శ్లో॥ యద్దినస్యతుపూర్వేద్యుః పరేద్యుఘటికాయుతం ।
తదర్ధంతద్దినంనాడ్యో తిథిరుక్షస్యయోగకే ॥

అ॥ తిథికినక్షత్రమునకు, యోగమునకు, పూర్వతిథిఘడియలు అపరతిథిఘడియలుకూడి సగంచేస్తెను మధ్యతిథియొక్క ఘటికాదులు నక్షత్రయోగఘటికాదులు అగును.

విశ్రుధువాల గుణకాలు.

అశ్వని-౫౦	భరణి-౨౪	కృత్తి-౩౦	రోహి-౪౦	మృగ-౧౪	ఆర్ద్రి-౨౧
౪౦౦౦౦	౧౯౨౦౦	౨౪౦౦౦	౩౨౦౦౦	౧౧౨౦౦	౧౬౮౦౦
పున-౩౦	పుష్య-౨౦	ఆశ్లే-౩౨	మఘ-౩౦	పుబ్బ-౨౦	ఉత్త-౧౮
౨౫౦౦౦	౧౬౦౦౦	౨౫౬౦౦	౨౪౦౦౦	౧౬౦౦౦	౧౪౪౦౦
హస్త-౨౧	చిత్త-౨౦	స్వాతి-౧౪	విశాఖ-౧౪	అనూ-౧౦	జ్యేష్ఠ-౧౪
౧౬౮౦౦	౧౬౦౦౦	౧౧౨౦౦	౧౧౨౦౦	౮౦౦౦	౧౧౨౦౦
మూల-౫౬	పూ।షా-౨౪	ఉ।షా-౨౦	శ్రవ-౧౦	ధనిష్ఠ-౧౦	శత-౧౮
౪౪౮౦౦	౧౯౨౦౦	౧౬౦౦౦	౮౦౦౦	౮౦౦౦	౧౪౪౦౦
పూ।భా-౧౬	ఉ।భా-౨౪	రేవతి-౩౦			
౧౨౮౦౦	౧౯౨౦౦	౨౪౦౦౦			

విశ్రుధువాలు.

శ్లో॥ మృగక్షేస్వాతివైశాఖే జ్యేష్ఠేచైవచతుర్దశ౧౪ ।
కృత్తికామఖరేవత్యాం త్రింశద్దస్తుపునర్వసు౩౦ ।

శ్లో॥ అనూరాధాధనిష్ఠాచ శ్రవణం దశమం ౧౦ తథా ।
మూలాఘప్పున్న ౫౬ మాశ్లేషా ద్వాత్రింశ ౩౨ త్తాళ రోహిణీ ౪౦।
పూర్వాభాద్రంతు షోడశ్యాం ౧౬ అశ్వన్యాం పన్న ౫౦ మేవచ।
ఆరుద్రహ స్తనక్షత్రే ఏకవింశతి ౨౧ నాడికాః।
ఉత్తరాశతతారాచ అష్టాదశ ౧౮ మిదం శృణు।
భరణీచోత్తరాభాద్రా పూర్వాషాఢాత్రియష్టకం ౨౪।
పుష్యేపుబ్బాచచిత్రాచ ఉత్తరాషాఢవింశతిః॥ అర్ధస్పష్టం॥
విషధ్రువః ఖఖాష్టఘ్నా శశిభుక్తివిభాజితాః। నాడ్యాదికంతు
పూర్వర్క్షే యోజయేద్విషనాడికాః॥. యింకొకపద్ధతి॥
ఖాంగాచ్ఛోద్యంపూర్వరుక్షం వర్తమానోడునాసహ।
విషప్రమాణనిఘ్నంతు షష్ట్యాప్తంపూర్వతోఽపియుక్॥

అ॥ పూర్వనక్షత్రము ౬౦ట్లో శోధించి వర్తమాననక్షత్రముకూడితే నక్షత్రాద్యంతమగును. ఆనక్షత్రాద్యంతమును ఆనక్షత్రవిషప్రమాణ ఘడియలుచాత గుణించి ౬౦టభాగించివచ్చిన ఘటికాదిపూర్వనక్షత్రములో కూడేది.

శ్లో॥ షష్టిర్గతాచేద్దివసే ప్రవర్తతే అహర్గతంచేన్నిశిపూర్వవాసరే।
ఖాంగశ్చాహ స్తునగతం పూర్వస్మిన్ దివసేదివిరాత్రిత్యాజ్యం
వేదయుక్తం నిశిత్యక్తవిశేషకం। నక్షత్రాద్యంతుతిథ్యంశం
త్యాజ్యమానంభవేదిదం॥

అ॥ పూర్వనక్షత్రములో కూడిన మొత్తములో ౬౦న్ని పోయినట్టాయనా ఆదినమందు పగలున్న అహస్సుపోయినా పూర్వరాత్రింన్ని ౬౦న్ని అహఃప్రమాణమున్నపోయినట్టాయనా ఆదినంరాత్రిన్ని త్యాజ్యమగును. ౬౦న్ని అహఃప్రమాణమున్నపోకపాయనా పూర్వరోజుదినమందు త్యాజ్యం. రాత్రిత్యాజ్యములో ౪ కూడి రాత్రిప్రమాణముతీశివేస్తేను శేషత్యాజ్యమగును. నక్షత్రాద్యంతమును ౧౫టభాగిస్తేను త్యాజ్యప్రమాణమగును.

అమృతధ్రువ సాధనము.

శ్లో॥ అశ్వినీవిషధ్రువో హీనతోఽమృతధ్రువస్స్యాద్విధోర్ధ్రువ స్తు స
ర్వదార్క ౧౬ సంయుతో భవేత్।అసురేర్క ౧౬ శోధితేఖిలేషు
శేషభేషువై సంభవంతివేదబాహు ౨౪ సంయుతేషుధ్రువాః॥

అ॥ అశ్విని విషధ్రువంలో ౧౬ తీసిన అశ్వినికిఅమృతధ్రువం. మృగశిరధ్రువములో ౧౬ కూడితే అమృతధ్రువం. మూలానక్షత్రములో ౧౬ శోధించినఅమృతధ్రువముగును. కడమనక్షత్రాలకు ధ్రువాలులో ౨౪ కూడితేను అమృతధ్రువములగును.

వారత్యాజ్యం రాహుకాలము.

శ్లో॥ విధుస్సౌరిభృగుసుతజ్ఞజీవో భౌమభాస్కరాః।
త్రిపాదత్రీణివృద్ధిస్స్యాద్రాహుకాలముదాహృతం॥

అ॥ సోమవారం ౩¾ శనివారం ౭½ శుక్రవారం ౧౧¼ బుధవారం ౧౫ గురువారం ౧౮¾ మంగళవారం ౨౨½ ఆదివారం ౨౬¼। యీవారములందుయీఘడియల మీదట ౪ఘడియలు రాహుకాలత్యాజ్యము.

లగ్నత్యాజ్యము.

శ్లో॥ అజవృషభధనుః కన్యకాదౌభుజంగః। ఝషమకరకుళీరే వృ
శ్చికాంతేచరాహుః। మిథునఘటతులానాం సింహమధ్యేతు
గృధ్రః। సకలమునిమతంస్యాత్సర్వకార్యేషువర్జ్యం॥

అ॥ మేష-వృషభ-ధనుః కన్యాలగ్నములకు మొదలరఘడియ భుజంగమనేటిత్యాజ్యం. మిథున-కటక-వృశ్చిక-మకరలగ్నములకు ఆఖరునఅరఘడియ రాహుత్యాజ్యము. మిథున-కుంభ-తులా-సింహలగ్నములకు వీట్లసగభాగమున గృధ్రమనేడిత్యాజ్యము సమస్తకర్మలకుకూడదు.

ధ్రువసాధనము.

శ్లో॥ ఇష్టాపూర్వనవాంశకాదశ ౧౦ హతాత్త్ర్యాప్తాలవాద్యాధ్రువాః॥

అ॥ నక్షత్రగతపాదాలు ౧౦టగుణించి ౩టభాగిస్తే ధ్రువభాగలగును. శేషం ౬౦టగుణించి ౩టభాగిస్తేలిప్తలగును॥ ప్రత్యక్షం॥ మూలానక్షత్రతృతీయ్యపాదమునకు గతపాదాలు ౭౪న్ను ౧౦టిగుణిస్తే ౭౪౦న్ని ౩టభాగిస్తే లబ్ధం ౨౪౬-౪౦ ఇదిరాశ్యాదిచేస్తే ౩పాదధ్రువం రా౮-౬-౪౦-౦ రాబట్టేను.

రవ్యాదిగ్రహములకు నక్షత్రపాద ప్రవేశానయనము.

శ్లో॥ ధ్రువస్యహీనం ఖచరేష్యమాణం గ్రహస్యహీనం ధ్రువయాతి
సాంజ్ఞా। తయోర్విలిప్తా స్వగతిర్విభక్తా వారాద్యహార్థే
నగతైష్యయోజ్యం॥

అ॥ గ్రహము ధ్రువముకంటెతక్కువాయనా ఏష్యప్రవేశము. గ్రహముధ్రువముకంటె యెక్కువాయనాగతంగనుక ధ్రువములోగ్రహాన్నికొని గ్రహంలో ధ్రువముకొనితీసివేసి ౬౦టగుణించి లిప్తలుకూడి వారివారిస్ఫుటగతులుచాత భాగిస్తేను వారంవచ్చును. శేషం౬౦టగుణించి స్ఫుటగతిచాతభాగిస్తే ఘడియలు శేషం౬౦ట

గుణించిన గతిచాతభాగిస్తే విఘడియలు ఇవిఆహారర్థలో గతఏష్యములెరిగి సంస్కరించేది. చారప్రవేశమగును.

శ్లో॥ భాగాదిఖచరస్త్రిఘ్నా ఖవేదాప్తం ప్తస్తభాదికః।
భగతస్తుఖవేదరంఘ్నా గుణాప్తోరాశిసంజ్ఞకః॥
కార్త్తాంతికేంద్రంచంద్రస్యా ద్భారద్వాజసగోత్రిణా।
గోపాలకృష్ణసిద్ధాంతి స్ఫుటాధ్యాయోమయాకృతా॥

ఇతి బ్రంహ్మశ్రీ, మక్కపాటి. వెంకట్రమణసిద్ధాంతి సుబ్బరాయసిద్ధాంతి ప్రియశిష్య, రాళ్లభండి. గోపాలకృష్ణసిద్ధాంతి విరచితె గణరంజినీ స్ఫుటాధ్యాయ స్సమాప్తః.

కుజాదులస్ఫుట,

ప్రారంభః.

శీఘ్రములు తెలిసేక్రమం.

శ్లో॥ కుజజీవశనినాంతు రవిశ్శీఘ్రోచ్చనామకం।
జ్ఞశుక్రయోర్మధ్యరవి గ్రహౌతౌశీఘ్రసంయుతౌ॥

అ॥ కుజగురుశనులకు సూర్యుడుశీఘ్రోచ్చానున్ను శుక్రబుధులకు సూర్యుడెమధ్యగ్రహమున్ను బుధశుక్రులు శీఘ్రోచ్చలున్నుఅగును.

కేంద్ర సాధనము.

శ్లో॥ గ్రహోనశ్శీఘ్రంచలకేంద్రనామకం షడ్భాదికంచక్రవిశోధితంచ। మేషాదికేంద్రేధనజాభుజజ్యాతులాదిగేఋణత్రిభోనకోటిః॥

అ॥ గ్రహమును శీఘ్రకేంద్రములో శోధించిన చలకేంద్రమునబడును ఆకేంద్రము మేషాది౬రాసులలోగా మేషాదికేంద్రంధనభుజకేంద్రము ౬రాసులపైగా తులాదికేంద్రం యీ భుజజ్యఅని తెలిసి మాందభుజప్రకారము భుజసాధించి భుజరాశ్యాదిని ౩రాసులలోశోధిస్తే కోటియగును.

శ్లో॥ కేంద్రత్రిభాల్పేతుతదేవబాహుస్త్రిభోధికేచక్రదళాద్విశోధ్యం।
షడ్భాధికేషడ్రహితంభుజస్స్యాన్నవాధికంచేద్భగణాద్విశోధ్యం॥

అథజ్యాఖండాజీవనిర్ణయం.

శ్లో॥ జీవాస్సార్థాష్ట౮-౩౦ సప్తాంశా౭-౦।
యుగా౪-౦ లిప్తాస్థితాస్ఫుటాః॥

అ॥ కేంద్రము రాశిస్థానమునున్నావుండెనా ప్రథమజీవ౮-౩౦ కేంద్రము రాశిస్థానముఒకటివుండెనా రెండోజీవ౭-౦వున్నది. కేంద్రమురాశిస్థానం రెండువుండెనా మూడోజీవయగు ౪-౦ యీప్రకారము ఆవశ్యమైనజీవనువుంచుకునేది.

స్ఫుటజీవసాధనలక్షణం.

శ్లో॥ బిభుక్తాంశాద్విగుణ్యాంశా శ్చతుఘ్నాంశశ్చఊనితేః॥

అ॥ కేంద్రమువలన ప్రథమ జీవఅయినపుడు భాగలు యన్నిఅగుచున్నవో ఆభాగలు ౧జీవయగు ౮-౩౦లోతీసిన మానసస్ఫుటంజీవయగును. కేంద్రమువలన ౨జీవఅయినపుడు సప్తాంశాఅని౭-౦జీవయిచ్చి ద్విగుణ్యాంశశ్చఅనిరావి క్రిందిభాగలుద్విగుణించితీసివేస్తేను రెండోస్ఫుటజీవయగును. కేంద్రము ౩జీవసంభవించినకాలమందు ౩జీవయగు ౪-౦లో కేంద్రభాగలు (చతుఘ్నాంశశ్చఊనితైః) అని క్రిందిభాగాదులటగుణించి ౪-౦లో౧పుచ్చుకొని ౩-౬౦పెట్టుకొని దీనియందుతీసిన స్ఫుటజీవయగును. భుజకోట్లును జీవలుసాధించేది.

భుజజ్యాకోటిజ్యాసాధనం.

శ్లో॥ జీవలిప్తవిలిప్తఘ్నాం భాగలిప్తచతుష్ప్రతిం।
మధ్యోజ్యం షష్టి౬౦షష్ట్యాప్తం షష్ట్యాప్తంక్రమశోన్వితం॥

అ॥ భుజకుగాని కోటికిగాని ఇష్టజీవనుసాధించి, కేంద్రముయొక్క భుజకోట్లనుసాధించుకొని భుజకోటులరాశిస్థానమువలన జీవచేసుకొని జీవభాగలిప్తవిలిప్తలను కోటిభాగలిప్తవిలిప్తలను చతుష్ప్రతిన్యాయానపెట్టుకొని వారివారి భాగలిప్తలచాతగుణించి ౬౦టభాగించిపైనకూడి మధ్యయుతంచేసి ౬౦టభాగించి భాగస్థానములోకూడి ౬౦టభాగించి రాసిస్థానమందున్న సంఖ్యయందుకూడేది.

శ్లో॥ రాశిస్థానంచశూన్యంచ్చే చ్ఛూన్యమేవవినిక్షిపేత్।
రాశిరేకంత్రిభిరుక్తం ద్వౌరాశౌపంచభిర్యుతౌ॥

అ॥ భుజరాశ్యాదిగాని. కోటిరాశ్యాదిగాని సున్నాఅయినకాలమందు వచ్చినఫలములోనే సున్నాకూడేది. రాశిరేకంత్రిభిర్యుక్తమని రాశిస్థానమందు ౧వుండెనా వకటిన్ని౩న్నుకూడితె నాల్గుఅయును. ఆనాల్గున్నుఫలమున్నువెరశిచేసుకునేది. (ద్వౌరాశౌపంచభిర్యుతం) అని రాశిస్థానమందు ౨వున్నప్పుడు ౫కూడగా యేడగును, యీ ౭న్ను రాశిస్థానసంఖ్యయందుకూడినదిఫలమున్ను మొత్తమగును.

అథ ప్రక్షేపకము.

శ్లో॥ అథప్రక్షేపకంవక్ష్యే వికలాలిప్తసంయుతం।
కలాంశభాగసంయుక్తం రాశిభాగసమన్వితం।
సర్వంషష్ట్యావిభాగేన బుద్ధిమాంద్యవిచక్షణః॥

అ॥ రాశిని భాగలలోకూడేది భాగలనులిప్తలలోకూడేది లిప్తలనువిలిప్తలలోకూడి ౬౦ంటయెత్తివేస్తేను భుజజ్యకోటిజ్యలు అగును.

అథకుజాదినాం భుజాఫలసాధనార్థం మధ్యభేదము.

శ్లో॥ కుజమాందస్ఫుటభేదా షష్టి౬౦భాజితకర్ణయోః।
బుధస్యసర్వదారూప లోచనం౨౧శీఘ్రకర్ణయోః।
గురుమాందస్ఫుటభేదో యుగవేద౪౪హృతాఃఫలం।
వ్యాసోశుక్రస్యరుద్రాంశాః౧౧ శీఘ్రకర్ణముదాహృతం।
శనిమాందస్ఫుటభేదో షోడశా౧౬భాజితాత్ఫలం।
లిప్తాదిభుజకోటిజ్యే సంస్కారేస్ఫుటకర్ణయోః॥

అ॥ కుజుని మాందస్ఫుటభేదమును ౬౦టభాగించగా లబ్ధం. లిప్తవిలిప్తలు కుజశీఘ్రకర్ణయగును. బుధుని౨౧ శీఘ్రకర్ణబృహస్పతికి మాందస్ఫుటభేదమును ౪౪టభాగించిన లబ్ధలిప్తాదిగురుశీఘ్రభేదం. శుక్రునకు౧౧లిప్తలుశీఘ్రభేదం. శనికి మాందస్ఫుటభేదము ౧౬టభాగించగా లిప్తాదిశనిశీఘ్రభేదమగును. యీశీఘ్రభేదములలోను భుజజ్యకోటిజ్య సంస్కారములుచేసిన స్ఫుటశీఘ్రభేదములు.

శీఘ్రభేదానాం స్ఫుటీకరణము.

శ్లో॥ ఏతేకుజాదీనాంబాహు జాద్వ్యంశయుతాస్సర్వే।
కోటిజ్యాభిస్సహితా వియుతాస్తే స్ఫుటతరాఇమేచ్ఛేదాః॥

అ॥ కుజాది పంచగ్రహములకు భుజను రెండింటభాగించి భేదంలోకూడేది. కోటిజ్యను కూడడముగాని తీసివెయ్యడముగానిచేస్తే స్ఫుటభేదమగును॥

కోటిజ్యాసంస్కారము.

శ్లో॥ ధనకోటిజ్యాచేద్యుతమృణ కోటియదీహవియుతంస్యాత్।
ధనరుణాఖ్యానిశంజ్ఞేయం కేంద్రాదోజయుగ్మసంస్థాశ్చ।
కుజబాహుజ్యాష్టాంశ యుతాఇమేస్ఫుటచ్ఛేదాః॥

అ॥ కోటిజ్యను కేంద్రము ౩రాసులలో గాధనకోటి. ౩పైన౬టివరకు రుణకోటి. ౬టికిపైన౯టివరకురుణకోటి. ౯టికిపైన౧౨రాసులవరకు ధనకోటి. ధనకోటి

అయిన భేదంలోకూడేది. రుణకోటిఅయిన భేదంలోశోధిస్తే స్ఫుటశీఘ్రభేదమగును. కుజునికిమాత్రం భుజాఫలం౮టభాగించగా లిప్తాదికూడేది. స్ఫుటభేదమగును.

శీఘ్రభుజాఫల సంస్కారం.

శ్లో॥ లిప్తీకృతబాహుజ్యా స్ఫుటశీఘ్రభేదభాజేతేఫలం।
భాగాద్యంధనమృణమేష తులాదిస్థితానకేంద్రాచ్ఛని॥

అ॥ భుజజ్యభాగాదిని ౬౦ట గుణించి లిప్తలుకూడి తిరుగా ౬౦టగుణించి విలిప్తలుకూడి భేదం ౬౦టగుణించి విలిప్తలుకూడిన శీఘ్రభేదంచాతను భాగించగావచ్చినభాగాదిఫలం భుజాఫలమగును. ఆభుజాఫలము శీఘ్రకేంద్రము మేషాది అయినా మాందసంస్కారగ్రహములో కూడేది తులాదికేంద్రమాయనా మాందసంస్కారగ్రహములో శోధించేది. స్ఫుటమగును.

కుజాదీనాం శీఘ్రస్ఫుటగతిసాధనం.

శ్లో॥ వ్యాసంశీఘ్రఫలాంశార్క౧౨ భాగోనంగ్రహశీఘ్రయోః।
గత్యంతరఘ్నాచ్ఛేదాప్తం త్యక్త్వాశీఘ్రగతేగతిః।
యద్ధాఫలమనల్పంచె వక్రభుక్తిర్విపర్యయాత్॥

అ॥ శీఘ్రభుజాఫలం ౧౨టిపాలుగొన్నలబ్ధం మధ్యవ్యాసలోశోధించి తవు శీఘ్రగతిలోను మందస్ఫుటగతితీసిన కేంద్రగతియగును. శీఘ్రాకర్ణఫలంతీసినవ్యాసంచాతను చతుష్పరితిన్యాయానగుణించి తమతమ శీఘ్రభేదంచాత పాలుగొన్నలబ్ధం శీఘ్రగతిలోశోధిస్తేను స్ఫుటగతిఅవును. అటుగాకఫలంశీఘ్రగతికంటె అధికమాయనా ఆఫలంలో శీఘ్రగతితీస్తేను అదివక్రగతియగును.

క్రాంతిసాధనము.

శ్లో॥ భుజజ్యాశాస్త్రతురగ౭౬ భాజితాలబ్ధమేనచ।
త్రిణ్యబ్ధియుగ౪౪౩హేనంతు జ్యాభక్తాంశాదిక్రాంతిషు॥

అ॥ భుజజ్యను ౭౬టిచాతభాగించినలబ్ధం. ౪౪౩ట్లోతీసివెయ్యగామిగిలిన శేషంచాతను భుజజ్యభాగిస్తేను అంశాదిక్రాంతియగును.

విక్షేపసాధనము.

శ్లో॥ భుజజ్యాలోచనరూప శూన్యేందు౧౦౧౨ భాజితాత్ఫలం।
లబ్ధమష్టాగ్ని౩౮ శోధ్యంచ భుజహృత్కలవిక్షేపం॥

అ॥ మాందభుజజ్య ౧౦౧౨టిచాతభాగించగా వచ్చినలబ్ధం ౩౮ట్లో తీసివేయగా మిగిలినశేషంచాతను భుజజ్యనుభాగించగా వచ్చినలిప్తాదిచంద్రాదులకు విక్షేపమగును.

అ॥ కుజాదులస్ఫుటగతిసాధనం స్ఫుటాధ్యాయం చెప్పినప్రకారం వచ్చును.

శ్లో॥ కోటిభాగాదిరామేందు భక్తాభాగాదిజంఫలం॥

అని రెండుశ్లోకములుచాతను స్ఫుటగతిసాధనము చెప్పియున్నాను, ఆప్రకారము యిక్కడ చేసుకొనవలయును. కుజాదులమాంద శీఘ్రసంస్కారముల రెంటిచాత నుస్ఫుటమగుచున్నారు.

శ్లో॥ తారాగ్రహార్కయోశ్శీఘ్ర శీఘ్రోచ్చమితరేగ్రహాః॥

అ॥ కుజగురుశనులకు సూర్యుడుశీఘ్రోచ్చ. బుధశుక్రునకుసూర్యుడు గ్రహంతమరె శీఘ్రోచ్చం॥

పూర్వమర్యాదను భుజకోట్లుఎరిగి సాధించుకొనుటకుముందు మందోచ్చలు తెలుపుచున్నాను.

శ్లో॥ నవరవయః౧౨౯ ఖరాకృతయః౨౨౦ ఖనగభువః౧౭౦ అసీ
తిః౮౦ అభ్రభజిగాః ౨౪౦॥

అ॥ ౪౪-౯-౦-౦ బు౭-౧౦-౦-౦ గు౫-౨౦-౦-౦ శు౨-౨౦-౦-౦ శ౮-౦-౦-౦ లోగడ కుజాదులస్ఫుటములోజీవఇచ్చి స్ఫుటములోచెప్పినప్రకారం ఇక్కడమాంద స్ఫుటము చేస్తున్నాను. పూర్వము చెప్పినప్రకారం. భుజకోట్లు సాధించుకునేది.

కుజజీవశనులకు వ్యాసాంశసాధనం.

శ్లో॥ కుజజీవశనిఖేదా యుగైరగ్ని౩ నగతాహతాః । తిథి౧౫ శై
లతుర్ఖ౭ వ్యాసామూర్చనే౨-౦ శా.౧౧జ్ఞశుక్రయోః ॥

కుజాదులకు మధ్యభేదాలు.

శ్లో॥ శరవేదాః౪౫ఖఖేందవః౧౦౦ ద్వ్యంకా౯౨ఖదంతా౩౨౦
ఛేదాస్స్యుః త్రిరసా౬౩భేదాస్స్యుః కోటిసంస్కృతాః ॥

అ॥ కు౪౫ బు౧౦౦ గు౯౨ శు౩౨౦ శ౬౩ యీప్రకారగము కుజాదులభేదాలలో వారివారి మందకోటిజ్యార్ధము ధనమైనకూడెది రుణమైంతీస్తేను కుజాదులకు మాందస్ఫుటభేదాలు. సూర్యచంద్రులవలెనే మాందకర్మ కుజాదులకుచేస్తే మంద స్ఫుటగతులున్నఅగును.

కుజజీవశనులకు వ్యాసాలసాధనం.

శ్లో॥ కుజజీవశనిఛేధా యుగాగ్నినగతాహతాః॥

అ॥ అని కుజజీవశనిభేదాయుగాగ్నన్న౩నగతా౭హతాఃఅని కుజునికి ౪టు గురుశుక్రు౩టశనికి౭టు వారివారిమాందస్ఫుటభేదాలగుణించి తిథి౧౫శైల౭తుర్ఖ౭వ్యాసాఃఅని కుజునికి౧౫టను గురువుకు౭టను శనినీ౭టనుభాగించవలెను. మూర్చనాః౧౧శా౧౧ జ్ఞశుక్రయోఃఅని బు౨౧శు౧౧.

అ॥ కుజజీవశనులకు వారివారి మందకోట్యర్ధ సంస్కృతభేదాలు అంగాగ కునికి౪టను గురువుకు౩టను శనికి౭టనుగుణించి కుజునికి౧౫టను గురువుకు౭టను శనికి౭టు పాలుగొన్నలబ్ధాలు వారివారివ్యాసాలగును. బు౨౧శు౧౧ ఇవివ్యాసాలు.

శ్లో॥ తద్దోస్త్రిత్ర్యంశయుతాశీఘ్ర చేదాఃకోట్యర్ధసంస్కృతాః॥

అ॥ మాందస్ఫుటగ్రహములో తమతమ శీఘ్రోచ్చలుతీసి, కేంద్రమెరిగి భుజకోట్లుసాధించి భుజజ్యాకోటిజ్యాలు తెచ్చుకొని వారివారిభుజజ్యను ౩టు పాలుగొనగా వచ్చినలబ్ధం వారివారివ్యాసాలలోకూడి తమతమకోటిజ్యను అంతానుధనమైతెకూడి రుణమైతేశోధిస్తేను వారివారిశీఘ్రభేదాలు అవును. (2) శీఘ్రభుజజ్యనుపూర్వమర్యాదను శీఘ్రఛేదాన పాలుగొనగావచ్చిన శీఘ్రభుజాఫలమవును. అది ధనరుణాలుమెరిగి మాందసంస్కారగ్రహములో సంస్కరిస్తేస్ఫుటమగును.

స్ఫుటగతిసాధనము.

శ్లో॥ వ్యాసంశీఘ్రఫలాంశార్క౧౨ భాగోనం గ్రహశీఘ్రయోః ।
గత్యంతరఘ్నాఛేదాప్తం త్యక్త్వాశీఘ్రగతేర్గతిః ॥

అ॥ శీఘ్రభుజాఫలము ౧౨టు పాలుగొనగా వచ్చినలబ్ధంతమతమ వ్యాసాలలోతీసి తమతమశీఘ్రగతిలోను మందసంస్కారగతితీసి దానినిశీఘ్రఫలం ౧౨టు పాలుగొన్నలబ్ధంతీసిన వ్యాసంచాత చతుష్పరిత్న్యాయానగుణించి మధ్యయుతం చేసిమానమెక్కించి తమతమ శీఘ్రంఛేదంచాతను పాలుగొన్నలబ్ధం తమశీఘ్రోచ్చగతిలోతీసివేస్తేను స్ఫుటగతియగును. ఫలం శీఘ్రగతికంటె అధికమాయనా ఆఫలంలో శీఘ్రగతితీస్తేను ఆదివక్రగతియగును. దీనికి అంతరంకలను గనుక మరి వకవిధముగా స్ఫుటగతిని సాధించుచున్నాము.

శ్లో॥ మందగత్యూనితాశ్శీఘ్ర భుక్త్వావ్యాసహతాహృతాః ।
శీఘ్రఛేదేనతల్లబ్ధం ఫలంభాగోద్యదళాహతా ।
చతుష్నంచనఖైరాప్తం త్యక్త్వాశీఘ్రగతేర్గతిః ।
యదాఫలమనల్పంచే ర్వక్రభుక్తిర్విపర్యయాత్ ॥

అ॥ మందస్ఫుటగతిని తమతమశీఘ్రగతిలోతీసి తమవ్యాసానగుణించి శీఘ్రఛేదంచాతను పాలుగొనగావచ్చినలబ్ధం శీఘ్రభుజాఫలం రాశ్యాదిచేసిజీవకువలెనె భోగ్యఖండంస్ఫుటంచేసి యీభోగ్యఖండంచాతను మనుపటిఫలం చతుష్పరిత

న్యాయానగుణించి మధ్యయుతంచేసిమానమెక్కించి ఆదిమీదకూడి అది ౪టగుణించి ౧౨టపాలుగొన్నలబ్ధం లిప్తాదిఫలం శీఘ్రగతిలోతీసివేసిన స్ఫుటగతియగును. యిపుడుఫలమధికమై శీఘ్రగతిలోపోకపాయెనా ఫలంలోశీఘ్రగతి శోధిస్తేను వక్రగతియగును.

శుక్రశనిస్ఫుటములు ప్రత్యక్షం.

గ్రహంమధ్యరవి ౪-౮-౩౨-౦ శీఘ్రోచ్ఛ శుక్రుడు ౧౧-౮-౫౦-౯ మాందోచ్ఛ౨-౨౦-౦-౦ మందకేంద్రం ౧-౧౮-౩౨-౦ భుజజ్య౫-౫౭ కోటిజ్య౫-౨౮ ధనం గనుకఅర్ధించి మందచేదంలో ధనరుణములుగు త్రైరిగి సంస్కరిస్తేను కోట్యర్థసంస్కృతచేదం ౩౨-౪౪ పూర్వమర్యాదను. యీచేదాన పాలుగొన్నలబ్ధం రుణభుజాఫలము౧-౬-౩౩ ఇదితీసిన మందస్ఫుట శుక్రుడు౪-౬-౨౫-౨౮ శుక్రునికిరవి గ్రహంగనుక రవిగతి౫౯-౭న్ని కోటిజ్యచాతగుణించి మందచేధంచాతపాలుగొన్న లబ్ధము ౦-౫౯న్నిధనకోటి గనుకరుణమనితీసిన మాందస్ఫుటగతి౫౮-౯ మాందస్ఫుట శుక్రునిలోను శీఘ్రోచ్ఛతీసిన శీఘ్రకేంద్రము ౪-౨౫-౩౭-౧౭ దీనికి భుజజ్య ౪-౧౨ రూకోటి జ్య౮-౦ వ్యాసం౧౧ భుజజ్యను౩ట పాలుగొన్నలబ్ధం౧-౨౪ ఇది వ్యాసంలో కూడిన౧౨-౨౪ ఇందులో రుణకోటి గనుక కోటిజ్యనుశోధించిన శీఘ్రచేధం౫-౨౪ భుజజ్యనుయీచేదాన పాలుగొన్నలబ్ధం భుజాఫలరాశ్యాది ౧-౧౬-౫౧-౧౦ ఇదితీసినశీఘ్రస్ఫుటశుక్రః ౨-౧౯-౩౪-౧౮ శీఘ్రగతి౯౬-౭ మందస్ఫుటగతితీసిన కేంద్రగతి౩౮-౫౯ ఇది శుక్రమధ్యవ్యాసాన ౧౧టగుణించి శీఘ్రచేదాన పాలుగొన్నలబ్ధం౮౫-౩౪ శీఘ్రఫలరాశ్యాది ౧-౧౬-౫౧-౧౦ ఇదిరాశిస్థానం ౧టి గనుక స్ఫుటఖండం౩-౧౩ ఇందుచాత౮౫-౩౪న్ను చతుష్ప్రితిన్యాయానగుణించి మధ్యయుతంచేసి మానమెక్కించి మీదకూడిఅది౪టగుణించి ౧౮టపాలుగొన్నలబ్ధం ౫౮-౧౦ ఇదిశీఘ్రగతి ౯౬-౭లోతీసిన స్ఫుటగతి౩౭-౫౭న్ని అయను.

శనిస్ఫుటం॥ శని౨-౦-౪౯-౪౯ శీఘ్రం౪-౮-౩౨-౦ మాందం౭-౦-౦-౦ మందకేంద్రం ౬-౦-౪౯-౪౯ ధనభుజజ్యం౦-౨ రుణకోటిజ్య౭-౨ కోట్యర్ధసంస్కృత చేధం ౫౭-౫౬ ధనభుజాఫలము ౦-౨-౨ మందస్ఫుటశని ౨-౦-౫౬-౫౬ రుణకోటిఫలం ౦-౧౬మాందస్ఫుటగతి౨-౧౬మందచేనం౫౭-౫౬న్ను ౮టగుణించి ౬టపాలుగొన్న వ్యాసం౬౭-౪౫శీఘ్రకేంద్రము ౯-౨౩-౨౪-౫౬న్ను ధనభుజజ్య ౨-౩౧ ధనకోటిజ్య౩-౧౩ శీఘ్రచేధం౮౪-౨౭ భుజాఫలం౬-౩-౧౩ స్ఫుటశని ౨-౨-౦-౯ గత్యంతర కేంద్రగతి ౫౬-౫౨ ఇది మధ్యవ్యాసంచాతగుణించి శీఘ్రచేదంచాత పాలుగొన్న

లబ్ధము ౫౨-౨౭ ఇది శీఘ్రభుజాఫలం రాశ్యాదిగానుచేసి సాధించిన స్ఫుటఖండం ౯-౨౪ట గుణించి మానమెక్కించి తిరుగా ౪ట గుణించి ౧౮ట పాలుగొన్న లబ్ధం లిప్తాదిఫలము ౫౪-౮ ఇదిశీఘ్రగతిలోతీసిన స్ఫుటగతి ౫-౧ ఇదేక్రమము.

ఇంకొకవిధాయకముగా స్ఫుటము శీఘ్రమాందపదకములవలన స్ఫుటమున్ను కేంద్రసాధనము జేయు క్రమముచెప్పుచున్నాను.

లఘూపాయస్ఫుటం.

శ్లో॥ గ్రహంమృదూచ్చాద్ధ ధనంచలోచ్చా త్సక్త్వావశేషం కిధయం త్రికేంద్రం । షడ్భాధికె చక్రదళేవిహీనె త్రిభోధికెచక్రదళాచ్యుతస్యాత్ । మాందోభుజశ్శీఘ్రభుజస్తుకేంద్రెషడ్భాధికెమండలతచ్యుతస్యాత్ ॥

అ॥ గ్రహమును మందోచ్చలోకాని శీఘ్రోచ్చలోకాని తీసిన కేంద్రమగును అది మాందకేంద్రమాయనా ౩ రాసులలోగా అదేభుజ౩కిపైన ౬రాసులలో శోధించినది భుజ౬కిపైన ౯ రాసులవరకు ౬రాసులు తీసివేసినదిభుజ ౯కిపైన ౧౨ రాసులలోతీసివేసిన మాందభుజయగును. శీఘ్రముకు ౬రాసులలోగా అదేభుజ ౬ రాసులకుపైన ౧౨రాసులలోతీసినది శీఘ్రభుజయగును.

మాందశీఘ్రపదకసాధనం.

శ్లో॥ తద్బాహుభాగాః పవనైః ౫ ర్విభక్తా మాందేచశీఘ్రేచ ఫలం పదస్యాత్ । శిష్టంతదేష్యాంత్తరనిఘ్నమర్ధైః ౬౦ విభాజ్య యేదాప్తఫలంక్రమేణ । గతేపదేస్మిన్ స్వమృణంవిదధ్యాద్గమ్యేపదేతత్పదకాధికోనే॥

అ॥ మాందశీఘ్రభుజలను భాగలుచేసి ౫టభాగించినలబ్ధం. మాందశీఘ్రపదకములగును శేషమును, లిప్తలను, పదకాంతరంచాతగుణించి ౬౦టభాగించగావచ్చిన ఫలము పతకమందు ధనాంతరమైతేకూడేది. రుణాంతరమైతెతీసిన స్ఫుటపతకమగును అదేభుజాఫలమని తెలిసేది.

భుజాఫల సంస్కారం.

శ్లో॥ కలాదికంబాహుఫలంసమేతంమృదూద్భవంశైఘ్రసమన్వితంచ। క్రమేణకుర్యాద్గగనేచరేషు మేషాదికేంద్రెస్వమృణంతులాదౌ ॥

ఆ॥ భుజాఫలములిప్తలు గనుక ౬౦టభాగించి భాగాదిఫలం శీఘ్రమాంద సంస్కారగ్రహములయందు మేషాదికేంద్రమూయనా ధనమనికూడేది. తులాదికేంద్రమాయనా ఋణమనితీసివేసేది.

ఇతరులకు అందరికిరవిభుజాఫల సంస్కారంచేసి స్ఫుటంచాయవలయును.

శ్లో॥ భుజాఫలకలాభానో ర్భాజితాశ్శైలలోచనైః।
ఫలంకలాసుమధ్యేందో సంస్కుర్యాతి గ్రహస్త్రివత్॥

అ॥ యీప్రకారము సూర్యచంద్రులకు మాందసంస్కారమువలన స్ఫుటగ్రహములగుదురు.

కుజాదులస్ఫుటం.

శ్లో॥ కుజాదికానాంతుపరిస్ఫుటత్వం మధ్యేవిధాయాసుఫలార్థమాదౌ । తత్రైవమాందస్యఫలస్యచార్ధం మధ్యేపునర్మాందఫలంసమస్తం । శైఘ్రంఫలంసర్వ మిహైవకుర్యా దేవం కృతేతేఖచరాస్ఫుటాస్స్యుః ॥

తా॥ కుజాదిపంచగ్రహములకు శీఘ్రఫలార్థసంస్కారం మొదటనున్న మాందార్థసంస్కారము ౨ పర్యాయమున్న ౩ పర్యాయం మాందఫలం యావత్తున్న మధ్యగ్రహమందు సంస్కరించి ౪ శీఘ్రసంస్కారము సంస్కరించితే కుజాదులు స్ఫుటమగుదురు.

మాందగతి సాధనము.

శ్లో॥ మధ్యేగతిస్తత్పద కాంతరఘ్నో । శరైశ్శిర్విభక్తా వికలాః ఫలంతత్ । స్వర్ణంగతౌకర్కిమృగాదికేంద్రే। కుర్యాదియం మందగతిప్రదిష్టాత్ ॥

అ॥ మందస్ఫుటముకు మధ్యగతులు పదకాంతరముచాత గుణించి ౫-ట భాగించగా వచ్చిన లబ్ధము ఫలం కటకాదికేంద్రమైతె గతిలోకూడేది మకరాదికేంద్రమయితే మధ్యగతిలో తీశిన స్ఫుటగతియగును.

కుజాదుల శీఘ్రగతిసాధనం.

శ్లో॥ స్వమందగత్యాసుచలోచ్చభుక్తిం । తాంతద్విధః కేంద్రగతిం వదంతి స్తైషాంగతైష్యాంత్తర నిఘ్నమర్థై ౫ ర్విభాజనోదా ప్తఫలంవిలిప్తాః కుర్యాద్ధనర్ణం నిజమందభుక్తౌ। ద్గంమ్యోపదేతత్పదకాధికోనే స్ఫుటాగతిస్యాదధికేతుశోధ్యా। తదంతరంవక్రగతిప్రదిష్టాః ॥

ఆ॥ మాంధస్ఫుటగతిని శీఘ్రోచ్చగతిలో శోధించిన కేంద్రగతియగును ఆ కేంద్రగతి శీఘ్రపదకాంతరంచాత గుణించి ౫-ట భాగించగా వచ్చినలిప్తాది మాందస్ఫుటగతియందు ధనాంతరమైతే ధనమున్న ఋణాంతరమైతే ఋణమున్న చేశిన స్ఫుటగతి యగును ఫలంలో శీఘ్రగతిపోయిన వక్రగతియని యెరుంగుము.

రవిమాంద పదకాలు.	చంద్రమాంద పదకాలు.	కుజమాంద పదకాలు.
౧ - ౧౨ - అ - ౧౧	౧. ౨౭ - అ - ౨౬	౧. ౬౧ - అ - ౬౧
౨ - ౨౩ - అ - ౧౧	౨. ౫౩ - అ - ౨౬	౨. ౧౨౩ - అ - ౬౦
౩ - ౩౪ - అ - ౧౧	౩. ౭౯ - అ - ౨౫	౩. ౧౮౩ - అ - ౫౮
౪ - ౪౫ - అ - ౧౧	౪. ౧౦౪ - అ - ౨౪	౪. ౨౪౧ - అ - ౫౭
౫ - ౫౬ - అ - ౧౦	౫. ౧౨౮ - అ - ౨౪	౫. ౨౯౮ - అ - ౫౩
౬ - ౬౬ - అ - ౧౦	౬. ౧౫౨ - అ - ౨౧	౬. ౩౫౧ - అ - ౫౩
౭ - ౭౬ - అ - ౯	౭. ౧౭౪ - అ - ౨౧	౭. ౪౦౨ - అ - ౪౭
౮ - ౮౫ - అ - ౮	౮. ౧౯౫ - అ - ౧౯	౮. ౪౪౯ - అ - ౪౫
౯ - ౯౩ - అ - ౭	౯. ౨౧౪ - అ - ౧౮	౯. ౪౯౪ - అ - ౪౦
౧౦ - ౧౦౦ - అ - ౭	౧౧. ౨౩౨ - అ - ౧౬	౧౦. ౫౩౪ - అ - ౩౬
౧౧ - ౧౦౭ - అ - ౬	౧౧. ౨౪౮ - అ - ౧౪	౧౧. ౫౭౦ - అ - ౩౨
౧౨ - ౧౧౩ - అ - ౫	౧౨. ౨౬౨ - అ - ౧౨	౧౨. ౬౦౨ - అ - ౨౭
౧౩ - ౧౧౮ - అ - ౫	౧౩. ౨౭౪ - అ - ౧౦	౧౩. ౬౨౯ - అ - ౨౨
౧౪ - ౧౨౩ - అ - ౩	౧౪. ౨౮౪ - అ - ౮	౧౪. ౬౫౧ - అ - ౧౮
౧౫ - ౧౨౬ - అ - ౨	౧౫. ౨౯౨ - అ - ౬	౧౫. ౬౬౯ - అ - ౧౨
౧౬ - ౧౨౮ - అ - ౨	౧౬. ౨౯౮ - అ - ౫	౧౬. ౬౮౧ - అ - ౮
౧౭ - ౧౩౦ - అ - ౧	౧౭. ౩౦౧ - అ - ౨	౧౭. ౬౮౯ - అ - ౩
౧౮ - ౧౩౧ - అ - ౦	౧౮. ౩౦౩ - అ - ౦	౧౮. ౬౯౨ - అ - ౦

రవి చంద్ర కుజమాంద పదకాలు సంపూర్ణం.

కుజశీఘ్ర పదకములు.

౧- ౧౧౮-అ-౧౧౮
౨- ౨౩౬-అ-౧౧౮
౩- ౩౫౪-అ-౧౧౭
౪- ౪౭౧-అ-౧౧౭
౫- ౫౮౦-అ-౧౧౬
౬- ౭౦౪-అ-౧౧౫
౭- ౮౧౯-అ-౧౧౪
౮- ౯౩౩-అ-౧౧౩
౯-౧౦౪౬-అ-౧౧౧
౧౦-౧౧౫౭-అ-౧౧౧
౧౧-౧౨౬౮-అ-౧౦౮
౧౨-౧౩౭౬-అ-౧౦౬
౧౩-౧౪౮౨-అ-౧౦౩
౧౪-౧౫౮౫-అ-౧౦౨
౧౫-౧౬౮౭-అ- ౯౬
౧౬-౧౭౮౩-అ- ౯౫
౧౭-౧౮౭౯-అ- ౮౫
౧౮-౧౯౬౮-అ- ౯౧
౧౯-౨౦౫౪-అ- ౮౦
౨౦-౨౧౩౪-అ- ౭౪
౨౧-౨౨౦౮-అ- ౬౪
౨౨-౨౨౭౨-అ- ౫౬
౨౩-౨౩౨౮-అ- ౪౬
౨౪-౨౩౭౪-అ- ౨౯
౨౫-౨౪౦౩- అ- ౧౧
౨౬-౨౪౧౬-రు- ౭
౨౭-౨౪౦౯-రు- ౩౬
౨౮-౨౩౭౩-రు- ౭౦
౨౯-౨౩౦౩-రు-౧౧౨
౩౦-౨౧౯౧-రు-౧౭౧
౩౧-౨౦౨౦-రు-౨౩౮
౩౨-౧౭౮౨-రు-౩౧౭
౩౩-౧౪౬౫-రు-౪౧౭
౩౪-౧౦౪౮-రు-౪౯౬
౩౫ ౫౫౨-రు-౫౫౨
౩౬- ౦-రు- ౦

బుధమాంద పదకములు.

౧- ౨౫-అ- ౨౪
౨- ౪౯-అ- ౨౪
౩- ౭౩-అ- ౨౩
౪- ౯౬-అ- ౨౨
౫- ౧౧౮-అ- ౨౧
౬- ౧౩౯-అ- ౧౯
౭- ౧౫౮-అ- ౧౮
౮- ౧౭౬-అ- ౧౭
౯- ౧౯౩-అ- ౧౫
౧౦- ౨౦౮-అ- ౧౪
౧౧- ౨౨౨-అ- ౧౨
౧౨- ౨౩౪-అ- ౧౦
౧౩- ౨౪౪-అ- ౮
౧౪- ౨౫౨-అ- ౭
౧౫- ౨౫౯-అ- ౫
౧౬- ౨౬౪-అ- ౩
౧౭- ౨౬౭-అ- ౧
౧౮- ౨౬౮-అ- ౦

బుధశీఘ్ర పదకములు.

౧- ౮౧-అ- ౮౦
౨- ౧౬౧-అ- ౮౦
౩- ౨౪౧-అ- ౮౦
౪- ౩౨౧-అ- ౭౮
౫- ౩౯౯-అ- ౭౭
౬- ౪౭౬-అ- ౭౬
౭- ౫౫౨-అ- ౭౫
౮- ౬౨౭-అ- ౭౨
౯- ౬౯౯-అ- ౭౦
౧౦- ౭౬౯-అ- ౬౮
౧౧- ౮౩౭-అ- ౬౫
౧౨- ౯౦౨-అ- ౬౨
౧౩- ౯౬౪-అ- ౫౮
౧౪-౧౦౨౨-అ- ౫౪
౧౫-౧౦౭౬-అ- ౪౯
౧౬-౧౧౨౫-అ- ౪౫
౧౭-౧౧౭౦-అ- ౩౯
౧౮-౧౨౦౯-అ- ౩౨
౧౯-౧౨౪౧-అ- ౨౫
౨౦-౧౨౬౬-అ- ౧౮
౨౧-౧౨౮౪-అ- ౭
౨౨-౧౨౯౧-రు- ౧
౨౩-౧౨౯౦-రు- ౧౨
౨౪-౧౨౭౮-రు- ౨౬
౨౫-౧౨౫౨-రు- ౩౮
౨౬-౧౨౧౪-రు- ౫౩
౨౭-౧౧౬౧-రు- ౬౯
౨౮-౧౦౯౨-రు- ౮౪
౨౯-౧౦౦౮-రు- ౧౦౧
౩౦- ౯౦౭-రు- ౧౧౯
౩౧- ౭౮౮-రు- ౧౩౪
౩౨- ౬౫౪-రు-౧౪౮
౩౩- ౫౦౬-రు- ౧౬౧
౩౪- ౩౪౫-రు- ౧౭౦
౩౫- ౧౭౫-రు- ౧౭౫
౩౬- ౦-రు- ౦

... ...

గురుమాంద పదకములు

౧- ౨౭-అ-౨౭
౨- ౫౪-అ-౨౭
౩- ౮౧-అ-౨౬
౪-౧౦౭-అ-౨౪
౫-౧౩౧-అ-౨౪
౬-౧౫౫-అ-౨౨
౭-౧౭౭-అ-౨౧
౮-౧౯౮ అ-౨౦
౯-౨౧౮-అ-౧౮
౧౦-౨౩౬-అ-౧౬
౧౧-౨౫౨-అ-౧౪
౧౨-౨౬౬-అ-౧౨
౧౩-౨౭౮-అ-౧౦
౧౪-౨౮౮-అ- ౮
౧౫-౨౯౬-అ- ౫
౧౬-౩౦౧-అ- ౪
౧౭-౩౦౫-అ- ౧
౧౮-౩౦౬-అ- ౦

గురుశీఘ్ర పదకములు.

౧- ౪౯-అ-౪౯
౨- ౯౮-అ-౪౮
౩-౧౪౬-అ-౪౮
౪-౧౯౪-అ-౪౮
౫-౨౪౨-అ-౪౭
౬-౨౮౯-అ-౪౫
౭-౩౩౪-అ-౪౪
౮-౩౭౮-అ-౩౪
౯-౪౨౧-అ-౪౦
౧౦-౪౬౧-అ ౩౮
౧౧-౪౯౯-అ-౩౬
౧౨-౫౩౫-అ-౩౩
౧౩-౫౬౮-అ-౩౦
౧౪-౫౯౮-అ-౨౬
౧౫-౬౨౪-అ-౨౨
౧౬-౬౪౬-అ-౧౮
౧౭-౬౬౪-అ-౧౪
౧౮-౬౭౮-అ- ౯
౧౯-౬౮౭-అ- ౪
౨౦-౬౯౧ రు- ౧
౨౧-౬౯౦-రు- ౭
౨౨-౬౮౩-రు-౧౩
౨౩-౬౭౦-రు-౧౯
౨౪-౬౫౧-రు-౨౬
౨౫-౬౨౫-రు-౩౧
౨౬-౫౯౪-రు-౩౮
౨౭-౫౫౬-రు-౪౪
౨౮-౫౧౨-రు-౫౦
౨౯-౪౬౨-రు-౫౫
౩౦-౪౦౭-రు-౬౧
౩౧-౩౪౬-రు-౬౪
౩౨-౨౮౨-రు-౬౭
౩౩-౨౧౫-రు-౭౧
౩౪-౧౪౪-రు-౭౨
౩౫- ౭౨-రు-౭౨
౩౬- ౦-రు- ౦

శుక్రమాంద పదకములు

౧-౧౦-అ-౧౦
౨-౨౦-అ- ౯
౩-౨౯-అ- ౯
౪-౩౮-అ- ౯
౫-౪౭-అ- ౮
౬-౫౫-అ- ౮
౭-౬౩-అ- ౭
౮-౭౦-అ- ౬
౯-౭౬-అ- ౬
౧౦-౮౨-అ- ౫
౧౧-౮౭-అ- ౫
౧౨-౯౨-అ- ౪
౧౩-౯౬-అ- ౩
౧౪-౯౯-అ- ౩
౧౫-౧౦౨-అ- ౨
౧౬-౧౦౪-అ- ౧
౧౭-౧౦౫-అ- ౦
౧౮-౧౦౫-అ- ౦

శుక్రశీఘ్ర పదకములు.

౧- ౧౨౬-అ-౧౨౬
౨- ౨౫౨-అ-౧౨౬
౩. ౩౭౮-అ-౧౨౫
౪- ౫౦౩-అ-౧౨౫
౫- ౬౨౮-అ-౧౨౪
౬- ౭౫౩-=-౧౨౩
౭- ౮౭౭-=-౧౨౨
౮-౧౦౦౦-=-౧౨౨
౯-౧౧౨౨-=-౧౨౨
౧౦-౧౨౪౪-=-౧౨౦
౧౧-౧౩౬౪-=- ౧౧౯
౧౨-౧౩౮౩-=-౧౧౭
౧౩-౧౬౦౦-=- ౧౧౫
౧౪-౧౭౧౫-=- ౧౧౨
౧౫-౧౮౨౭-=-౧౧౧
౧౬-౧౯౩౮-=-౧౦౭
౧౭-౨౦౪౫-=-౧౦౬

౧౮-౨౧౫౧-=- ౯౯	౧౨-౩౯౯-=-౧౮	౨౪-౩౪౮-ఋ-౧౭
౧౯-౨౨౫౦-=- ౯౮	౧౩-౪౧౭-=-౧౫	౨౫-౩౩౧-ఋ-౧౯
౨౦-౨౩౪౮-=- ౯౧	౧౪-౪౩౨-=-౧౨	౨౬-౩౧౨-ఋ-౨౨
౨౧-౨౪౩౯-=- ౮౪	౧౫-౪౪౪-=- ౮	౨౭-౨౯౦-ఋ-౨౫
౨౨-౨౫౨౩-=- ౭౭	౧౬-౪౫౨-=- ౬	౨౮-౨౬౫-ఋ-౨౭
౨౩-౨౬౦౧-=- ౬౭	౧౭-౪౫౮-=- ౨	౨౯-౨౩౮-ఋ-౩౦
౨౪-౨౬౬౭-=- ౫౪	౧౮-౪౬౦-=- ౦	౩౦-౨౦౮-ఋ-౩౨
౨౫-౨౭౨౧-=- ౪౦		౩౧-౧౭౬-ఋ-౩౩
౨౬-౨౭౬౧-=- ౨౨	శనిశీఘ్రపదకములు.	౩౨-౧౪౩-ఋ ౩౫
౨౭-౨౭౮౩-ఋ- ౬		౩౩-౧౦౮-ఋ-౩౫
౨౮-౨౭౭౭-ఋ- ౩౯	౧- ౩౦-అ-౨౯	౩౪- ౭౩-ఋ-౩౬
౨౯-౨౭౩౮-ఋ- ౮౧	౨- ౫౯-=-౨౯	౩౫- ౩౭-ఋ-౩౭
౩౦-౨౬౫౭-ఋ-౧౪౯	౩- ౮౮-=-౨౮	౩౬- ౦-ఋ- ౦
౩౧-౨౫౦౮-ఋ-౨౩౧	౪-౧౧౬-=-౨౮	రవిచంద్రక్రాంతిపదక
౩౨-౨౨౭౭-ఋ-౩౪౧	౫-౧౪౪-=-౨౮	౧- ౧౨౨-అ-౧౨౧
౩౩-౧౯౩౪-ఋ-౪౯౭	౬-౧౭౨-=-౨౬	౨-౨౪౫-=-౧౧౯
౩౪-౧౪౩౭-ఋ-౬౬౦	౭-౧౯౮-=-౨౬	౩- ౩౬౨-=-౧౧౭
౩౫- ౭౭౭-ఋ-౭౭౭	౮-౨౨౪-=-౨౪	౪- ౪౭౯-=-౧౧౪
౩౬- ౦-ఋ- ౦	౯-౨౪౮-=-౨౩	౫- ౫౯౩-=-౧౧౦
	౧౦-౨౭౧-=-౨౧	౬- ౭౦౩-=-౧౦౫
శనిమాంద పదకములు.	౧౧-౨౯౨-=-౨౦	౭- ౮౦౮-=-౧౦౦
	౧౨-౩౧౨-=-౧౭	౮- ౯౦౮-=- ౯౪
౧- ౪౧-అ-౪౦	౧౩-౩౨౯-=-౧౫	౯-౧౦౦౨-=- ౮౬
౨- ౮౧-=-౩౯	౧౪-౩౪౪-=-౧౩	౧౦-౧౦౮౮-=- ౭౯
౩-౧౨౦-=-౩౯	౧౫-౩౫౭-=-౧౦	౧౧-౧౧౬౭-=- ౭౧
౪-౧౫౯-=-౩౭	౧౬-౩౬౭-=- ౮	౧౨-౧౨౩౮-=- ౫౧
౫-౧౯౬-=-౩౬	౧౭-౩౭౫-=- ౫	౧౩-౧౨౯౭-=- ౫౧
౬-౨౩౨-=-౩౩	౧౮-౩౮౦-=- ౨	౧౪-౧౩౪౭-=- ౪౧
౭-౨౬౫-=-౩౨	౧౯-౩౮౨-ఋ- ౦	౧౫-౧౩౮౮-=- ౨౮
౮-౨౯౭-=-౩౦	౨౦-౩౮౨-ఋ- ౪	౧౬-౧౪౧౬-=- ౧౮
౯-౩౨౭-=-౨౬	౨౧-౩౭౮-ఋ- ౭	౧౭-౧౪౩౪-=- ౬
౧౦-౩౫౩-=-౨౪	౨౨-౩౭౧-ఋ-౧౦	౧౮-౧౪౪౦-=- ౦
౧౧-౩౭౭-=-౨౨	౨౩-౩౬౧-ఋ-౧౩	

విక్షేపపదకములు.	౬-౧౩౫-=-౨౦	౧౩-౨౪౫-=- ౯
	౭-౧౫౫-=-౧౯	౧౪-౨౫౪-=- ౭
౧- ౨౪-అ-౨౩	౮-౧౭౪-=-౧౭	౧౫-౨౬౧-=- ౫
౨- ౪౭-=-౨౩	౯-౧౯౧-=-౧౬	౧౬-౨౬౬-=- ౩
౩- ౭౦-=-౨౨	౧౦-౨౦౭-=-౧౪	౧౭-౨౬౯-=- ౧
౪- ౯౨-=-౨౨	౧౧-౨౨౧-=-౧౩	౧౮-౨౭౦-=- ౦
౫-౧౧౪-=-౨౧	౧౨-౨౩౪-=-౧౧	... ...

కుజ, బుధ, గురు, శుక్ర, శని, విక్షేప పదకములు సంపూర్ణము.

పాతాధ్యాయం.

శ్లో॥ జయతిజగతఃప్రసూతి విశ్వాత్మాసహజ భూషణంనభసః ।
ధృతకనకసదృశదశశతమయూఖమాలార్చితస్సవితా ॥

వ్యప్ర వైప్ర ఉత్పత్తి.

శ్లో॥ వృద్ధియోగేవ్యతీపాతో బ్రహ్మయోగేతువైధృతిః ।
వృద్ధియోగవ్యప్రసంజ్ఞే బ్రహ్మయోగేతువైప్రతః ॥

పాత అసంభవకాలం.

శ్లో॥ మిధునేకటకేవాపి ధనుర్మకరయోరవి ।
రవేఃస్థితేఃక్రాంతిసామ్యం నభవేత్పాతసంభవః ॥

శ్లో॥ తులాకన్యేగతేరాహూ రవౌచాపమృగేవృషా ।
యమకర్కటకేవాపి నైవపాతస్యసంభవః ॥

అ॥ మిధున కటక ధనస్సు మకర మాసములయందు పాతాభావము రాహు తులా కన్యలయందుండగా పాతాభావము.

అనాయంశ సాధనం.

శ్లో॥ భూలోచనాబ్ధ్యూన ౪౨౧ శకేంద్రకాలః ।
త్రి 3 ఘ్నావియత్ఖాశ్వి ౨౦౦ హృతాయనాంశాః ॥

అ॥ శాలివాహన శకములో ౪౨౧ తీసి 3 - ట గుణించి ౨౦౦ - భాగిస్తే అయనాంశలొచ్చును.

దిక్కుల వివరం.

శ్లో॥ మేషాదిరుత్తర దిశాయమదిక్తులాది ।
కర్కాదియామ్య మయనంమకరాదిసౌంజ్ఞం ॥

అ॥ మేషాది ఉత్తరదిక్కు తులాది దక్షిణదిక్కు కర్కాది దక్షిణాయనం మకరాది ఉత్తరాయణం.

అయనాది ప్రయోజనం.

శ్లో॥ అయనాభ్యాంక్రాంతిగత్యోః ప్రయోజనమిహోదితం ।
దిగ్భ్యాముదగ్దక్షిణాభ్యాం క్రాంతీనాంతుప్రయోజనం ॥

అ॥ అయనములకు క్రాంతిగతిన్ని, దిక్కులకు కొంతులగతి ప్రయోజనం.

క్రాంతి విక్షేపముల సాధనం.

శ్లో॥ స్ఫుటగ్రహౌభానుశశాంకరాహుర్గతిర్లిఖేద్భాగ యనాంశ
యుక్తే । రాహూనచంద్రేచలకేంద్రవిక్షిప్తిభుజేకృతేస్యాత్ర
భిరూనకోటిః ॥

అ॥ స్ఫుటగ్రహములను సూర్యచంద్రరాహులను వారివార్విస్ఫుటగతులను లిఖించుకొని భాగాది అయనాంశలు ముగ్గురిలోకూడి సూర్యచంద్రక్రాంతులు సాధించేది చంద్రునిలో రాహువును వ్యవకరించి కేంద్రమువలన విక్షేపమును సాధించతగ్గది. రాహూన చంద్ర కేంద్రమును అయనాంశయుత సూర్యచంద్రులను భుజసాధించి ఆ భుజను 3 రాసులలో వ్యవకలిస్తేను కోటియగును యీ ప్రకారం భుజకోట్లు సాధించవలెను.

భుజజ్యా సాధనక్రమం.

శ్లో॥ భాగాదిభాద్ధృతి ౧౮౦ం విశోధ్యఫలేనహత్వా భాగాదిశూన్య
రిపు ౬౦ం భాజితలబ్ధలిప్తః । పూర్వేఫలేయుతభుజజ్యా విభాగ
మేతి । ఛేదస్యహారరవిజాంతభుజాఫలంస్యాత్ ॥

దీనికి తాత్పర్యము స్ఫుటాధ్యాయములో వ్రాసియున్నది కనుగొనుడు.

కోటిజ్యాసాధనం.

శ్లో॥ కోటిభాగాదిరామేందు ౧౩ భక్తాభాగాదిజంఫలం సప్తేందు
౧౭ హీనభాగాదిఘ్నాస్యాకోటి త్రయోదశా అంశభాగాది
గుణితాషష్ట్యా ౬౦ం ప్తఫలయుక్సదా । కోటిజ్యాఛేదభక్తం
తులబ్ధంగతిఫలంభవేత్ ।

ఈ శ్లోకార్థము స్ఫుటాధ్యాయములో వ్రాసియున్నాము కోటిజ్యా రాబడును కోటిజ్యా చేదంచాత భాగిస్తే గతిఫలం వచ్చును.

క్రాంతిసాధనం.

శ్లో॥ భుజజ్యాశాస్త్రతురగ ౨౬ భాజితాలబ్ధమేవచ త్రీణ్యబ్ధియుగ
౪౪౩ హీనంతుజ్యాభక్తాంశాదిక్రాంతిషు ॥

అ॥ సూర్యచంద్రాదుల భుజజ్యాను ౨౬ట భాగించగా వచ్చినలబ్ధం ౪౪౩-ట్లో తీసివేయగా మిగిలిన శేషంచేతను భుజజ్యా భాగిస్తే అంశాదిక్రాంతియగును.

విక్షేపసాధనం.

శ్లో॥ భుజజ్యాలోచనంరూప శూన్యేందు ౧౦౧౨ ర్భాజితాత్ఫలం ।
లబ్ధమష్టాగ్ని ౩౮ శోధ్యంచ భుజహృత్కలవిక్షిపం ॥

అ॥ పాతోనకేంద్రభుజజ్యా ౧౦౧౨ చాత పాలుగొనగా వచ్చినలబ్ధం ౩౮-ట్లో శోధించగా మిగిలినశేషంచాతను భుజజ్యాభాగించగా లిప్తాదిగా చంద్రాదులకు విక్షేపంవచ్చును.

క్రాంతి విక్షేపాంతర సాధనం.

శ్లో॥ ఏకసప్తదశా ౧౭౧ క్రాంతిశూన్యనందాష్ట ౮౯౦ం విక్షిపాః।
మధ్యేఛేదాభుజజ్యాప్తా చతుశ్శత ౪౦౦. శతం ౧౦౦ త్యజే
త్ కోటిజ్యాఛేదభక్తాస్యుః క్రాంతిర్విక్షేపఅంతరాః ॥

అ॥ క్రాంత్యంతరములకుమధ్య చేదం ౧౭౧ న్ని విక్షేపాంతరములకుమధ్య చేదం ౮౯౦ న్ని ఇవి మధ్యచేదములు భుజజ్యాను ౪౦౦ ట భాగించగా వచ్చిన లిప్తవిలిప్తలు క్రాంతిమధ్య చేదమగు ౧౭౧ట తీసివేశేది. భుజజ్యాను ౧౦౦టచేత భాగించి విక్షేపమధ్య చేదమగు ౮౯౦ ట తీసివేసి కోటిజ్యాను ఈస్ఫుటచేసముచేత భాగించగా విక్షేపాంతరమున్ను భుజజ్యాను చేదంచేత భాగించగా క్రాంతి అంతరము వచ్చును.

దిక్కుల వివరం.

శ్లో॥ సూర్యేందువిక్షేప పదంలిఖిత్వా విక్షేపచంద్రేకదిశిపదం
యుక్ । భిన్నేదిశేక్షేపవిహీనచంద్రే । సూర్యేందుసామ్యే
భవతీచదృష్ట్యా ॥

అ॥ సూర్యచంద్ర విక్షేపములు తెలుసుకొని విక్షేపచంద్రులు ఏకదిక్కులాయెనా పదకములుకూడేది. భిన్నదిక్కులాయెనా చంద్రునిలో విక్షేపంతీశేది విక్షేపములో చంద్రక్రాంతి లోయెనా అద్విభఃవపాత సంస్కారము వ్యత్యయము సూర్యచంద్రులు క్రాంతిసామ్యమున చూచేది.

అధఘటికా సాధనం.

శ్లో॥ అర్కోఃవాహిమరశ్మోవా పదంవాదధికేగతం తచ్ఛేషం
పంచభాగాప్తం సప్తాంశోనంగతాగతం క్రాంతిసామ్యస్యకా
లస్య ఇష్టనాడీవినాడికాః ॥

అ॥ సూర్యుని క్రాంతిగాని చంద్రుని క్రాంతిగాని ఏది అధికముగాకలదో దానిలో తక్కువదాన్ని శోధించి ఆశేషమును అయిదింటభాగించగా వచ్చినలబ్ధమును ౭ట భాగించి అందులోనే తీసివేసిన గతాగతసంబంధమైన క్రాంతి సామ్యకాల ఇష్టఘడియలు వచ్చును.

ఇష్టకాలగ్రహసాధనం.

శ్లో॥ గతైష్యఘటికాసంఖ్యా గ్రహాణాంగతినిఘ్నతా ।
షష్ట్యాప్తలబ్ధంసూర్యేందు సంస్కారేతద్విపర్యయా ॥

అ॥ గతఏష్యసంబంధమైన ఘడియలు గ్రహములయొక్క గతిచాతను గుణించి ౬౦ట భాగించిన లబ్ధంసూర్యచంద్రులలో గతఏష్యములెరింగి సంస్కరించేది రాహువుకువ్యత్యయము ఈప్రకారంచేసి క్రాంతిసామ్యములు చేసేది.

గతఏష్యం.

శ్లో॥ క్రాంత్రిర్వ్యధోరోజపదాధికేగతే క్రాంత్రిర్దినేశస్యగతైష్య
పాతః । యుగ్మాదికేష్యేచగతాగతంచ క్రాంతీచసామ్యేభ
వతీచదృష్ట్యా ॥

అ॥ ఓజపద చంద్రక్రాంతి సూర్యక్రాంతికంటె అధికమాయెనా పాతగతం ఓజపదమందున్న చంద్రక్రాంతి సూర్యక్రాంతికన్నా తక్కువాయెనా పాతఏష్యం. యుగ్మపదమందున్న చంద్రక్రాంతి సూర్యక్రాంతికంటె అధికమాయెనా పాతఏష్యం తక్కువాయెనా గతమునియెరిగేది.

క్రాంతిగతి సాధనం.

శ్లో॥ క్రాంత్యంత్తరసంఖ్యగతింహతంచ
షష్ట్యాప్తకృత్కేటపృథక్ప్రధస్యాత్ ॥

అ॥ క్రాంత్యంత్తరంచాతమ సూర్యచంద్ర స్ఫుటగతులను గుణించి ౬౦ట భాగించగా వచ్చినలబ్ధం వేరేవేరే సూర్యచంద్రక్రాంతి గతులగును.

శ్లో॥ రాహుర్గతిర్వినశశిగతీచ క్షేపాంతరేసంఖ్యహతాంప్యాతంచ
విక్షేపచంద్రేకదిశీయుతాచ్చ శశీగతిర్భానువిహీనమాప్తం॥

అ॥ చంద్రగతిలో రాహుగతి తీసివేసి విక్షేపాంతరంచాతను చతుర్వ్రతిన్యాయానగుణించి ౬౦ట భాగించగా విక్షేపగతివచ్చును. విక్షేపమున్న చంద్రుడున్న ఏకదిక్కులాయనా రెండుగతులుకూడేది భిన్నదిక్కులాయెనా శోధించిన ఫలమగును.

రవి చంద్రబింబసాధనం.

శ్లో॥ ఏకాదశ ౧౧ దశా ౧౦ భ్యస్థారవీంద్వోర్భుక్తిలిప్తికాః ।
నఖై ౨౦ సప్తాణవయమై ౨౮౭ ర్భక్తామానకలాస్తయోః ॥

అ॥ సూర్యగతిని ౧౧ట చంద్రగతిని ౨౦ట గుణించి ౧౦ట ౨౮౭ట భాగించిన లబ్ధం సూర్యబింబకలాది చంద్రబింబకలాదియగును.

సులభోపాయం.

శ్లో॥ షడ్భ్య ౬ త్తత్కాలగత్యర్ధం రవేర్బింబస్యసాధనం । చంద్ర
భుక్తిర్దశ ౧౦ యుతం తత్వా ౨౫ ప్తం విధుబింబజః ॥

హోరానయనం.

శ్లో॥ గత్యంత్త ౧ రేణఫలితంయదిషష్టివర్గం ౩౬౦౦ఛేదంకృతాప్త
ఫలితంస్థితిఅర్ధనాడ్యః । వారాదిసాఙ్ఞగతనాడిషుసంస్కారేణ
ద్విఘ్నోనయుక్తస్థితిదళంస్ప్రశమోక్షసాంజ్ఞ ॥

ఆ॥ శుద్ధచంద్రక్రాంతిగతిలో సూర్యక్రాంతిగతి తీసివేసి ౬౦ట గుణించి విలిప్తలుకూడితే అది ఫలము: ఆ ఫలమును ౩౬౦౦ ట భాగించగా నాడ్యాదిస్థిత్యర్ధ రాబడును అహరర్ధయందు గతఏష్యక్రాంతి సామ్యఘడియలు సంస్కరించితే అది మధ్యకాలం ఆ కాలమును రెండుప్రతులుగావుంచి ౧ ప్రతిలో తీసివేసితే స్పర్శకాలం రెండో ప్రతిలో కూడితే నిర్గమనకాలమగును.

ఇంకొకవిధాయకముగా స్థిత్యర్ధసాధనం.

శ్లో॥ బింబయోగదళంషష్టి తాడితంహారభాజితం ।
స్థిత్యర్ధస్సన్మధ్యకాలసహితం వియుతంచతతు ॥

ఆ॥ సూర్యచంద్రబింబములు ౨ న్నుకూడి అర్ధిస్తబింబ యోగార్ధం ఈ మానయోగార్ధమును ౬౦ ట గుణించి హారంచాత భాగించగా స్థిత్యర్ధం.

పాతకాల నిరూపణం.

శ్లో॥ ఖాబ్ధిమాతగ, ౮౪ం ఘటికాపరేపాతప్రవేశకే ।
నిర్గమేమను ౧౪ సంఖ్యాచ పాతభ్రమణమేవచ ॥

ఆ॥ పాతప్రవేశం మొదలుకొని ౮౪ం ఘడియలకు కించిత్తు ఎచ్చుతక్కువగా పాతపుట్టును పాతప్రవేశకాలం మొదలుకొని ౧౪ ఘడియలకు నిర్గమకాలమేర్పడును, ఈ క్రమమునకు విశేషం హెచ్చుతక్కువలు యెప్పటికిన్ని రానేరదు క్రాంతిమండల కిరణములవల్లనుంచిన్ని వ్యత్రపైత్రలు పుట్టుచున్నది.

శ్లో॥ సూచ్యాగ్రేణసుతీక్ష్ణేన యావద్భిద్యతి తేతధా ।
రక్తబిందుశ్చపృష్టశ్చ తావత్కాలస్తునిర్ణయః ॥

శ్లో॥ కార్త్తాంతికేంద్రదంచంద్రస్యా ద్భారద్వాజసగోత్రిణా ।
గోపాలకృష్ణసిద్ధాంతి పాతాధ్యాయోమయాకృతా ॥

ఇతి బ్రహ్మశ్రీ చుక్కపాటి వెంకటరమణయ్య సిద్ధాంతి అష్టాదశ సిద్ధాంతివేత్తా బ్రహ్మశ్రీ సుబ్బరాయసిద్ధాంతి ప్రియశిష్య రాళ్ళబండి గోపాలకృష్ణయ్య సిద్ధాంతి విరచితే పాతాధ్యాయస్సమాప్తః. ... ...

*

సులభముగా సూర్యాది సప్తగ్రహములను మాంద
పదకములుచేయు ఉదాహరణము చెప్పుచున్నాను.

శ్లో॥ భాగాదిఖాధృతి ౧౮౦ విశోధ్యపలేనహత్వా భాగాదిశూన్యరిపు ౬౦ భాజితలబ్ధలిప్తః । పూర్వోఫలే యుతభుజజ్య విభాగమేతి ఛేదస్యహారరవిజాంతాభుజాఫలంస్యాత్ ॥

ఆ॥ చేయుక్రమము మాందస్ఫుటాధ్యాయములో చెప్పియున్నాను సూర్యాదిసప్తగ్రహములకున్ను మాందపదకములు చేయుటకున్ను క్రాంతివిక్షేపపదకములుచేయుటకు సులభముగా ఉదాహరణమిచ్చుచున్నాను.

మాందపదకముల సాధనం.

భుజరాస్యాది ౦, ౧౦, ౦, ౦, భాగలో ౧౦ న్ని ౧౮౦ ట శోధించగా ౧౭౦ న్ని భాగాదియగు ౧౦ ట గుణించగా ౧౭౦౦ భుజజ్య ఆయెను. కుజునికి మధ్యచేదం ౮౯౮ న్ని భుజజ్యను ౯౨ ట భాగించి చేదములో శోధించిన ౮౨౮ ౬ స్ఫుటచేదమగు దీనిచేతను భాగించగావచ్చిన భాగాది ౨, ౩, ౩౦, న్ని కుజునికి ౧౦ దో పతకఫలమాయెను. ఈ భుజజ్యను యెవరివారి స్ఫుటచేదములుచాత భాంచగా అందరికి ౧౦ దో పతకఫలమగును. బుధునకు భుజజ్య ౧౭౦౦ మధ్యచేదం ౨౧౩౪ భుజజ్య ౨౯ ట భాగించగా రాబడిన ౬౮ న్ని మధ్యచేదములో తివచగా ౨౦౬౫ స్ఫుటచేదం దీనిచాత భాగించిన భాగాది ౦, ౪౫, ౧౬ ఇది బుధుని ౧౦ దో పతకము.

క్రాంతికి.

ఈ భుజజ్య ౧౭౦౦ న్ను ౭౬ ట భాగించగా వచ్చినలబ్ధం ౨౨, ౨౨, ౮, ఇది ౪౪౩ ట శోధించగా నిలచినశేషం ౪౨౦, ౩౮, భుజజ్యను లిప్తలుచేసి భాగించిన భాగాది ౪, ౨, ౯౦, ఇది ౧౦ క్రాంతిపతకం. ఈ భుజజ్య ౧౭౦౦ న్ను ౧౦౧౨ ట భాగించగా వచ్చినది ౧, ౩౫ న్ని ౩౮ ట శోధించగా ౩౬ ౨౧ దీనిచాత భుజజ్యను భాగించగా లిప్తాదిఫలం ౪౬, ౯౦, ఇది ౧౦ టో పతకవిక్షేపపతకమగును.

గణకరంజని పాతధ్యాయః, స్సమాప్తః.

శ్రీరస్తు.

ఉపకరణాధ్యాయః

ప్రారంభః.

అధిమాసక్షయ మాసోత్పత్తి.

శ్లో॥ విశ్వఘ్న ౧౩ తిగ్మకరపర్యయవర్జితేషు చాంద్రేషు శీతమహ
నస్త్వధిమాసాః కాస్స్యుః। చాంద్రీహ సూర్యభగణైక్యముడుభ్ర
మానంకృత్వాధవోధమనయూహ మచైహ శేషం ॥

అ॥ చంద్రభగణె రవిభగణాత్రయోదశ ౧౩ గుణితా శోధ్య శేషం మహా యుగె అధిమాసాభవంతి. రవిభగణ యుక్తచాంద్రతిథి ఉభయచక్ర భ్రమణాని శోధ్య శేషం యుగె తిథిక్షయాభవంతి ఏవంచాంద్రమాసకాః తిథిక్షయాభవంతి.

చంద్రభగణములయందు ౧౩ ట గుణించిన రవిభగణాలు శోధిస్తేను మహా యుగమునకుగాని కల్యాదికిగాని అధిమాసాలు అగును చాంద్రతిథులయందు రవి భగణములుకూడి సూర్యచంద్ర చక్రభ్రమణాలును శోధించగా శేషం క్షయతిథు అగుచున్నది.

కేంద్రదినాది.

శ్లో॥ యామండలాంతర మితిగ్రహయోర్ద్వయోస్స్యా త్త్యేకోభ
యోరపితయోర్యుగయోగసంఖ్యా। నీచోచ్చపర్యయ నభ
శ్చరమండలానాం విశ్లేషజాస్తదిహ కేంద్రజపర్యయాస్స్యుః ॥

వ్యా॥ ద్వయోర్గ్రహయోర్భగణాంతసంఖ్యా యావతీయుగే తయో
ర్గ్రహయోస్తావంతో యోగాభవంతి తద్యోగసంఖ్యయా యు
గభూదివసాభాజ్యా। లబ్ధదినానియావంతి తావద్భిర్దినైస్త
యోర్గ్రహయోః। పునర్యోగోభవంతి॥ స్వశీఘ్రభగణేభ్యోగ్రహ
ణాంస్వభగణాశ్శోధ్యాస్తత్శేషాయుగేస్వశీఘ్రకేంద్రభగణాస్స్యుః।
తైఃస్వశీఘ్రకేంద్రభగణైః భూదివసాభాజ్యాః లబ్ధంస్వకీయకేం
ద్రదినానిభవంతి ॥

ప్రసంగాద్గ్రహణ ఉచ్యతే.

శ్లో॥ ఆదిత్యరాహు భగణైక్యద్వినిఘ్న తాంచ బ్రహ్మాది పర్వగణ
కోపియుగేభవంతి। తత్సంఖ్యభూదివసభాజ్యాజభవంతిలబ్ధం।
పర్వాణిసావనదినానిభవంతితస్మాత్ ॥

వ్యా॥ యుగేరవిరాహుభగణైక్యంద్విఘ్నంయుగె బ్రహ్మాణిపర్వగణ
కోపిభవతి। తత్సంఖ్యయాభూదివసభాజ్యా లబ్ధంసావనదినానిభ
వంతితావద్భితావద్భిర్దినైర్ముహుర్ముహుర్గ్రహణాసంభావనాజ్ఞా
తవ్యా తస్మాద్యావంతి పర్వాణినోభవంతి గ్రహణాన్యపితావంతి
భవంతి ఇత్యేవంకథమిత్యుక్తే। కానిచిత్సూర్యగ్రహణానిరాత్రౌ
కానిచి। త్సోమగ్రహణానిదివా స్వదేశగణకైర్గణనయాజ్ఞాత
వ్యాని। స్వదేశక్షితిజాదధస్థితదేశేషుదృశ్యంతే॥ స్వదేశజ్ఞైయి
స్తద్గ్రహణైస్సహసంఖ్యాస్త్యేవ॥

అ॥ రవిరాహుభగణములుకూడి రెండింట గుణించగా బ్రహ్మాదిపర్వగణ సంఖ్యయగును ఆపర్వగణ సంఖ్యనుభూదివసములుచేత భాగించగా లబ్దంసావనదినములగును ఇన్ని పర్వదినములని ఇన్నిపర్వములని తెలిసేది.

గణకరంజని ఉపకరణాధ్యాయః, సమాప్తః,

శ్రీరస్తు.

గ్రహయుద్ధాధ్యాయః

ప్రారంభః.

యోగకాలసాధనం.

శ్లో॥ నాల్పభుక్తిగ్రహోభాగా శీఘ్రగత్యాగ్రహాంశకే। అధికేంతర
యోగస్య భూతనామగతంభవేత్ ॥ హీనేగమ్యోభావినామ
గతగమ్యేనసాధయేత్। ఉభయోర్వక్రగారల్ప గత్యోరప్యధి
కేగతిః। గ్రహశ్చేద్యధికాయోగో గమ్యోర్హీనేగతంభవేత్ ॥

ఏకోవక్రీద్వయోస్సవ్యగత్యోర్భాగగ్రహాధికే । ఉభయోర్యోగగతయో ర్గమ్యేభాగాదివక్రిణా ॥

౧. అ॥ ఇద్దరు గ్రహములలో అల్పగతిగల గ్రహము భాగాది అల్పముగావుండి గొప్పగతిగల గ్రహము భాగాది అధికముగా వున్నయెడల ఇది భూతకాలమని యెరిగేది.

౨. సవ్యగతిగల ఆరెండుగ్రహములలో అల్పగతిగల గ్రహముకంటె శీఘ్రగతిగల గ్రహము అధికమైనయెడల ఆరెంటియొక్క యోగము గతమనియు తక్కువైనయెడల గమ్యమనియు తెలియవలయును.

3. ఆరెండుగ్రహములు వక్రించియుంటె అల్పగతిగల గ్రహముకంటె అధికగతిగల గ్రహము అధికమైనయెడల ఆరెంటియొక్క యోగము గమ్యమనియు తక్కువైనయెడల గతమనియు యెరుగుము.

౪. ఒకగ్రహము వక్రించియున్నపుడు సవ్యగతిగల గ్రహము అధికమై ఆరెంటియొక్క యోగము గతమనియు వక్రగ్రహాధికమైనయెడల గమ్యమనియు నెరుగవలెను. ఇట్లుస్థూలముగా యోగకాలము నిశ్చయించేది.

సమసూత్రస్థిత సమయసాధనం.

శ్లో॥ యుత్యాభిన్నదిశోర్గత్యా రంత్తరేణైవదిక్త్రయోః ।
గ్రహాంతరదినాన్యస్తేస్సమామనుపాతతః ॥

అ॥ రెండుగ్రహములయొక్క అంతరభాగాది లిప్తలుచేసి తమతమ స్ఫుటగతులచే ప్రత్యేకప్రత్యేకముగా గుణించి సవ్యగతికలవారైనను వక్రగతికలవారైనను ఉభయగత్యంతరంచాత ప్రత్యేకప్రత్యేకముగా భాగించగా వచ్చినలబ్ధము దినాదిగతమో గమ్యమో యెరుగవలయును.

౨. రెండుగ్రహములు వక్రించియున్న ఉభయుల గత్యంతరంచాత భాగించవలయును.

3. ఒకరు వక్రించియుండి ఒకరు రుజుగతికలవారయ్యేనేని ఆ రెండు గ్రహములయొక్క స్ఫుటగతి యోగముచేత భాగించవలెను. ఇట్లు భాగించగా రాబడిన లిప్తాదికమును సవ్యగతులగు ఆ గ్రహములయొక్క యోగము తనమైనయెడల ఆయాగ్రహములలో వారిలిప్తాదికమును త్రిపచవలెను గమ్యమైనయెడల కలపవలెను.

దినానిఫల సాధనం.

శ్లో॥ దినానిఫలసాధ్యంచస్ఫుటగత్యేనగుణ్యాతాం । షష్టి ౬౦ భక్తా
గతఫలం శోధ్యామేష్యస్సయుక్సదా ॥ వక్రగ్రహోఫలంలిప్తా
గతగమ్యేయుతావియుక్ । ఏకోవక్రీరుజుగతీలిప్తాది గతగమ్యా
తాం । యుక్తాశోధ్యాదికంకుర్యా దేష్యవ్యత్యయమేవహి ॥

అ॥ ఈ దినాది ఫలముచాతను వారివారి స్ఫుటగతులు గుణించి ౬౦-ట భాగించగావచ్చిన లబ్ధలిప్తాదిగతమైతె శోధించేది ఏష్యమైతెకూడితేను సమకలగ్రహాలగుచురు.

౨. ఇద్దరు గ్రహములు వక్రించియున్న లబ్ధలిప్తాదిని గతమైతె కూడేది ఏష్యమైతె శోధించిన సమకలలగుదురు.

3. ఒకరు వక్రించి ఒకరు గ్రహాయు రుజుగతి గలవారైరేని లబ్ధలిప్తాదికముగతమైతేను రుజుగతిగల గ్రహమందు శోధించేది వక్రగతిగల గ్రహమందుకూడేది ఇట్లు సమకలలగుదురు.

అథబింబ సాధనం.

శ్లో॥ అంగా ౬ నీశా ౧౧ నఖా ౨౦ సూర్యా ౧౨ ద్వినేత్రా ౨౨ దశ
తాడితాః।స్వశీఘ్రఛేదదిగ్భ్యగ హృతాబింబానిభూసుతాత్ ॥

అ॥ పూర్వము చెప్పబడిన ప్రకారము యోగదిజ్ఞానమును తెలుసుకొని - ఆయోగదినములయొక్క శీఘ్రకేంద్ర స్ఫుటశీఘ్రఛేదంచేతను కుజునికి ౬౦-న్ని బుధునకు ౧౧౦-న్ని గురునకు ౨౦౦-న్ను శుక్రునికి ౧౨౦-న్ని శనికి ౨౨౦న్ని వారివారి శీఘ్రచేదములచేత భాగిస్తేను లబ్ధలిప్తాదిక బింబాలగును.

విక్షేపసాధనం.

పాతలు. కృత ౪ యమ ౨ వసు ౮ రస ౬ దశకా ౧౦ దశా ౧౦ -
హతాశ్చపాతాంశాః ॥

అ॥ కు ౧-౧౦ బు ౦-౨౦ గు ౨-౨౦ శు ౨-౦ శ 3-౧౦ రాశ్యాదిపాతలు.

ఛేదాలు.

శ్లో॥ శరవేదాహః ౪౫ ఖఖేందవః ౧౦౦ ద్వ్యంకా ౯౨ ఖదంతా
3౨౦ త్రిరసా ౬3 ఛేదాఃకోట్యర్థసంస్కృతాః ॥

అ॥ కు-౪౫ బు-౧౦౦ గు-౬౨ శు-౩౨౦ శనికి-౬౩ ఇవి మధ్యఛేదాలు వీటికి కోట్యర్ధ సంస్కృతంచేస్తే స్ఫుటచ్ఛేదములగును.

మాందాలు.

శ్లో॥ నవరవయః ౧౭౯ ఖాకృతయః ౨౨౦ ఖనగభువః ౧౭౦-
అశీతి ౮౦ అర్కజినః ౨౪౦ ఇవిమాందరాశ్యాదిచేశేది.

విక్షేపసాధనం.

శ్లో॥ మందస్ఫుటస్వపాతోనా గ్రహాచ్ఛీఘ్రాజ్ఞిశుక్రయోః ।
భుజస్సూర్యా ౧౨ నృపా ౧౬ నందా ౯ గజా ౮ రస ౬ -
హతాత్క్రమాత్ ॥ మధ్యవిక్షేపలిప్తాస్స్యుః స్వస్వవ్యాసేనసం
గుణా । స్వశీఘ్రఛేదభక్తాస్స్యు స్ఫుటవిక్షేపలిప్తికాః । తత్ర
కేంద్రేపరార్ధోపి భుజాదక్షిణవిక్షిపః పూర్వార్ధభుజకేంద్రస్థై
విక్షేపోఉత్తరస్యచ ॥

అ॥ ఇష్టదినములకు పూర్వముచెప్పిన ప్రకారము యోగకాలిక దినమునకు మాందస్ఫుటంచేశిన కుజాదులను ఇష్టకాలంచేతను మాందస్ఫుటగతిని గుణించి ౬౦-టు భాగించిన లబ్ధముగతలిప్తదినాదిచేత తాత్కాలించి ఇష్టదినమునకు తాత్కాలించిన మాందకుజ బుధ శనైశ్వరులకు స్వకియ్యమైన పాతలో శోధింపబడిన కేంద్రం దమును సాధించి జీవనుసాధించి ఆభుజజ్యనను కుజుని ౧౨-టను గురునికి ౯-టను శనికి ౬-టను గుణించితేను గుణించబడిన రాశిలిప్తలు వారివారికి మధ్య విక్షేప లిప్తాదియగును. ఇష్టకాలము తెచ్చిన బుధ శీఘ్రోచ్చకున్ను శుక్ర శీఘ్రోచ్చ కున్ను మాంధస్ఫుట ఫలాంశలు వ్యత్యస్తముగా సంస్కరించవలెను. స్వకియ్యపాత నుతీశి ఆ కేంద్రముయొక్క దిశినిగుర్తెరిగి భుజవల్లనుంచి స్ఫుటజీవను సాధించి అభుజజ్యను బుధునికి ౧౬-టను శుక్రునకు ౮-టను గుణించితేను రాశ్యాదికలాది అని బుధ శుక్రులకు మధ్యవిక్షేపములగును.

శ్లో॥ మధ్యవిక్షేపలిప్తాస్తాకుజాద్యావ్యాసతాడితాః ।
శీఘ్రఛేదహృతాస్స్పష్టా స్వర్ణాఖ్యాదక్షిణోత్తరాః ॥

అ॥ పూర్వము కుజాదులకు తేబడిన మధ్యవిక్షేపములు వారివారి వ్యాసల చేత గుణించి వారివారి శీఘ్రభేధములచేత భాగిస్తేను లబ్ధలిప్తాది స్ఫుటవిక్షేపము

లగును కేంద్ర ముపరార్ధ భుజఅయిన దక్షిణ విక్షేపమున్ను పూర్వార్ధభుజ అయి న ఉత్తర విక్షేపమున్ను తెలియవలయును.

శ్లో॥ విక్షేపయోస్సమదిశో రంతరంభిన్నయోర్యుతిః ।
బింబాంతరేలఘున్యస్మిం ఛేధోమానార్ధయోగతః ॥

అ॥ కుజాదులకు స్ఫుటవిక్షేపములు అనగా ఉభయవిక్షేపములు ఏకదిక్కులైన అంతరించేది భిన్నదిక్కులైన కూడేది తాత్కాలిక గ్రహములయొక్క అంతర లిప్తాదికములైన బింబాంతరమని తెలియనగును. బింబాంతరంలో విక్షేపం పోకపాయనా యుద్ధంలేదు. బింబాత్తరంలో విక్షేపంబోయనా యుద్ధంకలదు.

శ్లో॥ భౌమాదీనాయదాయద్వ ద్యోగకాలశ్చభేదతః ।
విమర్దకాలఘటికా ప్యధికస్యచతుష్టయం ॥

అ॥ గుజాదులకు యెప్పుడైనానేమి యోగకాల భేదములవల్లనుంచిన్ని విమర్దకాల ఘడియలు నాలుగింటికి హెచ్చుగావుండును.

శ్లో॥ మందామరేజ్యభూపుత్ర సూర్యశుక్రేందుజేందవః
ఉపర్యుపర్యధోధస్థా ॥

అ॥ అని కుజాదులు పరస్పరయోగములందు బుధుడు అధసుడు బుధునికి ఉపరిభాగమందు శుక్రుడు అతనికి ఉపరి అంగారకుడు అతనికిపైన గురువు అత నికి పైన శని యీప్రకారంగా మండలములు కలవు యీకారణముచేత అధస్థిత గ్రహమువలన యుద్ధము గ్రహణములవతుగా నెరుగుము.

స్థిత్యర్థసాధనం.

శ్లో॥ బింబాంతరకృతంప్రోఝ్య మానైక్యార్ధకృతేఃపదం
షష్టి ౬౦ ఘ్నంనమదిగ్గత్యా రంతరాప్తంస్థితేఃపదం॥

అ॥ గ్రహణములవలెనే బింబాంతర వర్గములో విక్షేపవర్గమును శోధించి మూలముగొని ఆమూలమును గ్రహములయొక్క భుక్త్యంతరముల చేతను భాగించగావచ్చిన కలాదిస్థిత్యర్ధయగును, ఒకరు వక్రించియుండిన కాలమందు ఆమూలమును ౬౦-టగుణించి భుక్తియోగంచేత భాగించగావచ్చిన కలాదివక్రకా లస్థిత్యర్ధయగు అంగుళాది గ్రహణములవలెనే సంస్కరిస్తేను స్పర్శమోక్షము లగును.

శ్లో॥ షడష్టాంగుళయస్త్వగ్రె దృజ్యథ్యాదంశకాంగుళం ।
దిస్పృత్తుపరిదా ప్రాచీ వలనాగ్రేతతోపరా ॥

అ॥ బింబాంతరలిప్తలను ౬౦-ట భాగిస్తె లబ్ధం అంగుళాదియగును.

౧. బింబాంతరము మానైక్యార్థ తుల్యమాయినా ఉల్లెఖనమనె పేరుగలది.

౨. మానైక్యార్థముకంటె బింబాంతరము అల్పముగాని అధికముగాని ఆయనా అంశూయుద్ధమని పేరు గలదగును.

3. మానైక్యార్థముకంటె బింబాంతరము ౬౦-ట లిప్తలకు అధికమాయనా అపసవ్య యుద్ధమనే పేరుగలదగును. అందరు ఉత్తర దిక్స్థలు జయించినవారు దక్షిణదిక్స్థలు ఓడినవారు శుక్రుడు దక్షిణమందుకూడా జయముకలవాడైయుండును.

సిద్ధాంత శాస్త్రోక్తప్రకారము యుద్ధలక్షణములకు గల సులభోపాయంబిందు పొందుపరచెదను.

శ్లో॥ భేదోల్లేఖాంశుమర్దాఖ్యా మపసవ్యస్తథాపరః ।
తతోయోగోభవేదేషా మేకాంశకసమాపనాత్ ॥
కుసుతాదీనాంయుద్ధం నిగద్యతేన్యోన్యయుక్తానాం ॥

అ॥ ఇది రవిచంద్రులకసంగతంబు కుజాదులకు మాత్రము సంభవించును కుజాదులు ఒకరు ఒకరుకూడితె యుద్ధము కలుగును. 'అన్యోన్యయుక్తానాం' అనగా కుజాదులు ఉభయులయొక్క రాశిభాగలిప్తాదులు సమానముగా వుండె కాలము యుద్ధము కల్గును. యుద్ధమనగా ఊర్ధ్వస్థితబింబమును ఉథస్థితబింబము కప్పబడడము యుద్ధము.

సిద్ధాంతమందు యుద్ధము ౫ - విధములు.

శ్లో॥ ఉల్లేఖంతారకాస్పర్శ భేదోభేదఃప్రకీర్త్యతే । యుద్ధమంశు
విమర్దాఖ్యా మంశుయోగపరస్పరం ॥ అంశాదూనేపస
ద్వ్యాఖ్యంయుద్ధమేకోత్రచేదణుః సమాగమెంశాదధికే । భవ
తశ్చేద్బలాన్వితా॥ మయా అంశూవిమర్దకూటంచ భేదం
ఉల్లేఖనంతథా । అపసవ్యంపంచవిధంయుద్ధలక్షణమీరితం॥

అ॥ ౧. అంశూవిమర్దయుద్ధం. ౨. కూటయుద్ధం. 3. భేదయుద్ధం.

౪. ఉల్లేఖనయుద్ధము. ౫. అపసవ్యయుద్ధము అయిదువిధంబుల పేర్లు కలవు.

౧శ్లో॥ మానయోగార్థమిత్యేత ద్వేబింబాంతరమల్పకె ।
విస్తారెంశూవిమర్దాఖ్యం అంశుయుద్ధమితిర్జగుః ॥

అ॥ మానయోగార్థముకంటె బింబాంతరము స్వల్పాధికమగుచో అంశూవిమర్దయుద్ధమని తెలియవలయును.

౨ కూటయుద్ధం. శ్లో॥ సంగతగ్రహాబింబేద్వే స్వల్పాధికసమన్వితె।
కూటయుద్ధంవిజానియ్యా జయాపజయమీరితం ॥

అ॥ సంగతగ్రహబింబ ద్వయమునకు స్వల్పమును విపణత్వమును కలిగినచో కూటయుద్ధమని తెలియవలయును.

3 భేదవిషయం.శ్లో॥ ఉభయోర్బింబమాఛాదేబెదనామానికధ్యత్ ॥

అ॥ నొకబింబము మరియొక బింబము కప్పుచో భేదయుద్ధము.

౪ ఉల్లేఖనవిషయం. శ్లో॥ గ్రహస్పర్శేతుసం ప్రాపైనుల్లెఖనమితి
బ్జగుః॥

అ॥ గ్రహస్పర్శ కలిగిన మాత్రముచో ఉల్లేఘనమని యనదగు.

౪ స్పర్శమనగా. శ్లో॥ మానయోగార్థ మిత్యేతబింబాంతరసమా॥
యదినుల్లేఖనమితిఖ్యాతో జయాపజయమీరయేత్ ॥

అ॥ స్పర్శమనగా రెండు బింబముల మానయోగార్థమున్ను బింబాంతరమున్ను సమంబులైయుండుట ఉల్లెఘన మనియు నెరింగి ఉల్లెఘనము సాధించుటకు లంబన అవనతి స్థిత్యర్థలనెరింగి వుండవలయు.

అపసవ్యగ్రహాణం, శ్లో॥ ఏకగ్రహేరల్పబింబె ద్వయోర్బింబాధికై
ర్యుతేబింభాంతరంఏకభాగేహినెయదిచసంభవే అపసవ్యమితి
ఖ్యాతోజయాపజయమీరయేత్ ॥

అ॥ నొక బింబమల్పమను మరియొక బింబమధికంబున్నసై యుభయ బింబాంతర మొకభాగకు లోబడియున్నచో అప్రసవ్యయుద్ధమని తెలియవలయును.

చతురంగ బలలక్షణం.

సూర్యసిద్ధాంతె శ్లో॥ అత్రాద్యాశ్చక్షికమాం ద్వపహాయుతదిదం
బాణభాణంత్రిబజ్యాజ్యాఘోషాకర్ణాచాపం ప్రధితగతిరథం

బీజసైన్యాదినాథం భాస్వత్పాతధ్వజాఖ్యం ద్యుగతనతభటం
బింబకుంభత్రభావం యుద్ధంసన్నద్ధకాలే భవతినభసితా
లాగ్రహాణాంగ్రహాణాం॥

సులభమార్గం.

శ్లో॥ అక్షాయనాంశాద్దృక్కర్మగజోహాయసమూహజం విక్షేపం
బాణనామంస్యా ధనుష్టంకారత్రిజ్యంయోః । మందకర్ణో
శీఘ్రకర్ణచాపంస్యాస్ఫుటభుక్తిషు ధేగమనమాప్నోతి బీజసం
స్కారమేవచ సేనాధిపతినామాని పాతధ్వజమితీరితం ద్యుగ
తప్రాజ్ఞతంచైవ ప్రత్యజ్ఞతముదీరితం సమూహావిరభటుషు
చంద్రమండలమేవచ అపవర్తితయోదూరవ్యాసస్యాయోజ
నానిచ ఘనగోళాకారబింభస్వస్వస్థౌల్యాదిమేవచ భీభత్సా
దిరసోపతే ప్రకాశేబలపరాక్రమె ॥

అ॥ ఇట్టి యుద్ధంబునందు గ్రహంబులకు నక్షాయనదృక్కర్మంబులు గజతురగంబులును విక్షేపంబులు బాణంబులును త్రిజ్యాధనుష్టంకారమును మందశీఘ్ర కర్ణంబులుచాపములును స్ఫుటభుక్తులు రథగమనములును బీజసంస్కారమును సేనాధిపతులును. పాతములుధ్వజములును ద్యుగతప్రాజ్ఞత ప్రత్యజ్ఞములు వీరభటులును చంద్రమండలాపవర్తిత యనేకయోజన వ్యాసాన్విత ఘనగోళాకార స్వస్వబింబ స్థౌల్యములు భీభత్సాదిరసోపేతములైన బలపరాక్రమాది ప్రాభవములునై వెలయునని ఎరుంగుము.

జయాపజయ నిర్ణయక్రమము.

శ్లో॥ యుద్ధబాణవియోగస్యాత్ఖచరయో ర్విపర్యైక్యయోరంతరం
స్వంసామ్యస్థబలేక్షయంచయమదిక్సంధ్యస్యకుర్యాద్యవేత్ ॥

శ్లో॥ గ్రహాయుద్ధేతుసంప్రాప్తే గోళేఉత్తరదక్షిణా అంతరోభయ
బింబస్యా ఉత్తరస్థోపియోగ్రహాః స్థూలబింబోజయంసిధం ద
క్షిణస్థోల్పబింబచ అపదాజయమిత్యాహుః ద్వయోసంభవతి
భృగుః ఉదక్స్థో దీప్తిమాంస్థూలోజయీయామ్యేపియోబలి
ఉదక్స్థోనదక్షిణస్థోవా భార్గవప్రాయశోజయా ॥

శ్లో॥ శార్వేజయునవరక్తాసం దక్షిణదిక్స్థోజయాశుక్రః ॥

అ॥ ఇట్టి సంభవించు యుద్ధమందు గోళమందుత్తర దక్షిణోత్తరములుగల యుభయబింబములలో నుత్తరమందున్నవానికి స్థూలబింబునికి జయంబును దక్షిణస్థునికి యల్పబింబునికి నపజయంబును కల్గును శుక్రుడు స్థూలబింబడుగాన తరుచుగా యుద్ధమున్న రెండు దిక్కులందు సహితము జయమున్న కలుగును అపసవ్యయుద్ధమందు మాత్రము ఏదిక్కునందున్నను స్వల్పబింబుడె యోడినవాడగును అస్తంగతసమాగమములందును కూటయుద్ధములందును స్థానాదిబలంబులు సామ్యములై ఏదిక్కునవున్నను గ్రహంబులకు జయాపజయంబులు సంభవించవు. ఇట్టి యుద్ధంబున జయాపజయంబులొందిన గ్రహంబులకు బలునిర్ణయ మార్గంబు జెప్పెద.

అ॥ ఇట్టి యుద్ధము కలిగిన యిద్దరికేర్పడిన స్థానాదిదృగంతము వర్గకైన బలరూపాదులలో హెచ్చునందు తక్కువనువ్యవకలించిన శేషమును విరూపాదుల జేసి వాటిని తద్గ్రహవిక్షేపాంతర లిప్తలచేత భాగించగా నేర్పడిన లబ్ధమును నుత్తరదిక్కునను౦ను గ్రహంబునకు కూడునదియు దక్షిణది గ్రహంబునందు వ్యవకలించునదియు విక్షేపాంతరమునగా నుభయవిక్షేపము లేకదిక్కైన కూర్చునదియు భిన్నదిక్కైనచో వ్యవకలించునదియు ఇట్లుచేయగా విక్షేపాంతర మేర్పడును. త్రిజ్యకంటె చలకర్ణ మధికముకలవాని బింబమల్పమగును. చలకర్ణమతక్కువ కలవాని బింబము స్థూలముగవుండునని ఎరిగేది.

జయాపజయనిర్ణయలఘుమార్గం.

శ్లో॥ రాశ్యంశసమానగోచరె ఉభయగ్రహాశీఘ్రకేంద గెయుగర
భాగాదిషుసంస్థితాయదిదశ ౧౦ భాగాల్పను శీఘ్రకేంద్రచ॥

అ॥ ఇట్టి యుద్ధంబునందు జయాపజయనిర్ణయోపమార్గంబు కష్టతరంబని యెంచివరాహమిహరాచార్య మతంబగు సకల జనోపయోగ స్థూలమార్గంబొకటి చెప్పబూనెదను, అదెట్లనగా సమానములైన రాశ్యంశాగులుగల ఉభయ గ్రహంబులందు విస్తారకిరణుండు జయించును ఎట్లనగా ౮ భాగలు మొదలుకొని ౧౦ భాగలకులోబడిన శీఘ్రకేంద్రములుగల గ్రహంబు విస్తారకిరణుండనబడు అట్టివాడు ఉత్తర దిక్స్థుండని యెరుంగుము ఇందు జయించిన గ్రహమతి ఫలదుండు. ఓడినవానిగతి చెప్పనేల ఆయినను సామ్యము. ఓడినవానికేగతియు వంగినవానికి వంగినట్లులుం వంగినవాని కింద మరివంగిన వట్టులు లభ్యముగాక యున్నది. యిందు కావలసిన శని శుక్రస్ఫుటో దాహరణము ౩౦ గాగితంలో కుజాదుల స్ఫుటంలో స్ఫుటాధ్యాయంలో వ్రాశియున్నది.

ఇతిబ్రహ్మశ్రీ మక్కపాటి వెంకటరమణయ్య సిద్ధాంతె సుబ్బరాయ
సిద్ధాంతె ప్రియశిష్య రాళ్లభండి గోపాలకృష్ణయ్య సిద్ధాంతె విరచితె
గ్రహయుద్ధాధ్యాయ సమాప్తః.

శ్రీరస్తు.

శ్రీమహాగణాధిపతయేనమః.

ఆర్యభటశాస్త్రము.

ప్రారంభః.

శ్లో॥ నతింకృత్వాగణేశాయ విఘ్నవిధ్వంసకారిణే ।
నిర్విఘ్నకృతిసాధ్యాయ కమలాపతయేనమః ॥
అవ్యక్తమవ్యయంశాంతం నితాంతంయోగినాంప్రియం ।
సర్వానందస్వరూపంయ తద్వందేబ్రహ్మసర్వగం ॥
మోహాంధకారమగ్నానాం జనానాంజ్ఞానరశ్మిభిః ।
కృతయుద్ధరణంయేన తంనౌమిశివభాస్కరం ॥

మహాయుగస్య రవ్యాదిగ్రహాణాం చంద్రోచ్చపాతయోశ్చాహ.

శ్లో॥ దంతాబ్ధయోయుతహతా ౪౩౨౦౦౦౦ యుగవత్సరాస్స్యుః। సూర్యజ్ఞశుక్రభగణాదిత తత్సమాకాః । తావంతఏవకుజజీవ శనైశ్చరాణాం । శీఘ్రాఖ్యతుంగభగణాగణకైర్నిరుక్తా ॥

శ్లో॥ చంద్రస్యషడ్గుణ సురేషునగాద్రిబాణా ౫౭౭౫౩౩౩౬ భౌమస్యఆకృతిగజాంగ నరాశ్విదస్రాః ౨౨౯౬౮౨౪ ప్రాలేయ రశ్మితనయస్యచశీఘ్రకేంద్రంఅభ్రాక్షిఖాద్రిగుణనంద తురంగ చంద్రా ౧౭౯౩౭౦౨౦ జీవస్యసాగరయమాశ్వికృతాంగరామా ౩౬౪౨౨౪ శీఘ్రోచ్చషడ్ద్వయ మితభృగునందస్యత్వష్టరామయమనేత్రఖపర్వతాశ్చ ౭౦౨౨౩౮౮ మందస్యసాగరరసేషు రసాబ్ధిచంద్రాః ౧౪౬౫౬౪ పాతస్యషద్విద్వయమదంతమయావిలోమాః ౨౩౨౨౬ ఇందోర్మృదూచ్చమఖచంద్రకరాష్టదిక్కృతాః ౪౮౮౨౧౯ మహాయుగేవా భగణాభవంతి ॥

తాత్పర్యం॥ రవిః - ౪౩౨౦౦౦౦. చంద్రస్య - ౫౭౭౫౩౩౩౬. కుజస్య - ౨౨౯౬౮౨౪. బుధశీఘ్రస్య - ౧౭౯౩౭౦౨౦. గురోః - ౩౬౪౨౨౪. శుక్రశీఘ్రస్య - ౭౦౨౨౩౮౮. శనిః - ౧౪౬౫౬౪. రాహు - ౨౩౨౨౨౬. చంద్రోచ్చస్య - ౪౮౮౨౧౯. సూర్యాది గ్రహములకును చంద్రోచ్చకును రాహువునకును పైన చెప్పబడిన సంఖ్యలు వారివారి మహాయుగ భగణసంఖ్యలుగా నెరుంగనగును.

మహాయుగ అధిమాసక్షయ తిథయోశ్చాహ.

శ్లో॥ అంగామరానలనవేషుభువాధిమాసాః ౧౫౯౩౩౩౬ ।
ఖాష్టేషుపక్షవసుఖేషుయమాశ్చ నేత్రాః ౨౫౦౮౨౫౮౦ ॥

తా॥ మహాయుగ అధిమాసాః - ౧౫౯౩౩౩౬. మహాయుగ తిథిక్షయాః - ౨౫౦౮౨౫౮౦.

శ్లో॥ వ్యోమాక్షిపంచవిషయేషుభువోయుతఘ్నాః ౧౫౫౫౨౦౦౦౦
ప్రోక్తాంయుతేర్దివసాంభగుణాస్సుర భ్రవసుఖాంబరఖాభ్ర
వహ్నివ్యోమాంగశీతకిరణాదివసాహిమాంశోః ।
౧౬౦౩౦౦౦౦౮౦ ॥

తా॥ రవిభాగా ఏవసావిదివసాః - ౧౫౫౫౨౦౦౦౦౦. మహాయుగ చాంద్రదివసాః - ౧౬౦౩౦౦౦౦౮౦.

శ్లో॥ వ్యోమాభ్రబాణతురగక్షితినందశైల । ష్ణాభృచ్ఛిలీముఖ
ధ్రువాః ౧౫౭౭౯౧౭౫౦౦ క్షితివాసరాస్స్యుః । పూర్ణాభ్రసా
యకతురంగమరామనేత్రద్వ్యష్టేషు శీతకిరణాభఃతి భ్రమా
స్స్యుః ౧౫౮౨౨౩౭౫౦౦ ॥

తా॥ భూదినములు - ౧౫౭౭౯౧౭౫౦౦. మహాయుగమందు జ్యోతిశ్చక్రభ్రమణము కలిగినటువంటి భూభగణాః - ౧౫౮౨౨౩౭౫౦౦. ఇవే నక్షత్రోదయాలు

శ్లో॥ ఏతేషుయస్యభగణోరహితేషు శేషంయత్తస్యతజ్జగురహార్ని
చయం ఖగస్యతిగ్మాంశుశీతకరయోర్భగణాంతరం యత్త
చ్చాంద్రమాసనిచయం ప్రవదంతితజ్ఞాః ॥

తా॥ భూదినములయందు గ్రహభగణములు శోధించగా గ్రహమునకు సావనదినంబులగును. భూదినములయందు సూర్యభగణములు శోధించగా సూర్యసావనదినంబులగును, మహాయుగ సూర్యోదయములు భూదినములని తెలియవలయును.

ద్యుగణసాధనము.

శ్లో॥ నవాద్రిచంద్రానల ౩౧౭౯ సంయుతోభవేశాకక్షితిశాబ్ద
గణోగతఃకలిః । దివాకరఘ్నోగతమాససంయుతో పృథక్కృ
తాసంగుణితోధిమాసకః । సూర్యస్యమాసాప్త ఫలాధిమాస
యుక్ । ఖవహ్నినిఘ్నస్థిధిభిస్సమన్వితః పునఃపృథక్కైర్గుణి
తస్థిధిక్షయైః । నిశాకరాహైసహృతతత్ఫలావమైః వివర్జితో
ర్కాదుదయాదహర్గణః ॥ భవంతియం భార్గవవారపూ
ర్వతః । సపవలంకావిషయేకిలేగతః ॥

తా॥ శాలివాహనశకమందు ౩౧౭౯ - కూడితేను కల్యాదిగతాబ్దములగును. యిష్టకాలమునకు (అహర్గణమును సాధించుక్రమము) కల్యాది గతసంవత్సరములను మాససంఖ్యయగు ౧౨ - చేతనుగుణించి చైత్రాదిగతమాసములుకూడి అనగా అధికమాసం పుట్టినసంవత్సరం ఆ లెక్కతో కూడి రెండుప్రతులుగా పెట్టుకొని కింది ప్రతిని మహాయుగాధిమాసంఖ్యచే గుణించి మహాయుగ సౌరమాససంఖ్యచే భాగించగా రాబడినలబ్ధమే అధికమాసములు. వీటిని పైప్రతియందుకూడితే శుద్ధమాసములగుచున్నవి, వాటిని మాసతిథిసంఖ్యయగు ముప్పదిచే గుణించి శుక్లప్రతిపత్తు మొదలు ఇష్టతిథివరకునగు గతతిథులనుచేర్చి రెండుప్రతులుగా పెట్టుకొని క్రింది ప్రతిని మహాయుగావమ తిథిసంఖ్యచేగుణించి మహాయుగ చాంద్రవాసరసంఖ్యచే భాగించగా వచ్చినలబ్ధము క్షయతిథులు వీటిని పైప్రతిలో తీసివేసితే నిలచెడు శుద్ధతిథి సమూహమె అహర్గణమగును. ఇదియె సూర్యసావనాహర్గణము దీనిని యేడింట భాగించగా రాబడిన శేషము శుక్రవారాదిగా లెక్కించిన ఇష్టదినవారము వచ్చును. ఒకానొకసమయమందు ఒకటిని చేర్చడముగాని ఒకటిని తగ్గించడముకలుగును. ఈద్యుగణమువలన రాబడినగ్రహములు 'భార్గవవార పూర్వతః' అని చెప్పినకారణంచేతను లోగడివారమునకు రాబడినగ్రహములగుదురు, వారము సరిచూచుకొని ఒకటిని ద్యుగణములో తగ్గించుకొని తీసుకొనివచ్చేనిగ్రహములు సరిరానేరవు.

ద్యుగణసాధన ప్రత్యక్షం.

తా॥ సాధారణసంవత్సర ఆశ్వీజ శు ౧౫ శనివారం, శకం ౧౮౩౨ కి కల్యాది ౫౦౧౧ ఆర్యభట సిద్ధాంతశాస్త్రోక్తప్రకారం కల్యాది ౫౦౧౧ టికి, మాససంఖ్య

యగు ౧౨-టను గుణించగా ౬౦౧౩౨ గతమాసాలు ౬-చేర్చగా ౬౦౧౩౮ దీనిని రెండుప్రతులుగావుంచి క్రింది ప్రతిని అధిమాసాలగు ౧౫౯౩౩౩౬-టి గుణించగా ౯౫౮౨౦౦౪౦౩౬౮ దీనిని సూర్యమాసాలను అనగా ౪౩౨౦౦౦౦-న్ను, ౧౨-టి, గుణించగా సూర్యమాసాలు ౫౧౮౪౦౦౦౦ చేత భాగించగా రాబడినలబ్ధము అధిమాసాలు ౧౮౪౮ పై ప్రతిలోకూడగా ౬౧౯౮౬ దీనిని ౩౦-టి గుణించి గత తిథులు కూడగా ౧౮౫౯౫౮౪ దీనిని రెండుప్రతులుగావుంచి క్రింది ప్రతిని క్షయ తిథులగు ౨౫౦౮౨౨౫౨-టి గుణించగా అయినట్టిది ౪౬౬౪౦౭౫౪౫౦౩౧౬౮ చాంద్రతిథులగు ౧౬౦౩౦౦౦౦౮౦-టిచేత భాగించగా క్షయతిథులు ౨౯౦౯౭ పై ప్రతిలో శోధించిన ఆర్యభట సమ్మతసిద్ధాంత శుక్రవారాదిద్యుగణం ౧౮౩౦౪౮౮,

అధమధ్యగ్ర హానయనంకధ్యతే.

శ్లో॥ ద్యుగణాస్స్వస్వభగణైర్గుణితాయుగభూదినైః ।
భక్తాల్లబ్ధస్యసూర్యాది భగణాదిగ్రహోభవేత్ ॥ శశాంకకే-
తుంగేభవనత్రయంక్షిప్తేత్తమస్యవద్భంభగణాద్విశోధయేత్ ॥

తా॥ పైనచెప్పబడిన కల్యాద్యహర్గణమును సూర్యాదిగ్రహములకు చెప్పబడిన మహాయుగ భగణములచేత గుణించి మహాయుగోక్త కువాసరములచేతభాగించగా వచ్చినలబ్ధము భగణములగును శేషం ౧౨-టి గుణించి కువాసరములచేత భాగించిన లబ్ధంరాసులు శేషం ౩౦-టి ౬౦-టి ౬౦-టి గుణించి కువాసరములచేత భాగించి భాగలు లిప్తలువిలిప్తలు క్రమముగారాబడును భగణాలువిడిచి చంద్రోచ్ఛరాశ్యాదిలో ౩-రాసులుకూడితే చంద్రోచ్ఛయగును పాతలో ఆరు రాసులు కూడి చక్రశోధనచేసితే రాహువగు ద్యుగణం ౧౮౩౦౪౮౮-టిని ౪౩౨౦౦౦౦ చేత గుణించగా ౭౯౦౭౭౦౮౧౬౦౦౦౦ దీనిని కువాసరములగు ౧౫౭౭౯౧౭౫౦౦-టి చేత భాగించగా లబ్ధంభగణాలు ౫౦౧౧ శేషం ౧౨-టి గుణించి కువాసరముల చేతభాగించగా రాశ్యాదిరవి ౫, ౨౪, ౧౨, ౨౫ ఉదయాది గ్రహంగనుక మధ్యగతియగు ౫౯, ౮-టి నాలుగోవంతు కలపగా రవి ౫, ౨౪, ౨౬, ౪౩ దేశాంతర సంస్కారము ౦, ౯ శోధించగా ఈగ్రహము ఆదివారంనాటి సూర్యుడు గనుక ఒకరోజు గతిశోధించగా రవి ౫, ౨౩, ౨౭, ౩౬ గురువునకు ద్యుగణం ౧౮౩౦౪-౮౮-దిన్ని ౩౬౪౨౨౪-టి గుణించగా ౬౬౬౭౦౭౬౬౧౩౧౨ కువాసరములచేత భాగించగా భగణాదిగురువు. ౪౨౨, ౬, ౮, ౩౩, ౩౪ ఉదయాది సంస్కారం చేయగా ౬, ౮, ౩౪, ౪౯ దేశాంతర సంస్కార గురువు గురు ౬, ౮, ౩౪, ౪౭.

సులభోపాయమునకై గుణకములహారముల జంత్రి చూపించుచున్నాము, ద్యుగణముల జంత్రి ప్రతిసంవత్సరం ద్యుగణమునుపట్టి యేర్పరచనగు హారముల జంత్రికి యెప్పటికి మార్పులేదు. ప్రత్యక్షం ద్యు ౧౮౩౦౪౮౮.

హారముల జంత్రి.

౧-కి,	౧౮౩౦౪౮౮	౧-కి,	౧౫౭౭౯౧౭౫౦౦
౨-కి,	౩౬౬౦౯౭౬	౨-కి,	౩౧౫౫౮౩౫౦౦౦
౩-కి,	౫౪౯౧౪౬౪	౩-కి,	౪౭౩౩౭౫౨౫౦౦
౪-కి,	౭౩౨౧౯౫౨	౪-కి,	౬౩౧౧౬౭౦౦౦౦
౫-కి,	౯౧౫౨౪౪౦	౫-కి,	౭౮౮౯౫౮౭౫౦౦
౬-కి,	౧౦౯౮౨౯౨౮	౬-కి,	౯౪౬౭౫౦౫౦౦౦
౭-కి,	౧౨౮౧౩౪౧౬	౭-కి,	౧౧౦౪౫౪౨౨౫౦౦
౮-కి,	౧౪౬౪౩౯౦౪	౮-కి,	౧౨౬౨౩౩౪౦౦౦౦
౯-కి,	౧౬౪౭౪౩౯౨	౯-కి,	౧౪౨౦౧౨౫౭౫౦౦
ఈసంఖ్యలనుబట్టి పెంచుకునేది ద్యుగణములకుమాత్రం ప్రతి సంవత్సరం యేర్పరచుకునేది.		ఈసంఖ్యలనుబట్టి భాగించుకునేది, కువాసరములు ౧౫౭౭౯౧౭౫౦౦ యెప్పటికి మార్పులేదు.	

కల్యాద్యబ్ధ సంస్కారం.

శ్లో॥ గోఽగ్నైకగుణయుక్కాకదిగ్ఘ్న ౧౦ ణాభాస్కరాదయః ద్వ్యర్థాం
గాంకైః ౯౬౫౨ ఖనందాంగై ౬౯౦ రబ్ధితత్త్వైః ౨౫౪ -
కుపంచభిః ౫౧ గజాంకాబ్ధిభి ౪౯౮ రగ్న్యష్టైక ౧౬౩ ఖఖా
ద్రైః ౫౦౦ శ్రుతఖేందుభిః ౧౭౪ ఖేంద్రై రాప్తం ౧౪౦
విదూచ్చస్య లిప్తాద్యంసూర్యసమ్మతం జ్ఞశీఘ్రార్కజ భామేషు
యుఙ్జ్యాదన్యేషుశోధయేత్ । భచక్రాదధికంయాంతి చక్రా
ద్విగుణశోధయేత్ ॥

తా॥ కల్యాదిగతాబ్దములను ౧౦-టి గుణించి సూర్యునకు ౯౬౫౨ చంద్రునకు ౬౯౦ కుజస్య ౨౫౪ బుధశీఘ్రం ౫౧ గురుః ౪౯౮ శుక్రశీఘ్రం ౧౬౩ శనిః

౫౦౦ రాహు ౧౭౪ చంద్రోచ్ఛము ౧౪౦ ఈ భాగహారములచేత భాగించగా వచ్చిన కలాదిఫలము సూర్యచంద్ర చంద్రోచ్ఛగురుశుక్రశీఘ్ర చక్రశుద్ధ చంద్రపాతాదిషు శోధ్యమున్ను కుజబుధశీఘ్ర పాతేషుయోజ్యం చేయతగినది ఈ సంస్కారము ఆర్యభటసిద్ధాంతోక్తగ్రహములకు చేసినను సూర్యసిద్ధాంతోక్త తుల్యములవుచున్నారు నక్షత్ర చక్రముకంటె కల్యాది అధికమైనను కల్యాది ద్విగుణించి శోధించి సంస్కారం చేయవలెను.

గ్రహాలు	రవి.	చంద్ర.	కుజ.	బుధ.	గురు.	శుక్ర.	శని.	రాహు	ఉచ్ఛ.
హారము	౯౬౫౨	౬౯౦	౨౫౪	౫౧	౪౯౮	౧౬౩	౫౦౦	౧౭౪	౧౪౦
ఫలం.	౫, ౧౧	౭౨	౧౯౭	౯౮౨	౧౦౦	౩౦౭	౧౦౦	౨౮౮	౩౫౭౭
...	...	౩౭	౧౭	౩౩	౩౬	౨౫	౧౩	౦	౫౫

సంస్కారచక్రము.

గ్రహాలు	రవి.	చంద్ర.	కుజ.	బుధ.	గురు.	శుక్ర.	శని.	రాహు	ఉచ్ఛ.
ధ్రువ కళాది	౫, ౨౬	౮, ౧	౫, ౨౧	౨, ౧	౬, ౬	౫, ౦	౦, ౧౦	౧, ౨	౭, ౫
	౨౧	౨౯	౨౭	౧౭	౫౪	౩౮	౧౬	౮	౫౨
	౩౨	౨౪	౩౮	౩౨	౧	౭	౨౦	౬	౦

దృక్సిద్ధ సంస్కారక్రమం.

శ్లో॥ శాకేనఖాబ్ధిరహితే శశినోక్షదస్రైః ౨౫ స్తత్తుంగతః కృతశివైః ౧౧౪ ర్గతమసషడంకైః ౯౬ శైలాబ్ధిబిస్సరగురోః ౪౭
గుణితేశితోచ్ఛశోధ్యం త్రిపంచకుభిః ౧౫౩ అభ్రశరాక్షి
౨౫౦ భక్తేస్తంబేరమాంబుధి ౪౮ హతేక్షితినందనస్యసూ
ర్యాత్మజస్యగుణితాంవసునీరధి స్వంవ్యోమాగ్నివేద ౪౩౦ ని
హతేవిధధీతలబ్ధంలిప్తాంశు సూనుచలతుంగకలాసువిద్భిః॥

ఇంకొకసంస్కారం దృక్కుకలదు.

శ్లో॥ కల్యబ్దాఃఖఖషట్కృతిహీనా వసుశూన్యనాగశర ౫౮౦౮
భక్తాత్ శేషేద్విబాణ ౩౬౦౦ శక్రైః ౧౪౫౨ పదంభుజా

ద్యాదివ్యసంగుణితాః శశిసూర్య ౧౨౧ హృతాల్లబ్ధం భాగాది
ఫలంభుజాఫలవత్ రుణధనమర్ధేః ధ్రువయోఃకార్యా దృక్స
మోభవతి॥

అ॥ కల్యబ్దాలలో ౩౬౦౦ తీసిన శేషము ౫౮౦౮ టికి పైన అయిన కాలమందు ౫౮౦౮ ట భాగించగా మిగిలిన శేషమును ౧౪౫౨ వరకు ఓజపదమని అంతకుపైన యుగ్మపదమని అనే న్యాయంచాతను తెలుసుకొని శేష సంఖ్యను ద్విగుణించి ౧౨౧ ట భాగించగా రాబడిన భాగాదిఫలమును భుజా ఫలమువలె ననగా ఓజపదమందు ధనము యుగ్మపదమందు రుణమున్ను ఆయా దృక్సంస్కారఫలములో చాయవలసినది యీ సంస్కారము కల్యాది ౯౪౦౮ అయినపిమ్మట పుట్టుచున్నది.

యీదృక్సంస్కారము చేసుకొని స్ఫుటమును చేయవలయును యీసంస్కారము అన్ని సిద్ధాంతకారులు వప్పియున్నారు. కల్యాద్యబ్దాః ఖఖరసగుణైః అనే న్యాయం చెల్లుచున్నది. గుణకములు హారములు ఛేదము.

దేశాంతర సంస్కారవిషయం.

శ్లో॥ క్రమేణలంకోజ్జయనీహిమాచలే । భవంతిపూర్వాపరవర్త
నేష్వమీ । దేశాంతరేకర్మణిసంస్కృతాతథా । సాక్షాత్
లంకోదయప్రాక్సదాఇమే॥

అ॥ యీ ఉభయపట్టములకు సమసూత్రములుగావుండే మధ్యను వుండే లంకా ఉజ్జయిని కురుక్షేత్రం హిమవత్పర్వతం యీపట్టణములు సమసూత్రములుగా వుండినందున యీపట్టణములకు ప్రాక్పశ్చిమములయందుండువారలు దేశాంతరసంస్కారంచాయవలయును. లంకాపట్టణముకు ప్రత్యక్షముగాను ప్రాగ్భాగమందు సూర్యోదయము అవుచున్నది.

శ్లో॥ ఖఖామరా ౩౩౦౦ వేష్టనయోజనోభువోనఖాః శరాభ్రక్షితి
౧౦౫౦ యోశ్యవిస్తృతిః। దివాకరఘ్నంఫలకర్ణభాజితం
స్ఫుటం మహాగోళకవేష్టనంభవేత్॥

అ॥ యీశాస్త్రమందు భూపరిధియోజనాలు ౩౩౦౦ భూమధ్యమందు సూచింపబడ్డటువంటి భూవ్యాసగాని భూపరిధిగాని యోజనాలు ౧౦౫౦ యీ

యోజన సంఖ్యను ౧౨ ట గుణించి స్వదేశ విషువత్కర్ణంచాత భాగించగా వచ్చిన లబ్ధం స్పుటపరిధియగును.

శ్లో॥ భూమధ్యరేఖావిషయేస్వపట్టణే। దపస్థితంతిర్యగవేత్తియోజనైః। స్వకీయ్యతత్రత్యఫలాంశకాంశ। ఖఖామరఘ్నం విభజేత్షడగ్నిభిః॥

అ॥ అస్ఫుటపరిధిని ౩౩౦౦ ట గుణించి ౩౬౦ ట భాగించగా లబ్ధం తమ తమపట్టములకు మధ్య యోజనాలగును. అవి కర్ణగతస్థిత యోజనములని తెలియును ఆ భూరేఖలయందు వుండబడే పట్టములయొక్క అక్షాంశలున్ను తన స్వదేశపట్టముయొక్క అక్షాంశలున్ను అనగా తనదేశ అక్షాంశలయొక్క అంతరము భూపరిధియోజనములచాత గుణించి ౩౬౦ ట భాగించినలబ్ధము భూరేఖానుసారంపల్ల నుండిన్ని స్వదేశపట్టములకు ప్రత్యక్షంగాను పూర్వాపరములయందుండబడే యోజనములగు చున్నవి.

శ్లో॥ ఫలమత్కృతిరమయావర్గదాయోజనానాం। పదమాశుధ్ధామత్స్యార్ధయోరంతరంస్యాత్ గ్రహగతిహతమేతత్స్వేష్టభూవృత్తభక్తం ధనమృణమపరైర్ద్యోర్లిప్తికాదిక్షమార్ధాత్॥

అ॥ ఆయోజనవర్గమందు పూర్వమందు తెబడిన కర్ణవర్గమును శోధించి మూలముచేసుకునిన స్వదేశియ్యయోజనములగును ఆయోజనములచాతను గ్రహములయొక్క మధ్యగతులు గుణించి స్పుట భూపరిధి యోజనములచాత భాగిస్తేను కలాదిఫలము రాబడును ఆఫలము పూర్వాపరములయందుండే వారలు అనగా పూర్వయందుండెవారు శోధించేది పశ్చిమమందుండేవారు కూడవలసినది. యీప్రకారం దేశాంతర సంస్కారంచేస్తేను స్వదేశ మధ్యగ్రహములగుదురు.

ఇతి శ్రీమత్సిద్ధాంతసారే మధ్యాధ్యాయః ప్రథమః.

స్పుటాధ్యాయం.

సూర్యసిద్ధాంతశాస్త్రప్రకారం క్రమజీవులు వ్యుత్క్రమజీవలకు శ్లోకములు పూర్వమే వ్రాసియున్నాను అవిచూచుకునేది.
ఆచక్రము యిక్కడ చూపించుచున్నాను.

క్రమవ్యుత్క్రమ జీవల చక్రము.

సంఖ్య.	జవలు.	అంతరాలు.	సంఖ్య.	జీవలు.	అంతరాలు.	సంఖ్య	వ్యుత్క్రమ జీవాలు.	అంతరాలు	సంఖ్య.	వ్యుత్క్రమ జీవాలు.	సంఖ్య.
౦	౨౨౫	౨౨౪	౧౩	౨౫౮౫	౧౪౩	౧	౭	౨౨	౧౩	౧౧౭౧	౧౭౪
౨	౪౪౯	౨౨౨	౧౪	౨౭౨౮	౧౩౧	౨	౨౯	౩౭	౧౪	౧౩౪౫	౧౮౩
౩	౬౭౧	౨౧౯	౧౫	౨౮౫౯	౧౧౯	౩	౬౬	౫౧	౧౫	౧౫౨౦	౧౯౧
౪	౮౯౦	౨౧౫	౧౬	౨౯౭౮	౧౦౬	౪	౧౧౭	౬౫	౧౬	౧౭౧౯	౧౯౯
౫	౧౧౦౫	౨౧౦	౧౭	౩౦౮౪	౯౩	౫	౧౮౨	౭౯	౧౭	౧౯౧౮	౨౦౫
౬	౧౩౧౫	౨౦౫	౧౮	౩౧౭౭	౭౯	౬	౨౬౧	౯౩	౧౮	౨౧౨౩	౨౧౦
౭	౧౫౨౦	౧౯౯	౧౯	౩౨౫౬	౬౫	౭	౩౫౪	౧౦౬	౧౯	౨౩౩౩	౨౧౫
౮	౧౭౧౯	౧౯౧	౨౦	౩౩౨౧	౫౧	౮	౪౬౦	౧౧౯	౨౦	౨౫౪౮	౨౧౯
౯	౧౯౧౦	౧౮౩	౨౧	౩౩౭౨	౩౭	౯	౫౭౯	౧౩౧	౨౧	౨౭౬౭	౨౨౨
౧౦	౨౦౯౩	౧౭౪	౨౨	౩౪౦౯	౨౨	౧౦	౭౧౦	౧౪౩	౨౨	౨౯౮౯	౨౨౪
౧౧	౨౨౬౭	౧౬౪	౨౩	౩౪౩౧	౧౫	౧౧	౮౫౩	౧౫౪	౨౩	౩౨౧౩	౨౨౫
౧౨	౨౪౩౧	౧౫౪	౨౪	౩౪౩౮	౭	౧౨	౧౦౦౭	౧౬౪	౨౪	౩౪౩౮	౦

భుజజ్యాలు.

౧ ప ౬౦।౦ అ	౩౧ ప ౧౭౬౯।౫౬ అ	౬౧ ప ౩౦౦౬।౩౬
౨ ప ౧౨౦।౦ అ	౩౨ ప ౧౮౨౦।౫౨ అ	౬౨ ప ౩౦౩౪।౩౨
౩ ప ౧౮౦ అ	౩౩ ప ౧౮౭౧।౪౮ అ	౬౩ ప ౩౦౬౨।౪౮
౪ ప ౨౩౯।౫ అ	౩౪ ప ౧౯౨౨।౧౨	౬౪ ప ౩౦౯౦।౧౨
౫ ప ౨౯౯।౪౦ అ	౩౫ ప ౧౯౭౧।౦	౬౫ ప ౩౧౧౫।౦
౬ ప ౩౫౯।౨౪ అ	౩౬ ప ౨౦౧౯।౪౮	౬౬ ప ౩౧౩౯।౪౮
౭ ప ౪౧౯।౮ అ	౩౭ ప ౨౦౬౮।౪౨	౬౭ ప ౩౧౬౪।౩౬
౮ ప ౪౭౮।౩౬ అ	౩౮ ప ౨౧౧౬।౧౨	౬౮ ప ౩౧౮౭।౧౨
౯ ప ౫౩౭।౪౮ అ	౩౯ ప ౨౧౬౨।౩౬	౬౯ ప ౩౨౦౮।౩౬
౧౦ ప ౫౯౭।౦ అ	౪౦ ప ౨౨౦౫।౦	౭౦ ప ౩౨౨౯।౪౦
౧౧ ప ౬౫౬।౧౨ అ	౪౧ ప ౨౨౫౫।౨౪	౭౧ ప ౩౨౫౦।౪౪
౧౨ ప ౭౧౪।౪౮ అ	౪౨ ప ౨౨౯౯।౪౮	౭౨ ప ౩౨౬౯।౦
౧౩ ప ౭౭౩।౧౨ అ	౪౩ ప ౨౩౪౨।౩౨	౭౩ ప ౩౨౮౬।౨౦
౧౪ ప ౮౩౧।౩౬ అ	౪౪ ప ౨౩౮౭।౧౬	౭౪ ప ౩౩౦౩।౪౦
౧౫ ప ౮౯౦।౦ అ	౪౫ ప ౨౪౩౧।౦	౭౫ ప ౩౩౨౧।౦
౧౬ ప ౯౪౭।౨౦ అ	౪౬ ప ౨౪౭౨।౪	౭౬ ప ౩౩౩౪।౩౬
౧౭ ప ౧౦౦౪।౨౦ అ	౪౭ ప ౨౫౧౩।౮	౭౭ ప ౩౩౪౮।౧౨
౧౮ ప ౧౦౬౨।౦ అ	౪౮ ప ౨౫౫౪।౧౨	౭౮ ప ౩౩౬౧।౪౮
౧౯ ప ౧౧౧౯।౦ అ	౪౯ ప ౨౫౯౪।౩౨	౭౯ ప ౩౩౭౪।౨౮
౨౦ ప ౧౧౭౫।౦ అ	౫౦ ప ౨౬౩౨।౪౦	౮౦ ప ౩౩౮౪।౨౦
౨౧ ప ౧౨౩౧।౦ అ	౫౧ ప ౨౬౭౦।౪౮	౮౧ ప ౩౩౯౪।౧౨
౨౨ ప ౧౨౮౭।౦ అ	౫౨ ప ౨౭౦౮।౫౬	౮౨ ప ౩౪౦౪।౪
౨౩ ప ౧౩౪౨।౨౦ అ	౫౩ ప ౨౭౪౫।౨౮	౮౩ ప ౩౪౧౧।౫౬
౨౪ ప ౧౩౯౭।౦ అ	౫౪ ప ౨౭౮౦।౨౪	౮౪ ప ౩౪౧౭।౪౮
౨౫ ప ౧౪౫౧।౪౦ అ	౫౫ ప ౨౮౧౫।౨౦	౮౫ ప ౩౪౨౩।౪౦
౨౬ ప ౧౫౦౬।౨౦ అ	౫౬ ప ౨౮౫౦।౧౬	౮౬ ప ౩౪౨౯।౩౨
౨౭ ప ౧౫౫౯।౪౮ అ	౫౭ ప ౨౮౮౨।౪౮	౮౭ ప ౩౪౩౨।౨౪
౨౮ ప ౧౬౧౨।౫౨ అ	౫౮ ప ౨౯౧౪।౩౨	౮౮ ప ౩౪౩౪।౧౬
౨౯ ప ౧౬౬౫।౫౬ అ	౫౯ ప ౨౯౪౬।౧౬	౮౯ ప ౩౪౩౬।౮
౩౦ ప ౧౭౧౯।౪౦	౬౦ ప ౨౯౭౮।౦	౯౦ ప ౩౪౩౮।౦

ఆ॥ పూర్వమందు చెప్పబడిన మధ్యగ్రహములు స్వకియమయిన శీఘ్రోచ్చ మాందోచ్చలవల్ల నుంచిన్ని గ్రహములు భాగాది అధికమవుచుండగాను ప్రాగ్భాగముకు ఆకర్షించబడుచున్నారు.

ఆమాందోచ్చ శీఘ్రోచ్చలవల్లనుంచిన్ని గ్రహములు భాగాల్పమగుచుండగాను ప్రత్యగ్భాగముకు ఆకర్షింపబడుచున్నారు,

స్వమంద కేంద్ర స్వశీఘ్ర కేంద్రములవల్లనుంచిన్ని ప్రత్యహమున్నూ రాబడిన భాగాదిఫలంవల్లనుంచిన్ని గ్రహములు స్ఫుటమగుచున్నారు. అనగా నీచోచ్చల వల్లనుంచిన్ని గ్రహములు ఉచ్చస్థానమందు మధ్యగ్రహమే స్ఫుటగ్రహము మధ్యస్థానమందనగా మిథునాంతమందు పూర్ణమయి తదాది నీచయగు కన్యాంతమందు మధ్యగ్రహమే స్ఫుటగ్రహమయి ధనురంతమందు స్ఫుటగ్రహము పూర్ణఫలము జెంది తదాది మీనాంతమందు మధ్యగ్రహమే స్ఫుటగ్రహమగును. గతి విషయమున్ను ఉచ్చనీచలవల్లనుంచి కర్కాటాదిమకరాదులయందు మధ్యగతియే స్ఫుటగతి అయి తదాదిమధ్యస్థానములయిన నీచోచ్చములయందు పూర్ణమగును. యిందువిషయము ౨౪ జ్యాలు ఉత్పత్తి ప్రతిరాశి ఒకటింటికి ౮ జీవలు అని తెలిశేది. ౩ రాసులకు ౨౪ జీవలు ఏర్పడినవి. ౩ రాశిజీవలు త్రిజ్యా అనే పేరు గలదు. అది వ్యాసార్థమనిపించుకొనును. ఇది భూవ్యాసా అనేపేరుగలదు.

త్రిజ్యావర్గం రవిమాందం.

శ్లో॥ కృతాబ్ధివస్వంకశశివసేశ్వరాః ౧౧౮౧౯౮౪౪ ప్రమాణము
క్తంత్రిభయాచవర్గం । జినాంశజీవా ౨౪ నగగోగుణేం
దవో । దివాకరోచ్చంభుజగాచలాంశాః॥

ఆ॥ త్రిజ్యావర్గం ౧౧౮౧౯౮౪౪ క్రాంతిభాగలు ౨౪ తథాజీవా ౧౩౯౭ సూర్యస్యమందోచ్చా ౨।౧౮।౦।౦.

కేంద్రసాదము.

శ్లో॥ గ్రహంమృదూచ్చోన । చలోచ్చకోనంగ్రహేణ కేంద్రంకథి
తంతదాహ్వాయం । త్రిభిఃస్త్రిభిఃకేంద్రగ్రహైఃక్రమాత్ దయు
గ్మయుగ్మా భుజకోటిసంజ్ఞితే॥

అ॥ తనఇష్టగ్రహమును మందోచ్చలో శోధించిన రాశ్యాదికము మాంద కేంద్రము తెలిసేది॥స్వకియ్యమయిన శీఘ్రోచ్చవల్లనుంచిన్ని ఇష్ట గ్రహమును శోధిస్తేను అది సీఘ్రకేంద్రమునకును మాందశీఘ్రకేంద్రములవల్లనుంచిన్ని ప్రతి రాశిత్రయంపాదము తెలిసేది అవి నాలుగుపాదములు అనగా ఓజ యుగ్మక్రమము అది భుజఓజపాదమగుచుండగా కోటియుగ్మపాదము యప్పటికి ప్రథమతృతియ్యాపాదములు భుజఅనిన్ని ద్వితియ్యచతుర్థపాదములు కోటిఅని తెలిసేది.

బుజకోట్లుసాధము.

శ్లో॥ త్రిభాధికేచక్రదళాద్విశోధితే షడూనితేచక్రదళాధికేసతి । స
వాధికేస్మిం పతితేభమండలా ద్భుజీకృతం శేషముశంత్తిత
ద్విధః॥

అ॥ కేంద్రము 3 రాసులలోపల అదే భుజ 3 రాసులకుపయిన ౬ రాసులలో శోధించినది భుజ ౬ రాసులకుపయిన ౬ రాసులే శోధించినది భుజ ౯ పైన ౧౨ రాసులలో తీసినది భుజను 3 రాసులలో శోధిస్తే కోటియగును.

భుజజ్యాసాధనం.

శ్లో॥ కలిక్ర్తతత్త్రశరాబ్ధిబాహుభిః ౨౨౫ హృతేగతజ్యాసుగణేన
